11-7Pg1fVS.qxd:11-7Pg1fVS.qxd 1/1/02 7:13 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 162 పేజీలు: 12 వెల: 6.50



ఎన్ఐటిలో సీటు సాధించిన దినసరి కూలీ 5లో

కళ్లు చెదిరే జగన్నాథుడి ఖజానా 14న లెక్కింపు


# పారిశ్రామికంగా ముందడుగు

## రూ. 70వేల కోట్లతో పెట్రోలియం కారిడార్ ఏర్పాటు

## రూ. 60వేల కోట్లతో రిఫైనరీ కూడా..

## బిపిసిఎల్ ఛైర్మన్ కృష్ణకుమార్‌తో సిఎం చర్చలు

## ఇవి, బ్యాటరీ తయారీ ప్లాంట్ కూడా నెలకొల్పాలన్న సిఎం చంద్రబాబు



బుధవారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన బిపిసిఎల్ బృందం


**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ సురక్షితమైన ,అత్యుత్తమ గమ్యస్థానమని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.రాష్ట్రంలో రూ.70వేల కోట్లుతో పెట్రోలియం కారిడార్ ఏర్పాటు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధులు భేటీ అయ్యారు. బిసిసిఎల్ ఛైర్మన్, ఎండీ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులు ఆయన్ను కలిశారు. రాష్ట్రంలో పెట్రోల్ రిఫైనరీ పరిశ్రమ ఏర్పాటుపై సిఎంతో చర్చించారు. సుమారు రూ.60 వేల కోట్లతో రిఫైనరీ ఏర్పాటు అంశంపై ప్రభుత్వం బిపిసిఎల్ మధ్య సంప్రదింపులు జరిగినట్లు సమాచారం.ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్‌దీప్‌సింగ్ పురితో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు. మచిలీపట్నంలో బిపిసిఎల్ రిఫైనరీ ఏర్పాటుచేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.

ఈ నేపథ్యంలో బిపిసిఎల్ ప్రతినిధులు సిఎంను కలిశారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ విస్తారమైన కోస్టల్ తీరం తమ రాష్ట్రంలో ఉందన్నారు.రసాయనిక ఉత్పత్తులు,పెట్రోలియం ఉత్పత్తులకు అనుకూలత ఉందన్నారు.ఆయిల్ రిఫైనరీ, పెట్రోకెమికల్స్ ఏర్పాటుకు 4 నుంచి 5వేల ఎకరాల స్థలం అవసరం ఉంటుందని పిసిఎల్ ఛైర్మన్, ఎండీ కృష్ణకుమార్ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వచ్చారు.90 రోజుల్లో ఇందుకు సంబంధించిన పూర్తి ప్రణాళికతో రావాలని సీఎం చంద్రబాబు వారికి సూచించారు.అక్టోబరు నాటికి ఫీజిబిలిటీ రిపోర్టుతో వస్తామని బిపిసిఎల్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు.ఇవి,బ్యాటరీ తయారీ ప్లాంట్‌ను ఎపిలో నెలకొల్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని కోరారు.అందుకు అవసరమై మౌలిక వసతులు భూమి ఇతరంశాల విషయంలో ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు.పెట్టుబడులు పెట్టాలని,మీకు పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధులు సీఎం చంద్రబాబును ఈసమావేశంలో ఘనంగా సత్కరించారు.వారిని సీఎం చంద్రబాబు సముచిత రీతిన సత్కరించారు.

**అర్థికశాఖ శ్వేతపత్రం విడుదలపై సిఎం చంద్రబాబు సమీక్ష**

ఆర్థిక శాఖపై సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. త్వరలో శ్వేతపత్రం విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్రానికి ఉన్న అప్పులు, ఆదాయలపై అధికారు లను ఆరాతీశారు. ఇప్పటికే అన్ని రకాల అప్పులు

>>2



ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నేహామ్మర్‌తో ప్రధాని మోడీ

## ఇది యుద్ధాల శకం కాదు..

### ఉక్రెయిన్‌కు పూర్తి సాయం అందిస్తాం:

### మీడియా మీట్‌లో ప్రధానిమోడీ, కార్ల్ నేహామ్మర్

**వియన్నా, జులై 10:** యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌కు సాధ్యమైనంతగా పూర్తి సాయం చేసేందుకు భారత్,ఆస్ట్రియాలు సిద్ధంగా ఉన్నాయని ప్రధాని నరేంద్రమోడీపేర్కొన్నారు. 41ఏళ్ల తర్వాత మొదటిసారిగా ఆదేశంలో పర్యటించిన మోడీ ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నేహామ్మర్‌తో చర్చల

>>2




బుధవారం పులివెందులలో సౌత్‌జోన్ హాకీ క్రీడాకారులతో మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి

## గ్రామీణస్థాయి నుండి క్రీడాకారులను వెలికితీస్తాం

- ప్రతి రూపాయికి జవాబుదారీతనం టిడిపి విధానం
- నకిలీ సర్టిఫికెట్ల విధానాన్ని అరికడతాం
- ఆడుదాం ఆంధ్రతో రూ.130కోట్లు నీళ్లపాలు
- సౌత్‌జోన్ హాకీ క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి

**పులివెందుల, జులై 10, ప్రభాతవార్త :** గ్రామీణ స్థాయి నుండి ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీసి జాతీయస్థాయిలో రాష్ట్రానికి పేరు, ప్రఖ్యాతలు తెచ్చేలా క్రీడాకారులను తీర్చిదిద్దుతా మని రాష్ట్ర రవాణాశాఖ, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని ధ్యాన్‌చంద్ క్రీడా మైదానంలో రెండవ సౌత్‌జోన్ హాకీ క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి తయారు చేస్తామని తెలిపారు. పిల్లలకు చదువు మాత్రమే కాకుండా క్రీడలు ఆడించడం పట్ల కూడా తల్లిదండ్రులు ఆసక్తి చూపించాలని కోరారు. రాష్ట్రంలోని అన్నిశాఖల్లోను ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి జవాబుదారితనం ఉంటుందని, ఇది టిడిపి ప్రభుత్వ లక్ష్యం, విధానమన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు క్రీడలపై చిన్న

>>2

## టిటిడి మాజీ ఇఒ ధర్మారెడ్డి, విజయకుమార్ రెడ్డిపై విజిలెన్స్ విచారణ

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి మాజీ ఇఒ ధర్మారెడ్డి,సమాచార పౌరసంబంధాల శాఖ మాజీ కమీషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డిపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది.ఈ ఇరువురు అధికారులు తమ పదవీ కాలంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారనే ఫిర్యాదులు భారీగా అందడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ధర్మారెడ్డిపై తెలుగుదేశం నేతలు, విజయకుమార్‌రెడ్డిపైజర్నలిస్టు సంఘాలు ఫిర్యాదులు ఇచ్చాయి. ధర్మారెడ్డి ఇటీవల ఉద్యోగ విరమణ చేసారు.కేంద్ర సర్వీసుల్లో చేరేందుకు తుమ్మా విజయకుమార్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు.అయితే వెనక్కు వచ్చారు.దర్యాప్తులో భాగంగా వారి అవినీతికి సహకరించిన ఇతర ఉద్యోగులను విచారణ పరిధిలోకి తీసుకుని రావాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ధర్మారెడ్డి శ్రీవాణి టిక్కెట్లులో అక్రమాలకు పాల్పడ్డారని, అధికారపార్టీకి కొమ్ము కాసారనే అభియోగాలున్నాయి.సమాచార శాఖలో పలు రీతుల్లో అవినీతికి పాల్పడ్డారని తుమ్మాపై అభియోగం.వీరిపై అన్ని కోణాల్లో విజిలెన్స్ విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.


విజయవాడలో భారీ అగ్ని ప్రమాదం 2లో


## సీనియర్ ఐఎఎస్ ప్రవీణ్ ప్రకాశ స్వచ్ఛంద పదవీ విరమణకు ప్రభుత్వం ఆమోదం

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:**వివాదాస్పద సీనియర్ ఐఎఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ స్వచ్ఛంద పదవీ విరమణ కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ నోటిఫికేషన్ జారీ చేశారు. వీఆర్ఎస్ సెప్టెంబరు 30 నుంచి అమల్లోకి వస్తుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఇంకా ఏడేళ్ల సర్వీసు ఉన్న ప్రవీణ్ ప్రకాష్ గత నెల 25న వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వైఎస్సార్సీతో అంటకాగిన ఆయన్ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని సూచించింది. వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేయడంలోనూ ప్రవీణ్ ప్రకాష్ వివాదం సృష్టించారు. వీఆర్ఎస్ దరఖాస్తులో సంతకం చేయకుండా డిజిటల్ సంతకం చేశారు. అది చెల్లదని ప్రభుత్వం చెప్పడంతో మరోసారి దరఖాస్తు సమర్పించారు. ఒక సభలో బహిరంగంగా మాజీ సీఎం జగన్ కాళ్ల వద్ద కూర్చొని మాట్లాడటంపై అప్పట్లో విమర్శలు వ్యక్తమయ్యాయి గత ప్రభుత్వంలో కీలకాధికారిగా వ్యవహరించిన ప్రవీణ్ ప్రకాశ్ రాష్ట్రంలో మరో ప్రభుత్వం అధికారంలోకి వస్తే పని చేయలేనంటూ ఎన్నికల ముందు నుంచి సహచరులతో వ్యాఖ్యానిస్తూ వచినట్లు కథనాలున్నాయి.

>>2



బుధవారం జూపార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నింగ్ బాడీ 14వ సమావేశంలో డి.సిఎం పవన్

## అంతర్జాతీయ స్థాయిలో జూపార్కులు

### పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలు

### అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై దృష్టి

### కొత్త జూపార్కుల ఏర్పాటుకు నివేదికలు

**అమరావతి, జులై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జంతు ప్రదర్శనశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం, తిరుపతిల్లో ఉన్న జూ పార్కులకు ఎక్కువ మంది పర్యటకులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. రాష్ట్రంలో నూతన జంతు ప్రదర్శనశాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. బుధవారం తన నివాసంలో జూపార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నింగ్ బాడీ 14వ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలో ఉన్న జూపార్కుల నిర్వహణ, ఆదాయ వ్యయాల వివరాలను పవన్‌కు అధికారులు వివరించారు. జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గౌరవ ఛైర్మన్ హోదాలో రాష్ట్రంలో జూపార్కులు, పర్యావరణ హిత పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈసందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో జూ పార్కులను అభివృద్ధి చేయాలని పర్యావరణ హిత కార్యక్రమాలతో పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. జూపార్కుల అభివృద్ధికి పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) విధానంలో నిధులు సమకూర్చటం, అరుదైన ఆకర్షణీయంగా ఉండే జంతువులను దిగుమతి చేసుకోవటం వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించేలా వన్యప్రాణుల సందర్శనతో చక్కటి అనుభూతులు (వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియన్స్) కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్లను భాగస్వాముల్ని చేయాలని, పరిశ్రమల సిఎస్ఆర్ నిదులతో జూపార్కులకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశ్రామికవేత్తలు వ్యక్తిగతంగా జంతువులను దత్తత తీసుకోవటం, అభివృద్ధికి దాతల సహకారం తీసుకోవటం

>>2

## భరణానికి ముస్లిం మహిళలూ అర్హులే

### సుప్రీంకోర్టు కీలక తీర్పు



**న్యూఢిల్లీ,జులై 10 :** భరణానికి సంబంధించిన హక్కును కల్పించే 125 సిఆర్‌పిసి సెక్షన్ కింద ముస్లిం మహిళలు పిటిషన్ దాఖలు చేయొచ్చని నేడు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ముస్లిం మహిళలకు భరణం ఇచ్చే విషయంలో బుధవారం సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. విడాకుల తర్వాత వారు కూడా భరణానికి అర్హులని స్పష్టం చేసింది. 125 సిఆర్‌పిసి ప్రకారం విడాకులు తీసుకున్న తన భార్యకు భరణం చెల్లించాలంటూ ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ ముస్లిం వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆగస్టీన్, జార్జ్

>>2




11-7pg2exHMNWJQE.qxd:11-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:16 AM Page 1






బుధవారం రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో డ్యురాండ్ కప్, సిమ్లా ట్రోఫీని ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# మరికొందరు ఐఎఎస్‌ల బదిలీలు

**విజయవాడ,జులై 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను బదిలీలు కొనసాగుతున్నాయి. సిఎం చంద్రబాబు నేతృత్వంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐఎఎస్ అధికారుల బదలీలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో తాజాగా మరికొందరు ఐఎఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది.విశాఖ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ వర్మను ఏపీ టౌన్ షిప్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదలీచేశారు. ఇప్పటివరకు ఈ పదవిలో ఉన్న సీహెచ్. శ్రీధర్‌ను విశాఖ మున్సిపల్ కమిషనర్ గా నియమించారు. ఇక, జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం (అర్బన్) స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న బి.సుబ్బారావును బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ గానూ, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గానూ నియమించారు. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# జూపార్కులు

>> వంటి కార్యాచరణలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రమోట్ చేసేందుకు తిరుపతి, విశాఖ పర్యటనల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైతే పారిశ్రామికవత్తేలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను జంతు ప్రదర్శన శాలల అభివృద్ధిలో పాల్పంచుకునేందుకు డిప్యూటీ సిఎంతో తేనీటి సేవనం (టీ విత్ డిప్యూటీ సిఎం) అనే కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతన జంతు ప్రదర్శన శాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, జోన్ల వారీగా జూపార్కుల ఏర్పాటు అంశంపై నివేదిక రూపొందించాలని అన్నారు. పర్యాటకం, పర్యావరణహిత పర్యాటక అభివృద్ధికి సంబంధించిన నమూనాలపై చర్చించారు. సమావేశంలో అటవీశాఖ పిసిసిఎఫ్ (హెచ్ఓఎఫ్ఎఫ్) చిరంజీవి చౌదరి, పర్యాటక శాఖ కమిషనర్ కె.కన్నబాబు, అటవీశాఖ ఉన్నతాధికారులు ఎకె నాయక్, డాక్టర్ శాంతిప్రియ పాండే, శరవణన్, డాక్టర్ ఎన్.నాగేశ్వరరావు, శ్రీకాంతనాథరెడ్డి, సి.సెల్వం, మంగమ్మ, ఎస్.నాగరాణి, ఎస్వీ యూనివర్సిటీ వెటర్నరీ డిపార్ట్‌మెంట్ డీన్ డాక్టర్ కె.వీర బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆమోదం

>> తనకో మంచి ప్రైవేట్ కొలువు చూడాలంటూ అప్పట్లో ఓ ఐఎఎస్‌కు వాట్సప్‌లో సందేశం పంపడం చర్చనీయాంశమైంది. నంద్యాల జిల్లాలో బడిఈడు పిల్లలు బడి బయట కనిపిస్తే ఉద్యోగానికి రాజీనామా చేస్తానంటూ ఒకసారి ప్రకటించారు. ఒక దశలో ఉత్తరప్రదేశ్ నుంచి ఎంపీగా పోటికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఉద్యోగానికి రాజీనామా చేస్తారంటూ ప్రచారం సాగింది. చంద్రబాబు ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రవీణ్ ప్రకాశ్‌ను సాధారణ పరిపాలనా విభాగానికి బదిలీ చేసారు.ఇప్పుడు ఆయన స్వచ్ఛంధ పదవి విరమణ చేస్తున్నారు.

# పారిశ్రామికంగా ముందడుగు

>> కలిపి మొత్తం రూ. 14 లక్షల కోట్ల వరకు ఉన్నాయని ఆర్థికశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనావేశారు. పెండింగ్ బిల్లులు ఎంత ఉన్నాయనే అంశంపైనా సిఎం చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే దీనిపై శాఖల వారీగా వివరాలు కోరినట్లు అధికారులు తెలిపారు. పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్ పెట్టాలని ఆర్థిక శాఖ ఈ సందర్భంగా ప్రతిపాదించింది. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.అయిదేళ్లగా ఆయా శాఖలో నిధుల వినియోగం, వాటితో నిర్వహించిన పనులు ఇతరంశాలపై సవివర నివేదికను ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ నెలలో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ వివరాలను కోరుతున్నామన్నారు..ఇప్పటి పరిస్థితుల్లో రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో పెలడింగ్ ఉన్న బిల్లులపై ఆర్థిక శాఖ అధికారులు సమాచారం సేకరించారు.పెండింగ్ బిల్లులపై వెంటనే పూర్తి సమాచారం ఇవ్వాలని అన్ని శాఖలకు ఆదేశాలపు జారీ చేసారుజ శ్వేత పత్రం కోసం చేస్తున్న కసరత్తులో పెండింగ్ బిల్లులపై మనకు సమగ్ర సమాచారం ఉండాలన్నారు. పెండింగ్ బిల్లులపై పూర్తి సమాచారం తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ బిల్లులపై పూర్తి సమాచారం కోరుతూ మరోసారి అన్ని శాఖలతో సమన్వయం కావాలన్నారు.ఇప్పటి ఆర్థిక పరిస్థితిని బట్టి మనం అడుగులు ముందుకు వెద్దామన్నారు. ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేదిశలో చర్యలుండాలన్నారు.మనం ఆర్థిక శాఖ పత్రంపై శ్వేత పత్రం విడుదల చేస్తున్న నేపథ్యంలో సమగ్ర సమాచారం ఉండాలన్నారు

**మద్యం పాలసీపై సిఎం చంద్రబాబు సమీక్ష**

రాష్ట్రంలో మద్యం పాలసీపై సిఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు.గత ప్రభుత్వం అనుసరించిన మద్యం విధానం వలన కలిగిన ఆర్థిక నష్టం,లిక్కరు బాండ్లు తాకట్టుపెట్టి రుణాలు స్వీకరించడం తదితరంశాలపై సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు.ఇప్పటి పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధానాలు,నూతన మద్యం పాలసీ ఏర్పాటు వివిధంశాలపై ఆయన అధికారులతో మాట్లాడారు.మద్యం పాలసీపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు వీలుగా సమగ్ర సమాచారాన్ని అందివ్వాలని అధికారులను ఆయన కోరారు.గతంలో తమ ప్రభుత్వం హయంలో ఉన్న విధానాలు అమలు చేయడమా!.నూతన పాలసీ తీసుకుని రావడమా? అనే దిశలో ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

ఎక్కడ చూసిన గత ప్రభుత్వం మార్కు విధ్వంసం కన్పిస్తోందని చంద్రబాబు ఈ సమావేశంలోను వ్యాఖ్యానించారంటున్నారు.ఎలా ఈ సమస్యలను అధిగమించాలనే దిశలో మనం అడుగులు వేసే ముందు ప్రస్తుత పరిస్థితులపై వాస్తవాలను వెల్లడించడానికే శ్వేత పత్రం విడుదల చేయాలనుకుంటున్నట్లు సమాచారం.దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యం బాండ్లు తాకట్టును పెట్టడం ఏమిటనే దిశలోను.ఎక్సైజ్ విధానంపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు.

# ఇది యుద్ధాల శకం కాదు..

>> అనంతరం మీడియాతోమాట్లాడారు. ఇదియుద్ధాల శకం కానేకాదని, సమస్యలు యుద్ధభూమిలో పరిష్కారం కావని చెప్పిన మోడీ శాంతియుతంగా చర్చలద్వారానే ఉక్రెయిన్‌లో శాంతిస్థాపన జరుగుతుందని అన్నారు. భారత్; ఆస్ట్రియా దేశాలు రెండూ కూడా ఉక్రెయిన్‌లో శాంతి సుస్థిరత స్థాపనకోసం అవసమైనంతగా సాయం అందించేందుకు సిద్ధమేనని వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి నియమనిబంధనల మేరకే ఉక్రెయిన్‌లో శాంతిసుస్థిరత స్థాపనకోసం ఆస్ట్రియా భారత్‌లు నిరంతరం సహకరించేందుకు సిద్ధంగా ఉంటాయని ఇరుదేశాల అధినేతలు స్పష్టంచేసారు. తటస్థ దేశంగా ఉన్న ఆస్ట్రియా చర్చలకోసం వేదికను కూడా సిద్ధంచేస్తుందని, భవిష్యత్తు శాంతిసదస్సులకు మధ్యవర్తిత్వం వహించేందుకు సైతం తాము సిద్ధమేనని చెప్పారు. అలాగే తమ కేబినెట్‌కూడా నిరంతరం యూరోపియన్ యూనియన్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉందన్నారు.

19వ శతాబ్దంలోనే వియన్నా సదస్సులోనే సుస్థిర శాంతి స్థాపనకోసం పునాదులు వేసిన దేశంగా ఆస్ట్రియా నిలిచిందని ప్రశంసించారు. ఆస్ట్రియాతో దౌత్యసంబంధాలు 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంలో ప్రధానిమోడీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. 1983లో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ పర్యటనతర్వాత మళ్లీ ప్రధాని మోడీయే మొదటిసారి ఈచిన్న యూరోపియన్ దేశంలోపర్యటించారు.



బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని వరదబాధిత ప్రాంతాలను విమానం నుంచి ఏరియల్ సర్వే చేస్తున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

## ఏలేరు ప్రాజెక్టు నిర్వహణలో

# ఇంత నిర్లక్ష్యమా?

## నిలకడ లేని అధికార యంత్రాంగం

## సిబ్బంది కొరత పర్యవేక్షణా లోపం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏలేశ్వరం/గండేపల్లి, జూలై 10, ప్రభాతవార్త :**ఏలేరు ప్రాజెక్టు నిర్వాహణలో అధికారుల నిర్లక్ష్యం అడుగడుగునా కనబడుతూనే ఉంది. ఏలేరు రిజర్వాయర్ నిర్వాహణకు సుమారు 19 మంది మెయింటినెన్స్ స్టాఫ్ కావాలి, కానీ ప్రస్తుతం ముగ్గురే ఉన్నారు. మొత్తం మీద డ్యాం మెయింటినెన్స్‌కు 34 మంది పోస్టులు ఉండగా కేవలం 11 మంది మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం పేరుకు నలుగురు ఇంజనీర్లు, ఇద్దరు ఆఫీస్ సిబ్బంది,ఆఫీసులో సహాయకులు ఉన్నారు. కానీ 7మట్టిగట్లతో నిర్మించిన ప్రాజెక్టు పర్యవేక్షణకు అత్యవసరంగా 15 మంది అవసరం కాగా కేవలం నలుగురు సిబ్బంది మాత్రమే ఉండటం నిర్లక్ష్యమే మరి. ఇది చాలదు అన్నట్లు కొంతమంది సిబ్బంది దూర ప్రాంతాల నుంచి విధులకు హాజరవ్వడం వల్ల ఒకరోజు వస్తే నాలుగు రోజులు ఎగ్గొట్టే రీతిలోనే డ్యూటీలు చేస్తున్నారని అపవాదు ఉంది. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో వేసిన సిబ్బంది ఒక్కొక్కరు రిటైర్ అవ్వగా చివరకు ముగ్గురు మాత్రమే మిగిలారు. వారితోనే ప్రాజెక్టుకు అతి ముఖ్యమైన గేట్ల నిర్వహణ టెక్నికల్ సిబ్బందితో చేయించాలి కాని వారు రిటైర్డ్ అయ్యారు. సెక్యూరిటీ వాళ్లతో చేయించడానికి వీలుపడదు. అలాంటప్పుడు మిగతా రిజర్వాయర్ పర్యవేక్షణ బాధ్యతలు ఎవరివి అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. రిజర్వాయర్‌కు సంబంధించి 1,2,4,5,6 మట్టి గట్లు మధ్య భాగంలో పెద్ద పెద్దగా బీటలు వారాయి. ఇవి ప్రాజెక్టు పటిష్టతను ప్రశ్నిస్తున్నాయి. సరైన మెయింటినెన్స్ లేక ప్రాజెక్టు దారి తుప్పలతో మూతపడ్డాయి. పెద్ద పెద్ద చెట్లు మట్టి గట్లపై పెరిగిపోవడం ప్రాజెక్టు ఉనికికే ప్రమాదమని ఇంజనీరింగ్ అధికారులకు తెలియదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలంలో వరదలు వస్తే గేట్లను తెరవాల్సిన అవసరం ఉంటుంది. కనీస మెయింటినెన్స్ లేని గ్రీజు పూయని ఐరన్ రోప్ల గేట్లు, ప్రమాద సమయంలో 10గేట్లు పనిచేస్తాయని అధికారులకు ఏమైనా అంచనాలు ఉన్నాయా వరద కాలంలో గేట్లును తెరిపించ లేకపోతే మిగతా మట్టి గట్లకు ప్రమాదం కాదా అని చుట్టు ప్రక్కల గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. రిజర్వాయర్‌పై లైటింగ్ కోసం వేసిన విద్యుత్ వైర్లు చోరీకి గురవడంతో రాత్రి వేళల్లో ప్రాజెక్టు ప్రాంతమంతా అంధకారంలోకి నెట్టబడుతోంది. వరదల కాలంలో చీకటితో కూడుకున్న గట్లపై, తుప్పలతో మూసుకుపోయిన మట్టి గట్లపై సిబ్బంది పర్యవేక్షణ చేయగలరా, అసలు సిబ్బంది లేని రిజర్వాయర్కు పర్యవేక్షణ ఎలా ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. మరో ముఖ్య విషయం ఏమిటంటే ఏలేరు రిజర్వాయర్ విధులు నిర్వహిస్తున్న ఇంజనీర్లు అందరూ ఇంచార్జులుగా వచ్చిన వారే. ఇకనైనా ఉన్నతాధి కారులు స్పందించి మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన ఏలేరు రిజర్వాయర్ పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయడం లేదా తాత్కాలిక పద్దతిన గతంలో పని చేసిన అనుభవం ఉన్న సిబ్బందిని అవుట్ సోరి ్సంగ్ పద్దతిలో తీసుకుంటే ప్రాజెక్ట్ నిర్వహణ అత్యవసరంగా కొంతమేర చక్కదిద్ద గలరని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# విజయవాడలో భారీ అగ్ని ప్రమాదం

**విజయవాడ, జులై10, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పాతబస్తీ(వన్‌టౌన్)లోని కాళేశ్వర రావు మార్కెట్ వద్ద ఉన్న చిట్టూరి కాంప్లెక్స్‌లో బుధవారం రాత్రి పొద్దుపోయిన తరువాత భారీ అగ్ని ప్రమాదం జరిగింది.

ఈ వాణిజ్య సముదాయంలో నిర్వహిస్తున్న షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటల చెలరేగినట్లు గుర్తించారు. స్థానికులు మంటలు చూసి భయంతో పరుగులు తీసారు.అగ్ని మాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని రెండు ఫైరింజన్లతో మంటలార్పేం దుకు ప్రయత్నిస్తున్నారు. కాంప్లెక్ ఉన్న ప్రాంతంలో అన్ని ఇరుకు మార్గాలు కావడంతో సమీప ప్రజలు భయపడుతున్నారు.

# క్రీడాకారులను వెలికితీస్తాం

>> చూపు చూసిందన్నారు. లక్షల మంది క్రీడాకారుల జీవితాలతో, వారి భవిష్యత్తుతో ఆడుకుందన్నారు. ప్రభుత్వ సహాయం లేకుండా హాకీ సమాఖ్య ఆధ్వర్యంలో ఇటువంటి మెగా టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి అన్నిశాఖలను గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. నేను జరిపిన శాప్ సమావేశంలో ఆసక్తికర విషయం బయట పడిందన్నారు. అదేమిటంటే వైఎస్సార్సీ ప్రభుత్వం ఐదేళ్ల పాలన ముగుస్తుందనుకున్న సమయంలో కేవలం 44 రోజుల్లో ఆడుదాం ఆంధ్ర అనే పేరుతో రూ.130కోట్ల నిధులను నీళ్లపాటు చేసిందన్నారు. క్రీడా కిట్లను కొనడానికి రూ.44కోట్లు, టీషర్టులు, టోపీలు కొనేందుకు రూ.30కోట్లు, భోజనాలకు రూ.4కోట్లు ఇలా రూ.130కోట్లను 44 రోజుల్లోనే ఖర్చు చేశారంటే ఏ మేరకు క్రీడలపై అభిమానం ఉందో అర్థం అవుతోందన్నారు. ఆ రూ.130కోట్లను ఏదైనా క్రీడాకారులపై ఖర్చు పెట్టి ఉంటే బాగుండేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది బడ్జెట్‌లో క్రీడలకు రూ.25వేల నుండి రూ.30వేల కోట్ల వరకు ఖర్చు పెడుతోందని, రాష్ట్రానికి రావల్సిన నిధులను కేంద్రం నుండి విడుదల చేయించి మన రాష్ట్రంలో ప్రతి క్రీడలో నైపుణ్యమైన కోచ్‌లను పెట్టి క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చి జాతీయ క్రీడల్లో రాష్ట్ర ప్రతిష్ట పెంపొందేలా చేస్తామన్నారు. అందుకు నిదర్శనం గత ఏడు నెలలుగా కోచ్‌లకు కూడా వైఎస్సార్సీ ప్రభుత్వం ఏడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని, ఈరోజు ఏడు నెలల బకాయిలను 22మందికి జమ చేయడం జరిగిందని మంత్రి వివరించారు. ఇది మా ప్రభుత్వానికి క్రీడలపై ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. అలాగే క్రీడారంగంలో నకిలీ సర్టిఫికెట్లపై ఉద్యోగాలు సంపాదించిన వారిని గుర్తించి, అలాగే నకిలీ సర్టిఫికెట్లు జారీ చేసే వ్యవస్థను కూడా అరికడతామని తెలిపారు. త్వరలో కమిటి వేసి నకిలీ విధానాన్ని రూపు మాపుతామన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేయడమే మా ప్రాధాన్యత అన్నారు. భవిష్యత్తులో ప్రతి ఈవెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చులతోనే చేయడం జరుగుతుందన్నారు. పులివెందుల స్టేడియానికి సంబంధించి మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

**క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి :**

ప్రతి క్రీడాకారుడు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి అన్నారు. సౌత్‌జోన్ జాతీయస్థాయి హాకీ క్రీడాపోటీల ప్రారంభానికి అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పులివెందుల గ్రామీణ ప్రాంతంలో బేస్‌బాల్, పట్టణ ప్రాంతంలో హాకీ క్రీడలకు ప్రాధాన్యత ఉందన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాలుకూడా వస్తాయని అన్నారు. పులివెందుల ప్రాంతంలో ప్రతిభ కలిగిన ప్రతి క్రీడాకారుడికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

**హాకీతో పులివెందులకు విడదీయరాని బంధం : మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**

పులివెందుల నుండి హాకీ క్రీడను వేరు చేయలేమని, విడదీయరాని అనుబంధం కలిగి ఉందని మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. సౌత్‌జోన్ హాకీ క్రీడల ప్రారంభానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో క్రీడల అభివృద్ధిలో వెనుకబడి ఉన్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని క్రీడలకు సంబంధించిన క్రీడా మైదానాలను విరివిగా ఏర్పాటు చేసి మౌలిక వసతులను కల్పించి ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీయాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి వాటికే ప్రాధాన్యత ఇవ్వకుండా క్రీడల పట్ల కూడా ప్రాధాన్యత చూపాలన్నారు. పులివెందుల క్రీడారంగ అభివృద్ధికి మంత్రి సహకరించాలని కోరారు. అనంతరం హాకీ సమాఖ్య నాయకులు, అతిథులు ప్రసంగించారు.

# ముస్లిం మహిళలూ అర్హులే

>> మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. విడాకుల తర్వాత తమ భర్తనుంచి వారు భరణం తీసుకోవచ్చని తీర్పునిచ్చింది. భరణానికి సంబంధించిన హక్కును కల్పించే ఆ సెక్షన్‌ను విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలకు వర్తింపజేస్తున్నట్లు తెలిపింది.

'సెక్షన్ 125 వివాహితలకే కాకుండా మహిళలందరకీ వర్తిస్తుంది. మతంతో సంబంధం లేకుండా ఈ సెక్షన్ కింద వివాహితలు భరణం కోరవచ్చు.

భరణం ఇవ్వడం అనేది దాతృత్వం కాదు. భార్య తమపై మానసికంగా, ఇతర రకాలుగా ఆధారపడి ఉంటుందనే వాస్తవాన్ని కొందరు భర్తలు గుర్తించడం లేదు. గృహిణి పాత్రను, ఆమె త్యాగాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చింద్ణి అని ధర్మాసనం తీవ్రంగా స్పందించింది.

## వారం - వర్జ్యం

తేది : 11-07-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పంచమి ఉ.10.04
పుబ్బ మ1.03
వర్జ్యం రా.9.11-10.59
దు.ఉ.10.10-11.02, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.7.45-8.15,
సా.4.45-5.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణ వత్తిడులు తొలగి ఊరట చెందుతారు.

**కర్కాటకం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి. ఆదాయం తగ్గుతుంది.

**తుల :** చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విరోధాలు తొలుగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుం విలువైన సమాచారం అందుకొంటారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగులకు హోదాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:10/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- NA 136434
2nd Prize Rs.1000000/- 691783
3rd Prize Rs.7000/- 20259
4th Prize Rs.3500/-
16089 20739 29675 48449 49064
59884 69053 73401 76057 86799
5th Prize Rs.200/-
0643 1421 1649 2141 3525
5234 6878 8283 8363 9153
6th Prize Rs.100/-
1011 2609 5209 6198 6260
6672 7035 7683 9027 9080
7th Prize Rs.50/-
017 193 265 383 448
513 698 766 839 912
8st Prize Rs.100000/- 136434
9st Prize Rs. 50000/- 36434
10st Prize Rs. 30000/- 6434
11st Prize Rs. 1000/- 434
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SB 117661
2nd Prize Rs.1000000/- 153179
3rd Prize Rs.7000/- 92596
4th Prize Rs.3500/-
14643 20037 29766 38038 38885
73508 80741 90160 97993 99295
5th Prize Rs.200/-
0915 1029 1372 2954 5247
6346 7510 7767 8429 9430
6th Prize Rs.100/-
0782 1228 2214 4569 5226
5279 8424 9098 9401 9887
7th Prize Rs.50/-
035 156 269 334 496
562 638 711 870 951
8st Prize Rs.100000/- 117661
9st Prize Rs. 50000/- 17661
10st Prize Rs. 30000/- 7661
11st Prize Rs. 1000/- 661
12st Prize Rs. 100/- 61
13st Prize Rs. 10/- 1

DrawDate on:10/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- KD 663965
2nd Prize Rs.1000000/- 229942
3rd Prize Rs.7000/- 87520
4th Prize Rs.3500/-
06850 07686 11133 15281 34767
38015 39540 50571 54901 74297
5th Prize Rs.200/-
1085 1638 3510 3721 5001
6042 6983 7081 7565 9654
6th Prize Rs.100/-
0498 2287 2709 3006 5715
6232 6617 7056 7453 9541
7th Prize Rs.50/-
068 173 257 389 426
532 634 702 887 903
8st Prize Rs.100000/- 663965
9st Prize Rs. 50000/- 63965
10st Prize Rs. 30000/- 3965
11st Prize Rs. 1000/- 965
12st Prize Rs. 100/- 65
13st Prize Rs. 10/- 5

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- TH 016434
2nd Prize Rs.1000000/- 366838
3rd Prize Rs.7000/- 21119
4th Prize Rs.3500/-
03711 10264 25046 26729 37603
46285 54025 68021 73293 80480
5th Prize Rs.200/-
0275 1088 1527 1706 1880
2957 4054 4598 4803 5419
6th Prize Rs.100/-
0110 0785 0934 0982 2901
4890 5653 6863 7015 9375
7th Prize Rs.50/-
026 135 269 306 428
565 654 749 879 962
8st Prize Rs.100000/- 016434
9st Prize Rs. 50000/- 16434
10st Prize Rs. 30000/- 6434
11st Prize Rs. 1000/- 434
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

DrawDate on:10/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- CB 793049
2nd Prize Rs.1000000/- 443426
3rd Prize Rs.7000/- 27412
4th Prize Rs.3500/-
02474 23468 27673 35729 39902
53695 65938 69579 69943 97695
5th Prize Rs.200/-
2000 4776 5691 5951 6120
6552 7620 8339 8669 9767
6th Prize Rs.100/-
0516 1153 2886 4658 4936
5693 8568 8585 8882 8945
7th Prize Rs.50/-
011 194 276 332 460
511 686 759 875 971
8st Prize Rs.100000/- 793049
9st Prize Rs. 50000/- 93049
10st Prize Rs. 30000/- 3049
11st Prize Rs. 1000/- 049
12st Prize Rs. 100/- 49
13st Prize Rs. 10/- 9

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- BD 622136
2nd Prize Rs.1000000/- 853283
3rd Prize Rs.7000/- 74750
4th Prize Rs.3500/-
07479 07934 19152 23289 44840
58507 59138 71149 91688 94639
5th Prize Rs.200/-
1011 1130 1312 3388 3751
5218 7126 7506 9806 9999
6th Prize Rs.100/-
1269 1686 3211 3691 4558
5850 7345 7607 9952 9978
7th Prize Rs.50/-
081 168 285 374 474
553 680 748 812 928
8st Prize Rs.100000/- 622136
9st Prize Rs. 50000/- 22136
10st Prize Rs. 30000/- 2136
11st Prize Rs. 1000/- 136
12st Prize Rs. 100/- 36
13st Prize Rs. 10/- 6

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:10/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 776748
2nd Prize Rs.7000/- 69663
3rd Prize Rs.3500/-
04038 13258 16096 30575 47806
50548 57004 81840 94662 94775
4th Prize Rs.200/-
0844 1032 1158 1593 2470
4582 4670 5398 8385 8845
5th Prize Rs.100/-
0264 1872 3906 4708 4927
5740 6045 7855 8260 8633
6th Prize Rs.50/-
054 151 216 386 427
512 679 717 888 910

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 678915
2nd Prize Rs.7000/- 53513
3rd Prize Rs.3500/-
14071 19462 30790 33448 36394
43911 55457 61039 75201 92395
4th Prize Rs.200/-
0843 1386 2279 3223 4680
6540 7402 9503 9674 9991
5th Prize Rs.100/-
2148 3542 3785 5564 5702
6217 7213 8571 8897 9998
6th Prize Rs.50/-
098 113 298 339 471
517 620 764 854 997

DrawDate on:10/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 624370
2nd Prize Rs.7000/- 49182
3rd Prize Rs.3500/-
22015 26018 30583 33106 39622
47642 64518 73306 73367 92177
4th Prize Rs.200/-
1335 1675 3618 5063 5308
6119 6985 7413 8756 9792
5th Prize Rs.100/-
3327 4195 4208 4582 5025
5509 5996 7643 7720 9998
6th Prize Rs.50/-
044 192 200 385 440
526 694 746 862 997

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 462121
2nd Prize Rs.7000/- 85299
3rd Prize Rs.3500/-
11337 21043 32020 35963 36737
50953 54200 60246 62474 96478
4th Prize Rs.200/-
0866 2304 2936 3244 3938
4324 5190 5755 6212 9720
5th Prize Rs.100/-
0024 0081 1254 2127 2864
4096 5735 8861 9252 9932
6th Prize Rs.50/-
004 147 251 368 451
599 626 781 854 985

DrawDate on:10/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 583805
2nd Prize Rs.7000/- 94480
3rd Prize Rs.3500/-
15478 26801 37230 37495 37775
48313 48537 61346 61700 72803
4th Prize Rs.200/-
1019 1829 2465 2700 3633
3994 4095 4514 5275 6717
5th Prize Rs.100/-
0131 0968 1352 2998 3015
3572 6709 7268 7572 8372
6th Prize Rs.50/-
077 138 215 348 463
513 651 776 817 969

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 214964
2nd Prize Rs.7000/- 71260
3rd Prize Rs.3500/-
14418 25382 36297 47416 47647
58244 69264 71948 82361 93921
4th Prize Rs.200/-
0199 1467 1963 2693 4243
5384 6523 7585 9146 9357
5th Prize Rs.100/-
0797 1237 1846 1854 4021
4142 6098 6472 7164 8208
6th Prize Rs.50/-
053 123 238 387 449
525 622 792 862 945

11-7Pg3exHMNWJQE.qxd:11-7Pg3exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1



## 11 నుంచి పాలిసెట్ తుది విడత కౌన్సెలింగ్

**విజయవాడ,జూలై 10,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు తుది విడత కౌన్సెలింగ్ ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నట్లు సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు బి.నవ్య తెలిపారు. పాలిసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థుల ప్రవేశాల కోసం వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 16న సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు.

## లంచం కేసు ఎఫెక్ట్

### - గుంతకల్లు డిఆర్ఎంగా యం.విజయ్‌కుమార్..
### - సీనియర్ డిఎఫ్ఎంగా పగడాలని వి.రామిరెడ్డి



డిఆర్ఎం యం.విజయ్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, జులై 10 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ముప్పై నాల్గవ డిఆర్ఎంగా యం.విజయ్‌కుమార్ నియమితులయ్యారు. ఇండియన్ రైల్వే సర్వీసెస్ ఆఫ్ మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ క్యాడర్ 1991వ బ్యాచ్‌కు చెందిన విజయ్‌కుమార్ ప్రస్తుతం రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో చీఫ్ టెక్నికల్ ఆఫీసర్, సిఎంఇ ప్లానింగ్‌గా పని చేస్తున్నారు. ఇటీవల గుంతకల్లు రైల్వే డివిజన్‌లో జరిగిన సిబిఐ లంచం కేసు ఉదంతంతో స్థానిక రైల్వే డిఆర్ఎం వినీత్ సింగ్ అరెస్టు కావడంతో ఆయన స్థానంలో రైల్వే బోర్డు యాజమాన్యం విభాగం కార్యదర్శి దివాకర్ డిరుడోల, విజయ్‌కుమార్‌ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రెగ్యులర్ డిఆర్ఎం వచ్చే వరకు లేదా తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు గుంతకల్లు రైల్వే డివిజన్‌కు సంబంధించిన విధులను నిర్వర్తించడాలని రైల్వే బోర్డు జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొంది. అలాగే ఇదే కేసులో సిబిఐ అరెస్టు చేసిన సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబు స్థానంలో,

సీనియర్ డిఎఫ్ఎంగా పగడాల, వి.రామిరెడ్డిని నియమిస్తూ సంబంధిత ఉన్నతాదికారులు ఆదేశాలు జారీ చేశారు. విధుల నిర్వహణకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా రైల్వే వర్క్ షాపుల విభాగపు డిప్యూటీ ఎఫ్ అండ్ సిఎఓగా పని చేస్తున్న పగడాల వి.రామిరెడ్డిని నియమించారు.

## గోశాల నిర్వహణ ఇలాగేనా?

### లగేజికి వసూళ్లను పర్యవేక్షించరా?

### అధికారుల తీరుపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే



కాళహస్తీశ్వరాలయంలో సప్తగోకులంను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, జూలై 10 ప్రభాతవార్త :శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రత్యేకంగా సప్త గోశాలను నిర్వహిస్తుంది. ఆలయానికి వచ్చే భక్తులు బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించిన వెంటనే గోవులకు పూజ చేసే మంచి సంప్రదాయం అమలు చేస్తున్నారు. ఈ సప్తగోకులంను బుధవారం పరిశీలించిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారుల పని తీరుపై మండిపడ్డారు. అక్కడే లగేజి భద్ర పరచు గది వద్ద పని చేస్తున్న వారు అదనపు వసూళ్ళకు పాల్పడుతున్నారని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకురావటంతో ఆయన ఆగ్రహావేశులయ్యారు. సప్త గోకులం నిర్వహణను చూసిన ఆయన పరిశుభ్రత లేకపోవటం పవువులకు వేస్తున్న మేత నాణ్యత లేకపోవటంతో ఎంఎల్ఏ వెంటనే పర్యవేక్షిస్తున్న ఎఇఓను రప్పించాలని ఆదేశించారు. ఆలయ కార్యనిర్వహాణాధికారి ఎన్‌వియస్‌ఎన్ మూర్తి సంబంధి ఎఇఓను రప్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహిస్తున్న సప్త గోకులంలో పరిస్థితిని గమనించిన సుధీర్‌రెడ్డి సంబంధిత ఎఇఓపై మండిపడ్డారు. నోరులేని జీవాలు అడగవు కదా? అని ఇంత నిర్లక్ష్యమా? అని నిలదీశారు. నేను ఇక్కడ పరిస్థితిని పరిశీలిస్తుంటే మీరు కార్యాలయంలో కూర్చొని ఏం చేస్తున్నారని నిలదీశారు. ఇంకొక మారు ఇలా నిర్లక్ష్యం జరిగితే సహించనని హెచ్చరించారు. అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పరిపాలన అంటే కేవలం పరిపాలన భవనంలోని ఏసి గదులు, రాహుకేతుదోష నివారణ పూజలు ఆదాయాలే ప్రదానమా? తాను ఇక్కడ పరిశీలిస్తుంటే ఎఇఓ కార్యాలయంలో కూర్చొని ఏం వెలగబెడుతున్నారని ధ్వజమెత్తారు. పరిపాలనాలో ఉదాసీనత, నిర్లక్ష్యం తాను సహించనని హెచ్చరించారు. తాను పర్యటించే సమయంలో అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులు పర్యవేక్షకులు అందుబాటులో ఉండాలని సూచించారు.

**రాహుకేతుదోష నివారణ పూజల మండపాలు తనిఖీ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ మండపంను పరిశీలించారు. భక్తులను పూజా విధానాలను, ఆర్చకుల విధానాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పూజలు నిర్వహించే నాగపడగలను స్వామి గర్భగుడి వద్ద స్వామిని దర్శించుకున్న తరువాత హుండీల్లో వేయాలని సూచించారు. కాగా ఆలయం నుంచి అందిస్తున్న ప్రసాదాల్లో నాణ్యత లేదనే విమర్శలతో తాను కూడా ప్రసాదం తెప్పించుకొని తిన్నానని అయితే రుచి లేదని కారణం ఇక్కడ వాడుతున్న నెయ్యి నాసిరకంగా ఉందని తన దృష్టికి వచ్చిందని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి వివరించారు. ఆయనతో పాటు తెలుగుదేశం సీనియర్ నాయకులు చెలికం పాపిరెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, రావిళ్ళ మునిరాజానాయుడు, జడ్‌పిటిసి వెంకట సుబ్బారెడ్డి, రవీంద్రనాధ్‌రెడ్డి, కన్నల ప్రతాప్, వంకాయల సిద్దులయ్య, మైనారిటి నాయకుడు షాకిర్ అలి, బత్తిరెడ్డి,

కృష్ణమ నాయుడు, మిన్నల్ రవి తదితరులున్నారు. ఆలయాధి కారులు ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ లోకేష్‌రెడ్డి, సూపరింటెండెంట్లు నాగభూషణం యాదవ్, విజయసారధి, శానిటరీ ఇన్సెపెక్టర్ వెంకటస్వామి, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల వంకాయల సాకుతో ఎర్రచందనం రవాణా

### - తమిళనాడు సరిహద్దుల్లో 27 దుంగలు స్వాధీనం



ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో పట్టుబడిన ఎర్రచందనం దుంగలు

**తడ, జూలై 10 ప్రభాతవార్త:** తెల్ల వంకాయల మాటున ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడిన వైనం ఇది. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ వద్ద మంగళవారం రాత్రి పోలీసులు 27 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారంతో టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి తడ పోలీసులు తనిఖీలు జరిపినట్లు సమాచారం. తడ మండలం భీములవారిపాలెం తనిఖీ కేంద్రం వద్ద ఒక మినీ వ్యానులో ఈ దుంగలు పట్టుబడ్డాయి. కడప జిల్లా ఒంటిమిట్ట నుంచి చెన్నైకి రవాణా అవుతున్నట్లు అనుమానిస్తున్నారు. అయితే పోలీసులకు ఒంటిమిట్టకు చెందిన డ్రైవర్ పట్టుబడినప్పటికీ బుధవారం కూడా ఖచ్చితమైన సమాచారం రాబట్టలేకపోయారు. మొత్తం 27 దుంగలు ఒక్కొక్కటి లక్షకు పైగా ఉంటుందని భావిస్తున్నారు. కనీసం 30 బస్తాల వంకాయలు ఈ వాహనంలో దొరికాయి. సూళ్లూరుపేట సీఐ మధుబాబు, తడ ఎస్ఐ నరసింహారావు పట్టుబడిన వాహనాన్ని తడ పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చి దుంగలను ఇక్కడే ఉంచారు. అనంతరం ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ ఎర్రచందనం అక్రమ రవాణా మాటున ఏ ఏ పెద్ద తలకాయలు ఉన్నాయో అని దర్యాప్తు చేస్తున్నారు. ఒంటిమిట్ట నుంచే వాహనం బయలుదేరి ఉంటే మధ్యలో అటు కడప రోడ్డు, ఇటు తిరుపతి మార్గాలలోను పోలీసుస్టేషన్లను తప్పించుకొని తడ వరకు ఈ వాహనం ఎలా వచ్చిందోనన్న అనుమానాలున్నాయి.

## కాలుష్య నియంత్రణ మండలి ఫైళ్ల దగ్ధం కేసులో పోలీసులు దర్యాప్తు

**విజయవాడ,జూలై 10.ప్రభాతవార్త ప్రతినిధి:** కాలుష్య నియంత్ర మండలి(పీసీబీ) ఫైళ్ళ దగ్ధం కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతంచేసారు. పెనమలూరు సిఐ రామారావు ఆధ్వర్యంలో కాలుష్యనియంత్రణ మండలి కార్యాలయంలో బుధవారం పోలీసులు విచారణ జరిపారు. కార్యాలయ పరిధిలోని ఏడు విభాగాల అధికారులను ప్రశ్నించారు. కార్యాలయం నుంచి ఏలా కీలక ఫైళ్ళు బయటికి వెళ్ళాయనే అంశంపై ప్రధానంగా దృష్టిపెట్టి అధికారులనుంచి జవాబు రాబట్టే ప్రయత్నం చేసారు. ఇప్పటికే ఈ కేసులో పీసీబీ ఓఎస్‌డీరామారావుతో పాటు కొందరిపై కేసు నమోదు చేసారు. ఘటనా స్థలంలోనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరు డ్రైవరు నాగరాజు, సబార్డనరీ రూపేంద్రలుగా గుర్తించారు. ఈ ఘటనపై పెనమలూరు పోలీసులు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత(బీఎన్‌ఎస్‌ఎస్)లోని సెక్షన్ 106 కేసు నమోదు చేసారు. ఇటీవల విజయవాడ-అవనిగడ్డ కరకట్టపై కాలుష్యనియంత్ర మండలి ఫైళ్ళు దగ్దమవంతున్న దశలో ఆ ప్రాంతంలో కొందరు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దగ్దమవుతున్న ఫైల్స్‌పై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ చైర్మన్ సమీర్‌శర్మ పోటోలు ఉన్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు కొనసాగుతుంది. ఫైళ్ళ దగ్ధం వ్యవహారాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఈ అంశాన్ని అంత తెలికగా తీసుకోవద్దని ఆయన అధికారులకు సూచించారు. పీసీబీలో ఫైళ్ళు, రికార్డులు, వాటి నిర్వహణ భద్రపరిచేందుకు అనుసరిస్తున్న విధి విధానాలపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు.

## ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం

### మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి




ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మంత్రి డా.డోలా శ్రీబాల వీరంజనేయ స్వామి

**విజయవాడ,జూలై 10,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి బుధవారం వెలగపూడి లోని సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంత్రిని కలిశారు. చాలా ఏళ్ల నుంచి వసతి గృహాల్లో ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నామని తమను ఆప్కోస్ లో చేర్చాలని మంత్రిని విన్నవించారు. ఈ విషయంపై మంత్రి వెంటనే సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ తో ఫోన్ లో మాట్లాడారు. పలువురు బీసీ సంఘం ప్రతినిధులు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఏపీ స్టడీ సర్కిల్ సెంటర్లలో ఉచితంగా డీఎస్సీ శిక్షణ ఇప్పించాలని మంత్రిని కోరారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పలువురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని మంత్రిని కోరారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించారు. గత మూడు రోజులుగా మంత్రి వివిధ సమస్యలపై వరుసగా ఫిర్యాదులు, వినతలు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా వీటిని పరిశీలించిన తరువాత పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేసారు. ప్రజలు ఎటువంటి సమస్యలున్నా తనను కలుసుకుంటే తగిన చర్యలు తీసుకునే దిశలో స్పందిస్తానన్నారు. సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల పనితీరు మెరుగు పరుస్తామన్నారు. ఆశ్రమ పాఠశాలల నిర్వహణ, తరంశాలపై దృష్టిపెట్టినట్లు మంత్రి డా.డోలా శ్రీబాల వీరంజనేయ స్వామి స్పష్టం చేసారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థులు గత 10 నెలలుగా ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల మెస్ చార్జీలు విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మెస్ చార్జీలు పెంపు చేయాలని కోరారు. వసతిగృహాల్లోని బాలికలకు శానిటరీ నాప్‌కిన్స్ ఇవ్వాలన్నారు. ప్రతి నెలా హాస్టల్స్‌లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. సాంఘికసంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఉద్యోగుల సంఘం నాయకులు తమ సమస్యలపై మంత్రికి వినతి పత్రం సమర్పించారు.

## టిటిడి సిబ్బంది నిజాయితీ


### - భక్తురాలి బంగారు గొలుసు అప్పగింత



**తిరుమల,జులై 10ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థమ్ ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన భక్తురాలి కుటుంబం గదిలో మరచిపోయిన తాళిబొట్టు బంగారు గొలుసును తిరిగి టిటిడి వసతికల్పనవిభాగం సిబ్బంది నిజాయితీతో అప్పగించారు. ఈ సంఘటన బుధవారం జరిగింది. ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన పి.వెంకటపవన్ తిరుమ లేశుని దర్శనార్థమ్ మంగళవారం తిరుపతికి వచ్చారు. తిరుపతిలోని శ్రీనివాసం వసతి సముదాయం బి-408లో గదిని అద్దెకు తీసుకున్నారు. బుధవారం ఉదయం తిరుమలకు దర్శనానికి రావడానికి గదిని హడావిడిగా ఖాళీచేసి బయటకు వచ్చారు. గది తాళాలను అక్కడి వసతికల్పన విభాగం సిబ్బందికి అప్పగించారు. ఆ తరువాత వెంకటపవన్ కుటుంబం తిరుమలకుచేరుకున్నారు. ఆలయం లోనికి వెళ్ళేముందు తాళిబొట్టు బంగారు గోలుసు కనిపించలేదు. అప్పటికే శ్రీనివాసంలో గదిని శుభ్రం చేసేందుకు వచ్చిన సిబ్బంది మంచంపై ఉన్న 5లక్షల రూపాయలు విలువైన బంగారుతాళిబొట్టు గొలుసు, నల్లపూసల గొలుసు మొత్తం 60గ్రాముల విలువైన వాటిని గుర్తించారు. దీన్ని శ్రీనివాసం అధికారులు వెంటనే తిరుమలకు సమాచారం అందించారు. భక్తుల ఫోన్‌కు తెలియజేయడంతో దర్శనానంతరం తిరుపతికి చేరుకుని బంగారు గొలుసులను తీసుకున్నారు. టిటిడి సిబ్బంది నిజాయితీని భక్తుల కుటుంబం అభినందించింది. స్వామివాయి దయతో పోగొట్టుకున్న బంగారు నగలు తిరిగి చేరాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఆగస్టు 15 నాటికి మోరంపూడి ఫ్లైఓవర్ అందుబాటులోకి తీసుకురానున్నాం!

### - ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 10, ప్రభాతవార్త :** ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నిరంతరం రద్దీ ప్రదేశమైన మోరంపూడి జంక్షన్ వద్ద నిర్మిస్తున్న మోరంపూడి ఫ్లైఓవర్‌ను ఆగష్టు 15 నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామని పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. బుధవారం ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంపి మాగంటి మురళీమోహన్‌తో కలిసి మోరంపూడి ఫ్లైఓవర్, సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి పురందేశ్వరి మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ ప్రమాదాలను నియంత్రించే విధంగా జాతీయ రహదారి మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆగష్టు 15 నాటికి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారి 216 పైన 1.42 కిలోమీటర్ల నిడివితో నాలుగు లైన్ల ఫ్లైఓవర్‌ను గతంలో 60 కోట్లు అంచనా వ్యయంతో ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సర్వీస్ రోడ్డు స్థల సేకరణ, ప్రాజెక్టుకు సంబంధించి ఇతర అభివృద్ధికి గానూ సుమారు రూ.100 కోట్ల రూపాయల కేంద్రం నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేసి తమకు సమర్పించాలని జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ డి.సురేంద్రనాధ్‌కు సూచించారు. ఆగష్టు 15 నాటికి ఫ్లైఓవర్ ప్రజా వినియోగార్థం పూర్తిస్థాయిలోకి తేవటమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. రాజమహేంద్రవరం నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మోరంపూడి ఫ్లైఓవర్ గతంలో తమ ప్రభుత్వ హయాంలోనే రూ.60 కోట్ల రూపాయల నిధులతో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. తదుపరి జాప్యం కారణంగా నత్తనడకన సాగిందన్నారు.

# తిరుమల సమాచారం

## 166 శ్లోకాలతో అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** లోక కల్యాణం కోసం సాక్షాత్తు కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై బుధవారం ఉదయం జరిగిన 12వ విడత అయోధ్య అఖండపారాయణం166 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పఠించారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగిన ఈ అఖండపారాయణంలో 45వ సర్గనుండి 49వసర్గ వరకు 141 శ్లోకాలు, యోగ వాశిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు ఆద్యంతం భక్తిభావాన్ని చాటింది. వేదపండితులు అఖండపారాయణం చేయగా పలువురు భక్తులు భక్తితో వారిని అనుసరించి శ్లోక పారాయణంతో తిరుమల మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడింది.

తిరుమలగిరులు బుధవారం ఉదయం రామనామంతో ప్రతిధ్వనించాయి.

ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం పండితులు రామానుజా చార్యులు, అనంత గోపాలకృష్ణ, డాక్టర్ మారుతి శ్లోక అఖండపారాయణం చేశారు.

## విద్యావల్లభ తీర్థస్వామికి పెద్దమర్యాద



**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** చాతుర్మాసదీక్షలో భాగంగా కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకునేందుకు తిరుమలకు వచ్చిన ఉడిపి కనియూరు మఠం పీఠాధిపతి విద్యావల్లభతీర్థస్వామికి టిటిడి ఆలయ అధికారులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. ఉదయం ఆలయం ఎదురుగా ఉన్న రావిచెట్టు వద్దనుండి మంగళవాయిద్యాల నడుమ ఆలయం మహద్వారం వద్దకు టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయఅర్చకులు స్వాగతం పలికి ఆలయంలోపలకు తీసుకెళ్ళారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన స్వామి అనంతరం శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సాంకేతిక పద్ధతిలో నాణ్యమైన అన్నప్రసాదాలు

### - ఆకస్మిక తనిఖీల్లో టిటిడి ఇఒ శ్యామలరావు


**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** గోవింద నామంతో తమ మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వస్తున్న భక్తులకు శాస్త్ర సాంకేతిక పద్దతిలో నాణ్యమైన అన్నప్రసాదాలు తయారీ చేసి అందిస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు సంతృప్తి వ్యక్తంచేశారు. ఇందుకోసం అన్నప్రసాదం భవనంలో 10,15ఏళ్ళ క్రిందటి తయారీ యంత్రాలను మార్చి కొత్తయంత్రాలను ఏర్పాటు చేయడం, పెరిగిన భక్తుల సంఖ్యకు అనుగుణంగా మార్పులు చేయడంతో కొంతవరకు అన్నప్రసాదాల నాణ్యత పెరిగిందని అన్నారు. టిటిడి ఇఒగా గతనెల 14వతేదీ బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు సామాన్యభక్తులు దర్శనానికి వచ్చే అదనపు క్యూలైన్లు, అన్నప్రసాదంపై ఆయన తొలిప్రాధాన్యతగా దృష్టి పెట్టారు. కేవలం 25రోజుల వ్యవధిలోనే తిరుమలలో ఏళ్ళతరబడి నడుపుతున్న ఉచిత అన్నప్రసాదాల నాణ్యతను మరింత పెంచి భక్తులకు సంతోషం కలిగించడంతో ఆయన ఒకింత ఆనందం వ్యక్తం చేశారు. అన్నప్రసాదం భవనాన్ని, తయారీ వంటశాలను, అన్నప్రసాదాలను బుధవారం మధ్యాహ్నం ఇఒ ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రితో కలసి చేపట్టిన తనిఖీల్లో అన్నప్రసాదాలను స్వయంగా రుచి చూశారు. స్వీకరించి పెరిగిన నాణ్యతతో కొంత సంతోషం చెందారు. అన్నప్రసాద భవనంలో అధునాతనమైన శాస్త్ర సాంకేతిక పద్దతిలో కూరగాయలు, ముడిసరుకుల నిల్వ, పారిశుధ్యం ,ఆహారపదార్థాల తనిఖీకి నిపుణులైన అధికారులను నియమించడం, పెరిగిన భక్తుల సంఖ్యకు అనుగుణంగా మార్పులు చేయవలసిన అవసరం ఉందని గుర్తించారు. అన్నప్రసాద విభాగంలో పనిచేస్తున్న సిబ్బందిని పెంచనున్నట్లు ఇఒ తెలిపారు. మరింత నాణ్యత పెంచేందుకు దేశంలోని ప్రముఖ చెఫ్‌లు, క్యాటరింగ్ నిపుణులతో ఏర్పాటుచేసిన కమిటీ నివేదిక సమర్పించడం, తగ్గట్లు టిటిడి ఉద్యోగులు కూడా చాలా బాగా సేవలందిస్తున్నారని ఇఒ అభినందించారు. టిటిడి తిరుమల అన్నప్రసాద ట్రస్ట్‌కు 1,800 కోట్ల రూపాయులు వరకునిధులు విరాళాల రూపంలో ఉన్నాయి. ఈ విరాళాల డిపాజిట్‌ల పై వచ్చే వడ్డీతోనే నిత్యం తిరుమలలో లక్షమందికిపైగా భక్తులకు నాణ్యతగా అన్నప్రసాదం వడ్డిస్తున్నారు.



## టిక్కెట్ ధరలతో ప్రేక్షకులను సినిమాకు తీసుకురావడమే పెద్ద సవాల్

### సామాజిక బాధ్యతతో పనిచేయాలి:సినీనిర్మాత సురేష్‌బాబు

**తిరు మల, జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** సినిమా టిక్కెట్ ధర పెంపుపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, సినీనటుడు పవన్‌కల్యాణ్ సానుకూలంగా స్పందించారని, టిక్కెట్ల ధరకంటే ప్రేక్షకులను సినిమాకు తీసుకురావడమే మా ముందున్న పెద్ద సవాల్ అని సినీనిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు అన్నారు. సామిజిక బాధ్యతతో తీసే శంకర్ చిత్రాల తరహాలోనే ప్రతి ఒక్కరూ సమాజం కోసం బాధ్యతగా పనిచేయాలని ఆయన హితవు పలికారు. శంకర్ దర్శకత్వం వహించిన భారతీయుడు 2 చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నామన్నారు. ఈ చిత్రం సమాజంలో మంచిచెడులు తెలిపేలా ఉంటుందన్నారు. బుధవారం ఉదయం అనుచరులతో కలసి తిరుమలకు చేరుకున్న సురేష్‌బాబు ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



11-7Pg6exHMNWJQE.qxd:11-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1



# దేవాదాయ మంత్రి ప్రకటనతో టిటిడి బోర్డుపై చిగురిస్తున్న ఆశలు

**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** వీలైనంత త్వరగా రాష్ట్రంలోని అన్ని ప్రముఖ ఆలయాల ధర్మకర్తలమండళ్ళ ఏర్పాటు, సభ్యుల నియామకం చేపడతామని రాష్ట్రదేవాదాయశాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డి ప్రకటనతో టిటిడి బోర్డుపై ఆశావహుల్లో మళ్ళీ ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పటివరకు ఒకరిద్దరు టిటిడి బోర్డులో ఛైర్మన్ పదవిని కాంక్షిస్తూ తమవంతు ప్రయత్నాలు చేస్తున్న నాయకులు కూడా ముఖ్యమంత్రి బిజీ కార్యక్రమాలతో స్తబ్దుగా ఉంటున్నారు. తాజాగా బుధవారం మంత్రి ఆనం విజయవాడలో ఆలయాల ధర్మకర్తలమండళ్ళు ఏర్పాటుపై కీలక ప్రకటనతో ఆశావహులు తమతమ పేర్లు ప్రకటించేలా పోటీపడుతున్నారు. ఇప్పటికే పలువురు ప్రముఖ నేతలు, టిడిపిలో సీనియర్ నేతలు, మంత్రి పదవులు దక్కని ఎంపిలు, ఎమ్మెల్యేలు టిటిడి బోర్డులో పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ దఫా రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమిప్రభుత్వం ఏర్పాటుతో ఆశావహులు మూడు పార్టీల వాళ్ళు ఉండటం విశేషం. ఈ నేపధ్యంలో ఎంతో కీలకమైన, ప్రాధాన్యత ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానమ్ ధర్మకర్తలమండలి ఛైర్మన్ పదవి కోసం అటు టిడిపి ఎంపిలు, ఎమ్మెల్యేలతో బాటు జనసేన పార్టీకి చెందిన ఇద్దరు ప్రముఖులు పోటీలో ఉన్నారనేది ప్రచారం సాగుతోంది.

## - చైర్మన్ పదవి దక్కించుకునేదెవరో?

దేశంలోనే గాక విదేశాల్లోని రాజ్యాంగ పదవుల్లో ఉన్న ప్రముఖులతో సమాన హోదా కలిగిన టిటిడి ఛైర్మన్ పదవి కోసం ఇప్పటికే ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణమ రాజు, మురళీమోహన్, రాఘవేంద్రరావు, అశ్వనీదత్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సోదరుడు నాగబాబు ఇలా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో భక్తులతో మమేక మవ్వడం, అందరినీ కలుపుకుని పనిచేసే సామర్థ్యం,భక్తివిశ్వాసాలు కలిగి ఉన్నట్లు పార్టీలో చర్చసాగుతున్న ఉండి ఎమ్మెల్యే పేరు తొలిప్రాధాన్యతలో పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్టీ మారి వచ్చిన వారికి ఎంతవరకు ప్రాధాన్యత ఇస్తారనేది కూడా ప్రశ్నార్థకంగామారింది. మరీ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు మదిలో ఎవరికి స్థానం ఉందనేది మాత్రం అంచనా వేయలేకపోతున్నారు. ఈ దఫా టిటిడి బోర్డును పూర్తిగా ఆధ్యాత్మిక,సేవాభావం కలిగిన వ్యక్తులకే కట్టబెట్టి, పూర్తిగా స్వామివారి ఖ్యాతిని ఆధ్యాత్మిక, ధార్మిక రీతిలో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ఉన్నారు. ఇదే స్ఫూర్తితో చంద్రబాబునాయుడు కూడా టిటిడి బోర్డులో రాజకీయనేతలకు గాకుండా పూర్తిగా సేవాభావం, ఆధ్యాత్మిక చింతన కలిగిన వారికే ఇవ్వాలనేది ఆలోచన. బోర్డులో సభ్యులుగా 17మంది వరకు అదృష్టం ఎవరిని వరిస్తుందోననేది అందరిలోనూ ఉత్కంఠగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక తోబాటు మహారాష్ట్ర,ఢిల్లీకి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలకు అవకాశం ఉంటుంది.

# హాజ్‌యాత్రికులకు గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం

**విజయవాడ, జులై 10, ప్రభాతవార్త :** హాజ్‌యాత్రను పూర్తిచేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన హాజ్‌యాత్రీకులకు గన్నవరం విమానాశ్రయంలో ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు యాత్రీకుల కుటుంబసభ్యులు ఘనస్వాగతం పలికారు. హాజ్‌యాత్రకు వెళ్ళిన ముస్లింసోదరులు తిరుగు ప్రయాణంలో బుధవారం విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. వీరికి రాష్ట్రమైనార్టీశాఖా మంత్రి ఎన్.యం.డి ఫరూక్, గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తదితరులు అధికారులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ హాజ్‌యాత్రీకులకు రాష్ట్రప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. వీరికి కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటుచేయటంతో వీరంతా హాజ్‌యాత్రను దిగ్విజయంగా పూర్తిచేసుకుని తిరిగి వచ్చారని చెప్పారు. వీరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా హాజ్‌యాత్రీకులు మాట్లాడుతూ హాజ్‌యాత్రకు సహకరించిన రాష్ట్రప్రభుత్వం, మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి హర్షవర్ధన్, హాజ్‌కమీటీ సిఈఓ అబ్దుల్ ఖాదర్, టిడిపి మైనార్టీసెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్, రాష్ట్రప్రధానకార్యదర్శి యండి.ఫతుల్లా, ముస్లీం మతపెద్దలు మౌలానా హుస్సేన్, ముఫ్తీ ఫారూఖ్, టిడిపి రాష్ట్రకార్యదర్శి రఫి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లకు త్వరలోనే డైట్ ఛార్జీలు చెల్లిస్తాం

## - రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత



మాట్లాడుతున్న మంత్రి సవిత, ఎంపి అబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం , జులై 10 ప్రభాతవార్త బ్యూరో** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన దిశా నిర్దేశంతో రాష్ట్ర, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర బిసి సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత అండ్ జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో అనంతపురం ఎంపి అభికా లక్ష్మి నారాయణ, అనంతపురం, శింగనమల, మడకశిర ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, ఎంఎస్.రాజులతో కలిసి మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాకు రావడం చాలా గర్వంగా ఉందని, నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితేనే సరైన బాటలో నడపగలరనే నమ్మకంతో ఎన్డీయే ప్రభుత్వానికి రాష్ట్రంలో సంపూర్ణ మెజార్టీ ఇవ్వడం, అదే విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇద్దరు ఎంపిలను, 14 మంది ఎమ్మెల్యేలను ఎన్నికల్లో గెలిపించడంపట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది అంటే అది తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలోనే జరిగిందని, గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో అయితే మాకు ఓటేశారో అదే నమ్మకాన్ని ఎన్డీయే కూటమి నిలబెట్టుకుంటుందని, చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అభివృద్ధి కనిపిస్తోందని, ఒకపక్క పోలవరం పనులు, మరోపక్క అమరావతి పనులు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల పరిధిలో అభివృద్ధి పనులు మొదలుపెట్టారన్నారు. గత ప్రభుత్వంలో బాధ్యత లేకపోవడంతోనే రాష్ట్రంలో ఈ పరిస్థితి వచ్చిందని, తమప్రభుత్వంలో అభివృద్ధి బాటలో వెళ్తున్నామన్నారు. 2014-2019కాలంలోనే బిసి రెసిడెన్షియల్ హాస్టల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, గత ఐదేళ్ల కాలంలో కేవలం రెండు స్కూల్స్ మాత్రమే తీసుకువచ్చారన్నారు. ఈ రెసిడెన్సియల్ స్కూల్స్‌లో అడ్మిషన్ల సంఖ్యను వచ్చే ఏడాదినుంచి పెంచుతామన్నారు. అదేవిధంగా బిసి హాస్టల్స్‌కు గత తొమ్మిది నెలలుగా డైట్‌బిల్లులు పెండింగ్ ఉన్నాయన్న విషయం నాదృష్టికి వచ్చింది వాటిని తొందరగా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటాము.

# ప్రజలు ఛీకొట్టినా హత్యా రాజకీయాలను వీడని వైఎస్సార్సీ

## -రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసయాదవ్



**అమరావతి, జులై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం మెచ్చిరిలో టిడిపి కార్యకర్త గొల్ల ఆదెప్ప హత్య బాధాకరమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్ పేర్కొన్నారు. కర్ణాటక వెళ్లి తిరిగివస్తున్న ఆదెప్పును అడ్డుకున్న వైసిపి కార్యకర్తలు అతనిపై కత్తులతో దాడిచేసి నరికి చంపారన్నారు. యధా లీడర్ తధా క్యాడర్ అన్నట్టు జగన్‌రెడ్డి బాటలోనే వైకాపా మూకలు పయనిస్తున్నారని అన్నారు. అరాచకపాలనను భరించలేక ప్రజలు ఛీకొట్టినా జగన్‌రెడ్డి మరణశాసనం రాస్తూనే ఉన్నారన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు 9 మంది టిడిపి కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నారని అన్నారు. గ్రామంలో ఆయన అర్చకత్వం విషయంలో ఆదెప్పుతో గొడవ పడిన వైకాపాకార్యకర్తలు అతనిపై కక్ష పెట్టుకుని, హతమార్చారన్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# దుర్గమ్మ హుండీ లెక్కింపుల్లో రు.3కోట్ల 36లక్షలు



సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ దంపతులకు దుర్గమ్మవారిచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జులై 10, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారాసమర్పించుకున్న కానుకలను బుధవారం లెక్కించగా రు.3,36, 59,796లు నగదు లభించినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. మహామండపంలోజరిగిన లెక్కింపుల్లో ఆయన పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భక్తులు సమర్పించుకున్న కానుకల వివరాలుతెలిపారు. బంగారం 436గ్రాములు, వెండి 6కెజిల 060 గ్రాములు, విదేశీకరెన్సి 1300 యుఎస్ఎ డాలర్స్, యుకె 85పౌండ్లు, ఆస్ట్రేలియా 7 డాలర్లు, ఒమన్ 2.5 రియాల్స్, కెనెడా 80 డాలర్లు, యుఎఇ 295 దిర్హమ్స్, కువైట్ 6.25 దినార్, ఖతార్ 8 రియాల్స్, సింగపూర్ 12 డార్లు, సౌదీ 100 రియాల్స్, యూరప్ 10 యూరోలు, మలేషియా 118 రింగట్స్, న్యూజిలాండ్ 70 డాలర్లు, థాయిలండ్ 80 భట్స్, బెహ్రాయిన్ 15.5 దినార్స్ లను, అలాగే ఆన్‌లైన్ ద్వారా రు.1,91,787లను భక్తులు కానుకలుగా దుర్గమ్మకు



మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న ఇఓ

సమర్పించుకున్నారని వివరించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, శ్రీ అమ్మవారి సేవాదారులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, దేవదాయ శాఖాధికారులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మను దర్శించుకున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ దంపతులు: దుర్గమ్మను బుధవారం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, కాళేశ్వరం ప్రాజెక్టు ఎంక్వయిరి ఛైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేశారు. తదుపరి వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మను బుధవారం ఎంపి బాలశౌరి, బిపిసిఎల్ సిఎండి కృష్ణకుమార్‌లు, రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేశారు. తదుపరి వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు బుధవారం 350మందికి పైగా బృంద సభ్యులు దుర్గమ్మకు ఆషాడం సారెను అందించారు. వారు ఊరేగింపుగా దుర్గమ్మ ఆలయానికి చేరుకోగా ఆలయాధికారులు , పండితులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం కల్పించారు. అనంతరం 6వ అంతస్తులో వున్న శ్రీ అమ్మవారికి పవిత్ర సారెను అందించగా అక్కడ అర్చకస్వాములు శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసాదవిభాగం వారికి వేదాశీర్వచనాలు అందించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఇఒ కెఎస్ రామా రావు బుధవారం సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించారు.

# ఉచిత ఇసుక పంపిణీపై వైఎస్సార్సీ నీలిమీడియా దుష్ప్రచారం :కాలువ శ్రీనివాసులు

**అమరావతి, జులై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** అబద్ధాలు అసత్యాన్ని నమ్ముకున్న వైకాపా కచ్చితంగా గత చరిత్రగా మిగిలిపోతుందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. వైకాపా ప్రభుత్వం చేయలేని పనిని తమ పార్టీ అధినేత చంద్రబాబు చేశారన్న కడుపుమంటతో నీలిమీడియాతో విషప్రచారం చేయిస్తూ. ఉచిత ఇసుక పంపిణీపై తప్పుడు రాతలు రాయిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుదేలైన నిర్మాణ రంగానికి పునర్జీవం కల్పించటానికి, లక్షలమంది కార్మికుల ఉపాధిని తిరిగి పొందేందుకు చంద్రబాబు ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వం గుర్తించిన స్టాక్ యార్డుల్లో ఉన్న ఇసుకను ఉచితంగా తీసుకోవటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు.



వైకాపా చేయలేని పనిని చంద్రబాబు చేశారన్న అసూయ వైకాపా నేతల్లో నిండిందన్నారు. ఉచిత ఇసుకపై నీలిమీడియాతో వైకాపా దుష్ప్రచారం చేస్తోందన్నారు. గడచిన ఐదేళ్లలో వైకాపా నేతలు సహజవనరులను దోచుకున్నారని అన్నారు. అధికారికంగా రూ.475 పెట్టి ప్రభుత్వానికి రూ.375 వసూలు చేశారన్నారు. అనధికారికంగా అంతకు రెండింతల ధరలకు విక్రయించి దండుకున్నారని అన్నారు. ఇపుడు ఎక్కడైనా ఉచితంగా ఇసుక అందుబాటులో ఉందన్నారు. లోడింగ్, రవాణా చార్జీలను మాత్రమే వసూలు చేస్తూ , ప్రజలకు ఇసుకను అందిస్తుంటే, వైకాపా నేతలకు కడుపుమంట ఎందుకు? అని నిలదీశారు. లక్షల మందికి మేలు జరుగుతుంటే, వైకాపా నేతలకు ఎందుకు అసూయ? అని ప్రశ్నించారు.

ఎందుకు విషం కక్కుతున్నారు? కొడాలి నాని వెళ్లి పరిశీలించారు. అంతా సక్రమంగానే ఉందని మౌనంగా వచ్చారన్నారు.

ఉచిత ఇసుకతో దాదాపు 125 విభాగల వారు బతికేందుకు చంద్రబాబు అవకాశం కల్పిస్తే వైకాపా, నీలిమీడియా విషప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెలలోనే ఒక్కొక్క హామీని అమలు చేస్తూ.. ప్రజల్లోకి వెళ్తుంటే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.



# పంట పొలాల్లోకి దూసుకువెళ్లిన స్కూల్ బస్సు

## - తప్పిన ప్రమాదం - చిన్నారులను కాపాడిన గ్రామస్తులు

**వి.కోట,జులై 10,ప్రభాతవార్త:** పంట పొలాల్లోకి ఓ ప్రైవేటు పాఠశాల బస్సు దూసుకు వెళ్లిన సంఘటన చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు... వి.కోట పట్టణంలోని నారాయణ విద్యాసంస్థకు చెందిన బస్సు సుమారు 30 మంది చిన్నారులతో పాఠశాల నుండి పత్రపల్లె,గోవింద నగర్,నక్కపల్లె మీదుగా వెళ్లే క్రమంలో నక్కపల్లె సమీపంలో ముందువెళుతున్న బస్సును అధిగమించే క్రమంలో సమీపంలోని పంటపొలాల్లోకి దూసుకువెళ్లింది.దీంతో చిన్నారులు కేకలు వేయడంతో సమీపంలోని ప్రజలు అక్కడికి చేరుకుని పంటపొలాల్లో బోల్తాపడే క్రమంలో ఉన్న పాఠశాల బస్సును కర్రల సహాయంతో అదుపుచేసి పిల్లలను సురక్షితంగా బస్సు నుండి బయటకు తరలించారు.క్షణం ఆలస్యం చేసి ఉంటే బస్సు బోల్తాపడి ఉండడం జరిగి ఉండేదని,డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని చిన్నపిల్లలను సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు తీసుకువెళ్లే బాధ్యత పాఠశాల నిర్వాహకులతో పాటు బస్సు డ్రైవర్లపై సైతం ఉందని ఆ విషయం గుర్తుపెట్టుకుని వాహనాలు నడపాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఏదేమైనప్పటికి ఈ ప్రమాదానికి గల కారణం డ్రైవర్ నిర్లక్ష్యమా లేక వాహనంలో తలెత్తిన సమస్యల అన్న అంశాలను అధికారులు గుర్తించాల్సి ఉంది.

చిన్నపాటి నిర్లక్ష్యం బంగారు భవిష్యత్తు ఉన్న చిన్నారుల జీవితాలతో చలగాటంగా మారకుండా సమందిత అధికారులు,కళాశాల యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పుల్లేటి కాలువపై వంతెన నిర్మాణం సమస్య పరిష్కారానికి కృషి: ఎంపి బాలశౌరి



బుధవారం ఎంపి బాలశౌరిని కలిసిన సూరపనేని తదితరులు

**అమరావతి, జులై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** యలవర్రు శివారు కండ్రిక గ్రామం కురుమద్దాలి మధ్య పుల్లేటి కాలువపై వంతెన నిర్మాణం దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను త్వరలో పరిష్కరించి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపి వల్లభనేని బాలశౌరి తెలిపారు. మచిలీపట్నం టిడిపి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు సూరపనేని వెంకట సత్యనారాయణ బుధవారం కరెన్సీ నగర్‌లో మచిలీపట్నం ఎంపి బాలశౌరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎన్నో ఏళ్లుగా వంతెన నిర్మాణం రెండు మండలాలైన పెదపారుపూడి, పామర్రు మండలాల ప్రజల కోరికని తెలిపారు. ఈ వంతెన నిర్మాణంతో చుట్టుపక్కల 15 గ్రామాలకు సంబంధం ఏర్పడుతుందని ఎంపికి వివరించారు. అంతేకాకుండా పామర్రు నియోజకవర్గం పరిధిలో ఏడు వంతెలనపై దృష్టి సారించిన్నట్టు ఎంపి బాలశౌరి తెలిపారు.పుల్లేటి కాలువపై ఎంపి బాలశౌరి దృష్టిసారించి సిఎస్ఆర్ నిధుల్లోగానీ, నాబార్డు నిధుల నుంచి గానీ నిధులు విడుదల చేయించేవిధంగా కృషిచేస్తామని ఎంపి తెలిపారు.

# పాత ముద్దాయి ప్రభుతేజ యాక్షన్ డ్రామా

## - టూటౌన్ సిఐ నాయక్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 10, ప్రభాతవార్త :** పాత కేసులలో ముద్దాయి ప్రభు తేజ వంటి మీద రక్తపు మరకలతో కోర్టు ఆవరణలో యాక్షన్ డ్రామా చేశారని రెండవ పట్టణ పోలీస్ సర్కిల్ ఆఫీసర్ నాయక్ అన్నారు. బుధవారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఉదయం సుమారు 11.45 గంటలకు కాకినాడ రేచర్లపేటకు చెందిన కుంచే ప్రభు తేజ అనే సుమారు 25 సంవత్సరాల వ్యక్తి కాకినాడ కోర్టు ఆవరణలోకి తీవ్ర రక్తపు గాయాలతో వెళ్ళి తన విరోధులైన ఇంటి చుట్టుప్రక్కల వారు తన ఇంటి దగ్గర చాకుతో దాడి చేశారని తీవ్రంగా గాయపరిచారని పోలీస్ స్టేషన్‌కు వెళితే న్యాయం జరగదని కోర్టుకు వచ్చానని చెప్పగా అక్కడ ఉన్న కొంతమంది వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారన్నారు.ఈ సంఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టగా కుంచే ప్రభుతేజను ఎవరు గాయపర్చలేదని, అతను చెప్పే ప్రదేశంలో ఈ రోజు అసలు ఎలాంటి గొడవ జరగలేదని తేలిందని మీడియాకు తెలిపారు. ఈ వ్యక్తి గతంలో 2021లో ఇలాగే తనకు తాను గాయాలు చేసుకుని వాటిని తీవ్ర రక్తపు గాయాలుగా హల్చల్ చేసి హాస్పిటల్‌లో జాయిన్ అవ్వగా సదరు కేసు క్రైం నెంబరు 184/2021 యు/ఎస్ 448, 324 ఆర్/డబ్ల్యు 34 ఐపిసిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం సదరు కేసు ఫాల్స్ కేసుగా రిఫర్ చేయడం జరిగిందన్నారు. తన పూరిపాకను తానే కాల్చుకుని కేసు పెట్టగా క్రైం నెంబరు 374/2021 యు/ఎస్ 436 ఐపిసిగా కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయగా ఏవిధమైన ఆధారాలు లేనందున సదరు కేసు యాక్షన్ డ్రాప్ చేయడం జరిగిందన్నారు. గతంలో కలెక్టరేట్ ముందు కిరోసిన్ పోసుకుని సూసైడ్ అటెంప్ట్ చేయగా 3 టౌన్ పోలీసులు క్రైం నెంబరు 98/2021 యు/ఎస్ 309 ఐపిసిగా కేసు నమోదు చేశామన్నారు. బుధవారం ప్రభుతేజ ముద్దాయిగా ఉన్న 375/2021 యు/ఎస్ 354, 323, 324, 506 ఐపిసి కేసులో

కోర్టుకు విచారణ వాయదాకు హాజరు కావాల్సి ఉండగా ప్రాథమిక విచారణలో కుంచే ప్రభుతేజ చెబుతున్న దాడి సంఘటన జరగలేదని తేలింది. ఇతనికి గాయాలు ఎలా అయ్యాయి అనేది పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో గాయపడిన కార్మికుడు బాణావత్ స్వామి

## - విషమ పరిస్థితిలో ఇంకా ముగ్గురు కార్మికులు

## -మృతుని కుటుంబానికి ఫ్యాక్టరీ ద్వారా రూ.50 లక్షల పరిహారం అందజేత



మృతుడి కుటుంబానికి ఫ్యాక్టరీ వారు అందించిన నష్టపరిహార చెక్కును అందజేస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.

**జగ్గయ్యపేట, జులై 10, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలోగల ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఈనెల 7వ తేదీన జరిగిన బాయిలర్ ప్రేలుడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బూదవాడ కార్మికుడు బాణావత్ స్వామి (30) మంగళవారం రాత్రి మృతి చెందాడు. ప్రమాదం జరిగిన రోజునే కార్మికుడు ఆవుల వెంకటేష్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిలో ఇంకా ముగ్గురు విజయవాడలో చికిత్స పొందుతున్నారు. బుధవారం బూదవాడ గ్రామంలో మృతి స్వామి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడి కుటుంబానికి ఫ్యాక్టరీ వారు అందించిన రూ.50 లక్షల నష్టపరిహార చెక్కును, ఉద్యోగ హామీ పత్రాలను జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), రాష్ట్ర ఎస్‌టి కమిషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వడిత్యా శంకర్‌నాయక్, నందిగామ ఆర్‌డిఓ అందజేశారు. మృతునికి భార్య, 1వ, 2వ తరగతులు చదువుతున్న ఇరువురు కుమారులు ఉన్నారు. స్వామి మరణంతో కుటుంబ సభ్యులతోపాటు గ్రామ ప్రజల్లో విషాదం నెలకుంది. ఆల్ట్రాటెక్ ప్రమాద బాధితులను ఆదుకుంటామని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వడిత్యా శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం బూదవాడ విచ్చేసిన శంకర్‌నాయక్ మృతుడు స్వామి భౌతికశరీరంపై పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం, ఎస్‌టి కమిషన్, అధికార యంత్రాంగం, గిరిజన పెద్దలు అంతా సంఘటితంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఘోర ప్రమాదానికి కారణమైన ఆల్ట్రాటెక్ యాజమాన్యంపై హత్యాయత్నం కేసు నమోదు చెయ్యాలని సిఐటియు నాయకులు డిమాండ్‌చేశారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారుల పాత్ర కీలకం

## - ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌యాదవ్




రివ్యూ మీటింగ్‌లో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**రూరల్, జులై 10 ప్రభాతవార్త** నియోజకవర్గంలోని ప్రజాసమస్యలు పరిష్కరించడంలో అధికారులపాత్ర కీలకంగా ఉంటుందని ఆరోగ్యశాఖ మంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ విభాగాల అధికారుల ద్వారా ప్రగతి, మండలాల సమస్యలను, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఏం జరిగిందో నాకు అనవసరమని, ప్రస్తుతం నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల యొక్క సహాయ సహకారాలు నాకు అవసరము ఉన్నాయని, మీ సమస్యలు ఏమీ ఉన్నా తప్పక పరిష్కరించే దిశలో పాటుపడతారని వారు హామీ ఇచ్చారు. గత హయాంలో నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ విభాగాలలో జరిగిన అవకతవకలుపై పరిశీలన ఉంటుందని తెలిపారు.

# రూ.40 లక్షల విలువైన గంజాయి పట్టివేత

## చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా

**చింతూరుమ్రోతుగూడెం జూన్ 10 ప్రభాతవార్త** అక్రమంగా రవాణాచేస్తున్న రూ॥40లక్షల విలువైన 800కేజీల గంజాయి మోతుగూడెం పోలీసులకు పట్టుబడింది.గంజాయిని తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసిన పోలీసులు నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.ఈ గంజాయి అక్రమ రవాణాతో సంబంధం ఉన్న మరో ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉంది.దీనికి సంబంధించి చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా బుధవారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నట్టు వచ్చిన పక్కాసమాచారంతో మోతుగూడెం పోలీసులు వాహనాల తనిఖిని చేపట్టారని,ఈ తనిఖిలో యంపి 07,జిఎ 2136 నెంబరుగల ఐసర్ వాహనంలో 22 బ్యాగుల్లో తరలిస్తున్న 550కేజీల గంజాయిని పట్టుకోవటం జరిగిందని,దీని విలువ సుమారు రూ॥27,50000(ఇరవైఏడులక్షల యాభైవేలు) ఉంటుందని,వాహనంతో పాటు గంజాయిని తరలిస్తున్న మద్యప్రదేశ్‌కు చెందిన అమిత్‌గిరి,శివ్‌దయాల్‌ధోర్,అలోక్‌గౌతం అనే ముగ్గురి అరెస్టు చేయగా ఈ గంజాయి అక్రమ రవాణాతో సంబంధం ఉన్న రంజిత్‌మావి, గురుదేశ్‌గోస్వామి,సంజీవ్ అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉందని,మరో హోండా అమేజ్ వాహనం పట్టుపడ్డారు.

# కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయండి

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు

**విజయవాడ, జులై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ కాలుష్య మండలి అధికారులకు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలకు వెళ్లి తమ సమస్యలు తెలియజేసేందుకు ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రతిరోజు 2 గంటలపాటు నిర్దేశిత సమయాన్ని ప్రకటించాలని ఆదేశాలు ఇచ్చారు. బుధవారం తన నివాసంలో డిప్యూటీ సిఎం కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమావేశమయ్యారు. మండలి ప్రధాన కార్యాలయంతోపాటు రీజనల్, జోనల్‌కార్యాలయాల్లోనూ ప్రజలు తమ సమస్యలు తెలియజేసేందుకు సమయం కేటాయించాలన్నారు. మండలి వెబ్‌సైట్‌లో రాష్ట్రంలో వాయు, జల, శబ్ద కాలుష్యాల వివరాలపై ప్రజలకు అవగాహన కల్గించే విధంగా పొందుపరచాలని స్పష్టం చేశారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల మధ్య ఫిర్యాదుల స్వీకరణ, సమస్యలు తెలుసుకునేందుకు

సమయం నిర్దేశిసానతమని మండలి సభ్య కార్యదర్శి బి.శ్రీధర్ తెలిపారు.

ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎన్‌విభాస్కరరావు, కె.శ్రీరామమర్తి, పి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రియా ఛాన్సలర్‌తో ప్రధాని మోడీ భేటీ



## గత 4 దశాబ్దాల్లో భారత్ ప్రధాని ఆస్ట్రియాకు ఇదే తొలిసారి

**వియన్నా,జులై 10:** ప్రధాని మోడీ ఆస్ట్రియా పర్యటన ప్రారంభమైంది. ఆయనకు ఆ దేశ ఛాన్సలర్ ప్రత్యేక ఆతిథ్యంఇచ్చారు. ఆస్ట్రియాతో సంబంధాలను బలోపేతం చేసుకొనే దిశగా భారత్ మరో అడుగు ముందుకేసింది. ప్రధాని మోడీ నేడు ఆస్ట్రియాకు వెళ్లారు. ఆ దేశ ఛాన్సలర్ కార్ల్ నెహమ్మెర్‌తో భేటీ అయ్యారు. 'అద్భుతమైన స్వాగతం ఏర్పాట్లు చేసినందుకు ఛాన్సలర్ కార్ల్ నెహమ్మెర్‌కు ధన్యవాదాలు. ఇరుదేశాలు కలిసి ప్రపంచం కోసం పనిచేస్తాయి' అని ప్రధాని మోడీ ఎక్స్‌లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి దిగిన చిత్రాలను షేర్ చేశారు. అంతకు ముందు ప్రధాని మోడీకి వియన్నా విమానాశ్రయంలో ఆస్ట్రియా విదేశాంగ మంత్రి అలెగ్జాండర్ స్కాలెన్ బర్గ్ స్వాగతం పలికారు. అనంతరం ప్రధానికి ఛాన్సలర్ కార్ల్ ఆతిథ్యం ఇచ్చారు. ఆస్ట్రియాతో భారత్‌కు దృఢమైన, విశ్వసనీయమైన బంధం ఉంది. ఆ దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్‌డర్ జరపబోతున్నానని' అని పర్యటలకుముందు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. మన భారతదేశ ప్రధాని ఒకరు ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే తొలిసారి.

1983లో చివరిసారిగా ఇందిరాగాంధీ ఆ దేశాన్ని సందర్శించారు. ఇందిరాగాంధీ తర్వాత సుదీర్ఘ కాలం తర్వాత ఆ దేశలో పర్యటించిన రెండో ప్రధానిగా ఇరు దేశాలు దౌత్యసంబంధాలు ఏర్పాటు చేసుకొని 75 ఏళ్లు పూర్తయినట్లు భారత విదేశాంగశాఖ ఎక్స్ ఖాతాలో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ, ఛాన్సలర్ కార్ల్ అక్కడి వ్యాపారవేత్తలతో కూడా భేటీ కానున్నారు. భారతీయ మూలాలున్న వ్యక్తులతో నేడు వియన్నాలో ప్రధాని భేటీ కానున్నారు. మరోవైపు మోడీ రష్యాలో పర్యటించిన సంగతి తెలిసిందే. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు మాస్కోలో మోడీ రెండు రోజులు పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా మోడీకి పుతిన్ అధికారిక నివాసంలో విందు ఇచ్చారు. రెండో రోజు ఇద్దరు నేతలు విస్తృత చర్చలు జరిపారు. రష్యా అధ్యక్షుడి ముందు ఉక్రెయిన్ యుద్ధంపై మోడీ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యా తన సైన్యంలో నియమించుకున్న భారతీయులను విముక్తి కల్పించేందుకు, వారిని వీలైనంత త్వరగా భారత్ పంపేందుకు అంగీకారం తెలిపింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జరిగిన భేటీలో ఈ అంశాన్ని భారత ప్రధాని మోడీ లేవనెత్తిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకున్నదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. రష్యాసైన్యంలో 35-50 మంది భారతీయులు పనిచేస్తుండొచ్చని విదేశాంగ శాఖ అంచనా వేసింది. ఇప్పటికే 10మంది తిరిగి భారత్‌కు వచ్చేశారని విదేశాంగ కార్యదర్శివినయ్ తెలిపారు.




## భారత్-చైనా సరిహద్దుల్లో 108 కిలోల బంగారం పట్టివేత!

**శ్రీనగర్(లడక్), జులై 10 :** భారత్ -చైనా సరిహద్దుల్లో ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసులు పెద్ద ఎత్తున బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. చొరబాటుదారుల నుంచి 108 కిలోల బంగారు కడ్డీలను పట్టుకున్నది. అయితే, సరిహద్దుల్లో ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని పట్టుకోవడం ఐటిబిపి చరిత్రలో ఇదే తొలిసారి. లడఖ్ సెక్టార్‌లో ఇద్దరు అనుమానితుల వ్యక్తుల నుంచి అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఐటిబిపి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. లడక్ ప్రాంతంల్లో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో సెరిగాప్లే ప్రాంతంలో ఇద్దరు అనుమానితులను గుర్తించినట్లు తెలిపారు. వారిని విచారించగా ఔషధ మొక్కలను సేకరిస్తున్నామని చెప్పినట్లు పేర్కొంది. ప్రస్తుతం సమయంలో చొరబాటు, స్మంగ్లింగ్‌కు ఎక్కువ అవకాశాలు ఉండగా వారి వద్ద తనిఖీలు చేయగా 108 బంగారం దొరికినట్లు తెలిపారు. అలాగే, ఓ బైనాక్యులర్, కొన్ని కత్తులు, చైనీస్ ఫుడ్, రెండు పోనీలు, మరో రెండు మొబైల్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని.. మరో అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఇద్దరు నిందితులను లడక్‌లోని హన్లీగ్రామానికి చెందిన టెన్జింగ్ టార్గే(40),చెరింగ్ చంబా(69) గుర్తించినట్లు పేర్కొన్నారు. లడఖ్, శ్రీనగర్ సెక్టార్‌లో ఐటిబిపి తనిఖీలు చేస్తుందని చెప్పారు. అనుమానిత వ్యక్తులను తప్పించు కునేందుకు యత్నించగా పెట్రోలింగ్ పార్టీ పట్టుకుందని తెలిపారు. లడక్ పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నామని అనుమానితు లను కస్టమ్స్ విభాగానికి అప్పగించనున్నట్లు అధికారులు వివరించారు.



## ఎన్ఐటిలో సీటు సాధించిన దినసరి కూలీ

**తిరుచిరాపల్లి, జులై 10:** ఏరోజుకారోజు కూలిపనులకు వెళ్తూ తాను కూడా అందరిలాగే పెద్దచదువులుచదవాలన్న ఆమె పట్టుదలకు అందరూ ఆశ్చర్యపోయారు. తల్లితండ్రులతో పాటు కూలిపనులకు వెళుతూనే తీరిక వేళల్లో కష్టపడి చదివింది. దేశంలోకెల్లా అత్యంత కఠినమైన ప్రవేశపరీక్షల్లో ఒకటైన జెఇఇలో ఆమె సత్తా చాటింది. ఏకంగా 73.8శాతం స్కోరు సాధించి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ జాతీయ టెక్నాలజీ సంస్థ (ఎన్ఐటి తిరుచ్చి)లో సీటు సాధించింది. తమిళనాడులోని తిరుచిరాపల్లికి చెందిన గిరిజన బాలిక రోహిణి విజయగాథ భావితరాలకు స్ఫూర్తినిచ్చేదిగా ఉంది. తాను ప్రభుత్వ గిరిజన పాఠశాలలో చదువుకున్నాని నా తల్లితండ్రులు దినసరి కూలీలని తాను కూడా కూలిపనులు చేసానని, ఓవైపు పనులకు వెళుతూనే మరోవైపు చదువుకున్నానని చెప్పింది. బాగా చదవడంతోనే సీటు వచ్చిందని, మా స్కూలు హెడ్‌మాస్టర్ టీచర్ల కృషివల్లేతాను పరీక్ష బాగా రాయగలిగానని అన్నారు. తనకు తిరుచ్చిలోని ఎన్ఐటిలో సీటు వచ్చిందని, తన కాలేజీ ఫీజునంతా ప్రభుత్వం భరించేందుకు ముందుకువచ్చిందని చెప్పిన రోహిణి ముఖ్యమంత్రి స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలిపింది.

## రికార్డుల్లో పేరు, లింగం మార్చుకున్న ఐఆర్ఎస్ అధికారి!

**చెన్నై, జులై10:** ఓ ఐఆర్ఎస్ అధికారి రికార్డుల్లో తన పేరు, లింగాన్ని మార్పు చేయించుకున్నారు. ఇలా ఓ అధికారి తన లింగాన్ని మార్చుకోవడం సివిల్ సర్వీసెస్ చరిత్రలో ఇదే మొదటిసారి. దేశచరిత్రలో మొదటిసారిగా ఓ ఐఆర్ఎస్ అధికారిణి ప్రభుత్వం అధికారిక రికార్డుల్లో తన లింగం, పేరును మార్పు చేయించుకున్నారు. పుట్టుకతో స్త్రీగా పరిగణించిన తనను ఇకపై పురుషుడిగా గుర్తించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖను అభ్యర్థించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. చైన్నైకు చెందిన ఐఆర్ఎస్ అధకారి ఎం. అనసూయ ప్రస్తుతం హైదరాబాద్‌లోని కస్టమ్స్ ఎక్సైజ్ అండ్ సర్వీస్ ట్యాక్సీ అప్పిలేట్ ట్రిబ్యునల్ చీఫ్ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె తన పేరును ఎం అనుకతిర్ సూర్యగా, లింగాన్ని స్త్రీకు బదులుగా పురుషుడిగా మార్చాలని మంత్రిత్వశాఖను కోరారు. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఉత్వర్వులు జారీ చేసింది. అందులో ఈ విధంగా పేర్కొంది 'ఇటీవల మాకు ఓ విన్నపం అందింది. 2013 బ్యాచ్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారిణి అనసూయ ప్రస్తుతం హైదరాబాద్ లోని చీఫ్ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమె తనకు సంబంధించిన అన్ని ప్రభుత్వ అధికారిక రికార్డుల్లో తన పేరును, లింగాన్ని మార్చాల్సిందిగా అభ్యర్థించారు. అన్ని అధికారిక రికార్డుల్లో మార్పులు చేసి ఇకపై ఆమెను పురుషుడిగా పరిగణిస్తున్నాం' అని వెల్లడించింది.

## ఒక్క యేడాదిలో 68 దేశాల్లోని వెయ్యి నగరాలపట్ల భారతీయుల ఆసక్తి

**న్యూఢిల్లీ, జులై 10:** ఒక సంవత్సర కాలంలో భారతీయులు 68 దేశాల్లోని1000కిపైగా నగరాల్లో పర్యటించారు. బైక్‌ట్యాక్సీ ప్లాట్‌ఫామ్ ఊబర్ నిర్వహించిన సర్వేలో ఎక్కువగా వేసవి కాలంలోనే భారతీయులు దేశవిదేశాల్లోని ప్రముఖ నగరాలను సందర్శించేందుకు మక్కువ చూపిస్తున్నట్లు సర్వేలో తేలింది. విదేశీ పర్యటనలు గత ఏడాదిలో ఎక్కువగామేనెలలోనే జరిగాయి. అదే 2002 జూన్‌నెలతో పోలిస్తే 2023 మేనెలలో ఎక్కువమంది భారతీయులు విదేశీ పర్యటనలు చేసినట్లు తెలుస్తోంది.

## ఆప్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యేలు

### పలువురు బిజెపిలో చేరిక



**న్యూఢిల్లీ, జులై 10:** ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దళితులను మోసం చేస్తున్నారని, వంచించారని బిజెపిలో చేరిన మాజీ బిఎస్‌పి నేతాప్ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ ఆనంద్ ఆరోపించారు. బుధవారం ఆయన ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్రసచ్‌దేవసమక్షంలో ఆయనతోపాటు ఆయన భార్యమాజీ ఆప్ ఎమ్మెల్యే వీణ కూడా భారతీయ జనతాపార్టీలోచేరారు. ఆయనతోపాటే ఎమ్మెల్యే కర్తార్‌సింగ్ తన్వర్, ఆప్ కౌన్సెలర్ ఉమేద్‌సింగ్ ఫోగట్, ఆప్ నేత రత్నేష్ గుప్తలు కూడా ఆప్‌కు రాజీనామాచేసి బిజెపిలో చేరారు. ఈకార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యదర్శి అరుణ్‌సింగ్‌కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ సిఎం కేజ్రీవాల్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన హయాంలో దళిత జాతికి చెప్పుకోగదిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఏవీ అమలుకాలేదన్నారు. ముఖ్యమంత్రివద్ద దళిత వర్గాలప్రయోజనాలపై ప్రస్తావించినాకూడా కేజ్రీవాల్ ఆసక్తి చూపించేవారు కాదని అన్నారు. దళిత సంక్షేమ నిధిలో భారీ కుంభకోణం జరిగిందని, అందువల్లనే తాను మంత్రిపదవికి రాజీనామాచేసానని అన్నారు. దళితుల మద్దతులో పంజాబ్, ఢిల్లీల్లో ప్రభుత్వాలు ఏర్పాటుచేసినా కేజ్రీవాల్ రాజ్యసభకు ఒక్క దళితుడిని కూడా పంపించలేదని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాలకు కృతజ్ఞతలు తెలుపుతూ తాను పార్టీలో చేరాలనుకుంటున్నట్లు చెప్పినవెంటనే ఆమోదించారని అన్నారు. ఇకపై మోడీ విజన్‌ను ఢిల్లీప్రజలకు చేరువచేసేందుకు శాయశక్తులా కృషిచేస్తానన్నారు.

పటేల్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అయిన రాజ్‌కుమార్ ఆనంద్ ఆప్‌కు ఏప్రిల్‌లోనే రాజీనామాచేసి గత మేనెలలో బిఎస్పీలో చేరారు. అలాగే ఛత్తార్‌పూర్ ఎమ్మెల్యే కర్తార్‌సింగ్ తన్వర్ బిజెపిలో చేరిన తర్వాత మాట్లాడుతూ కేజ్రీవాల్ అంతా నియంతృత్వ ధోరణితోనే వ్యవహరించారని అవినీతికి వ్యతిరేకంగాపోరాటంచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కుంభకోణంలో ఉన్నారని రుజువయిందని అన్నారు.

ఢిల్లీని నరకంగా మార్చారని ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కోల్పోయారని ఢిల్లీప్రజలను కేజ్రీవాల్‌మోసంచేసారని ఆరోపించారు. బిజెపిలో చేరిన తాను ఢిల్లీ అభివృద్ధి సంక్షేమంకోసం అంకితభావంతో పనిచేస్తానని ఛాతర్‌పూర్ ఎమ్మెల్యే స్పష్టంచేసారు.



## మోడీ పర్యటన ఓ 'గేమ్ ఛేంజర్' : రష్యా

**న్యూఢిల్లీ, జులై 10:** భారత ప్రధాని నరేంద్రమోడీ రెండు రోజుల మాస్కో పర్యటన, పుతిన్‌తో జరిగిన చర్చలు చరిత్రాత్మకమని రష్యా పేర్కొంది. ఈ పర్యటనను గేమ్ ఛేంజర్‌గా అభివర్ణించింది. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా రష్యా సైన్యంలో ఉన్న భారతీయులను వెనక్కి రప్పించడంతోపాటు పలు కీలకాంశాలపై పుతిన్, మోడీలు ప్రధానంగా దృష్టి సారించినట్లు భారత్‌లోని రష్యా రాయబార కార్యాలయం వెల్లడించింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా ఘర్షణ పూరిత భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో మాస్కోలో పర్యటించి, పుతిన్‌తో వార్షిక శిఖరాగ్ర చర్చలు జరపడం చరిత్రాత్మకమని, ఈ పరిణామం గేమ్ ఛేంజర్ అని భారత్‌లోని రష్యా దౌత్యవేత్త రోమన్ బాబుష్కిన్ పేర్కొన్నారు. మోడీ పర్యటనను యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా గమనించిందన్న ఆయన ఇరుదేశాల మధ్య వాణిజ్య విస్తరణ, స్థానిక కరెన్సీలో చెల్లింపులపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చలు జరిపారన్నారు. తమ సైన్యంలో పనిచేస్తున్న భారతీయులను వెనక్కి పంపించే అంశంపై ఇరు దేశాలు ఒకేలా ఆలోచిస్తున్నాయని అన్నారు. దీనికి త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నాకు, నాకుటుంబానికి బిభవ్‌నుంచి ప్రాణహాని

### ఢిల్లీ మహిళా కమిషన్ చైర్మన్ స్వాతిమలివాల్



**న్యూఢిల్లీ, జులై 10:** ముఖ్యమంత్రి కార్యాలయం లోనే తనపై దాడిచేసిన బిభవ్‌కుమార్‌నుంచి తనకు తన కుటుంబసభ్యులకు ప్రాణహాని ఉందని రాజ్యసభ ఎంపి ఢిల్లీ మహిళా కమిషన్ చైర్మన్ స్వాతి మలివాల్ కేసు విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టుకు తెలిపారు. తన స్నేహితుల కారులో వైద్యచికిత్సకోసం వెళుతుంటే ఆ కారువివరాలు కూడా వారికి తెలిసిపోతున్నాయని, నిత్యం తనను తన కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

తన పేరుపెట్టి దూషిస్తూ అసభ్యంగా వ్యవహరించడంతోపాటు తనపై దాడిచేసి కొట్టారని ఆమె ఆరోపించారు. తనకు, తన కుటుంబానికి కూడా ప్రాణహాని ఉందని, తనపై పాశవికంగా దాడిజరిగిందని ఆమె వాపోయారు. కమిషన్ చైర్మన్‌గా తాను ఎంతోమంది మహిళలకు న్యాయంచేసానని, ఇపుడు తాను స్వయంగా న్యాయంకోసం పోరాడాల్సి వస్తోందని ఆమె వాపోయారు. ఢిల్లీ హైకోర్టు బిభవ్‌కుమార్ బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వుచేసింది. ఈనెల 12వ తేదీ వెల్లడిస్తామని ప్రకటించింది. ఢిల్లీపోలీసులు కూడా హైకోర్టుకు బిభవ్‌పై నివేదిక ఇచ్చారు. ఆయన అత్యంత ప్రభావశీలుడైన వ్యక్తి అని ముఖ్యమంత్రి తర్వాత సీఎంగాపనిచేసారని జాయింట్ సెక్రటరీకి సమానమైన వేతనం అందుకున్నారని వివరించారు. అంతేకాకుండా ఆయన హోదాను డిస్మిస్‌చేసినా కూడా జీతం తీసుకున్నట్లు తెలిపారు.

సాక్షులను ప్రభావితంచేసే శక్తి బిభవ్‌కు ఉందని, ముఖ్యమంత్రి నివాసం, కార్యాలయంలో ఆయన శక్తివంతమైన అధికారిగా నిలిచారని అన్నారు. ఢిల్లీకోర్టు కూడా జులై ఆరవ తేదీ బిభవ్‌కుమార్ కస్టడీని ఈనెల 16వ తేదీవరకూ పొడిగించింది. ఆమ్ ఆద్మీపార్టీ రాజ్యసభ ఎంపి స్వాతి మలివాల్‌పై గత మేనెల 13వ తేదీ ముఖ్యమంత్రి నివాసంలోనే బిభవ్‌కుమార్ దాడిచేసినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసిన సంగతి తెలిసిందే.

## 17 మందిని కాల్చి చంపిన హంతకుడు

### 'బ్రెయిన్' ఇచ్చేందుకు అంగీకారం!

**వాషింగ్టన్, జులై 10:** అమెరికాలో ఓ పాఠశాలలో కాల్పులు జరిపి 17 మందిని పొట్టన పెట్టుకున్న ఓ దుర్మార్గుడు తన మెదడును దానం చేసేందుకు అంగీకరించాడు. ఎనిదేళ్ల క్రితం ఫ్లోరిడాలోని ఓ పాఠశాలలో చోటుచేసుకున్న భీకర కాల్పులు ఘటన అక్కడివారి కళ్లలో ఇంకా కదలాడుతూనే ఉంది. విద్యార్థులు, సిబ్బంది సహా మొత్తం 17 మంది చనిపోయిన ఈ కేసులో తాజాగా ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ దారుణఘటనకు పాల్పడిన నిందితుడు తన మెదడును దానం చేసేందుకు అంగీకరించడాడు. బాధితుల్లో ఒకరితో కుదుర్చుకున్న ఒప్పందంలోని విషయాలు ఇటీవల బయటకు వచ్చాయి. ఫ్లోరిడా పార్క్ ల్యాండ్‌లోని ఓ హైస్కూల్‌లో నికోలస్ క్రజ్ అనే యువకుడు ఏఆర్ -15 రైఫిల్‌తో కాల్పులకు తెగబడ్డాడు. ఫిబ్రవరి 14, 2018న జరిగిన ఘటనలో 13 మంది విద్యార్థులతో పాటు నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసులో నిందితుడు జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. అమెరికా చరిత్రలో అత్యంత ఘోరమైన దాడిగా నిలిచిన ఆ ఘటనలో ఆంథోనీ బోర్గెస్ అనే విద్యార్థి(15 ఏళ్లు) తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. నిందితుడు క్లాస్ రూమ్‌లోకి రాకుండా డోర్‌కు అడ్డుగా నిలిచిన బోర్గెస్‌పై ఐదుచోట్ల బుల్లెట్లు దుసుకెళ్లాయి. దీంతో పదికిపైగా సర్జరీలు చేయాల్సి వచ్చింది. అయితే, ఈ కేసులో న్యాయపోరాటం చేస్తున్నబోర్గెస్.. ఇటీవల ఓ అసాధారణ ప్రతిపాదన తీసుకువచ్చారు. నిందితుడి మెదడు కావాలని.. దానిపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తే, ఆ దుర్మార్గానికి పాల్పడటానికి దారితీసిన కారణాలను గుర్తించవచ్చని భావించాడు. తద్వారా భవిష్యత్తులో అటువంటి ఘటనలను నిరోధించవచ్చని అనుకున్న ఆయన నిందితుడి మెదడుకోసం న్యాయస్థానంలో పోరాడాడు. అందుకు నిందితడు అంగీకరించడంతో వారిద్దరి మధ్య సివిల్ ఒప్పందం జరిగినట్లు తెలిసింది. ఇందులో భాగంగా క్రజ్ పేరును సినిమాలు, పుస్తకాలతోపాటు ఇతర మీడియాలోనూ వాడుకునే హక్కులు సాధించాడు. వీటితోపాటు బోర్గెస్‌కు 4.3 లక్షల డాలర్లు ఇచ్చేలా అంగీకారం కుదిరింది.

గతంలో ఎన్నడూ ఇటువంటి సెటిల్‌మెంట్ చూడలదేని, నిజంగా ఇది ఊహించనిదని బాధితుల తరఫున న్యాయవాది స్కాట్ హెర్నోడోన్ పేర్కొన్నారు. మరోవైపు బాధిత కుటుంబాలకు 26 మిలియన్ డాలర్లను పాఠశాల యాజమాన్యం అందజేయగా, అందులో బోర్గెస్‌కు 1.25 మిలియన్ డాలర్లు లభించాయి. ఈ దుర్ఘటనను అడ్డుకోవడంలో విఫలమైనందుకు ఎఫ్‌బీఐ కూడా అతడికి కొంత పరిహారం ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ వ్యవహారినిన సంబందించి పలు కేసులు ఇంకా విచారణ దశలో ఉన్నాయి.

## పాలట్యాంకర్‌ను ఢీకొట్టిన డబుల్‌డెక్కర్ బస్

### 18 మందిమృతి, 19 మందికి తీవ్ర గాయాలు



**న్యూఢిల్లీ,జులై 10:** ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదేరోడ్డుపై వెళుతున్న మిల్క్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో 18 మంది స్పాట్‌లోనే చనిపోగా మరో 19 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నవ్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక మహిళ ఒక చిన్నారి కూడా చనిపోయినవారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. డబుల్ డెక్కర్ బస్సు బీహార్‌లోని సీతామర్హి నుంచి ఢిల్లీకి వెళుతోంది. లక్నో ఆగ్రా ఎక్స్‌ప్రెస్ వేపై అదేరోడ్డుపై వెళుతున్న పాల ట్యాంకర్‌ను వెనుకనుంచి ఢీకొట్టిందని ఫలితంగా భారీ ఎత్తున ప్రాణనష్టం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం తీవ్రస్థాయిలో ఉండటంతో బస్సులో నుంచి ప్రయాణీకులు ఒక్కసారిగా విసిరివేసినట్లు బస్సులోంచి బయటపడ్డారు. బుధవారం ఉదయం 5.15 గంటలకు మోతిహారినుంచి వెళుతున్న ఒక బస్సు మిల్క్ ట్యాంకర్‌ను ఢీకొట్టిందని, 18 మంది చనిపోగా 19 మంది తీవ్రంగా ఆయపడ్డారనిఉన్నవ్ జిల్లామేజిస్ట్రేట్ గౌరంగ్ రాఠి తెలిపారు. గాయాల పాలయిన వారిని ఆసుపత్రికి తరలించామని, అక్కడ వారికి చికిత్స జరుగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రమాదంపట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆసుపత్రుల్లో బాధితులకుమెరుగైన చికిత్స అందించేటట్లు చూడాలని కోరారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రమాద మృతులకు ఒక్కొక్కరికి రెండు లక్షలపరిహారం, గాయపడినవారికి 50 వేల రూపాయలు చొప్పున పరిహారం విడుదలచేసారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూడా ఈ ప్రమాదం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఈప్రమాదం అత్యంత విచారకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## కర్ణాటక సిఎం సిద్ధరామయ్య భార్యపై కేసు..

### ముడా స్కామ్‌లో ఆమెకు సంబంధముందంటూ ఫిర్యాదు!



**బెంగళూరు, జులై 10:** మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా)కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తోంది. కర్ణాటక ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే ఈ స్కామ్ జరిగిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యపార్వతి ఈ స్కామ్ ద్వారా లబ్ధి పొందారని ఆరోపిస్తూ ఓ సామాజిక కార్యకర్త తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిద్ధారామయ్య భార్య, ముడా అధికారులు, ఇతర పరిపాలనా అధికారులు ముడా భూకేటాయింపులో అక్రమాలకు పాల్ప డ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలని స్నేహమయ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ముడా అవకతవకలపై ఇప్పటికే దర్యాప్తు కొనసాగుతోందని చెబుతూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. లే అవుట్ అభివృద్ధి కోసం ముడా పరిధిలో భూమిని సేకరించారు. ఈ సేకరణలో భాగంగాభూమి కోల్పోయిన వారికి పరిహారంగా మైసూరులో ప్రైమ్ ఏరియాలో భూమిని కేటాయించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి భార్యతో సహా పలువురు ప్రభావవంతమైన వ్యక్తులు తక్కువ భూమిని ఇచ్చి చాలా ఎక్కువ భూమిని పరిహారంగా పొందారని బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు.

సేకరించిన భూమి కంటే పరిహారంగా అందించిన భూమి విలువ చాలాఎక్కువని, దీనివల్ల రాష్ట్ర ఖజానాకు రూ.4,000కోట్ల నష్టం వాటిల్లిందని బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు. కాగా బిజెపిఆరోపణలపై సిద్ధరామయ్య స్పందించారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడే మా భూమిని లాక్కున్నారు. ఆ తర్వాత పరిహారంగా సైట్లు ఇచ్చింది వాళ్లే. వారే ఇప్పుడే అది అక్రమం అంటూంటే ఎలా?అయినా దీనిపిఐ పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని సిద్ధ రామయ్య అన్నారు.

## కళ్లు చెదిరే జగన్నాథుడి ఖజానా!

### 14వ తేదీన తెరిచేందుకు నిర్ణయం

**భువనేశ్వర్ (గోపాల్‌పూర్), జులై10 :** ఒడిశాలోని పూరీ శ్రీ క్షేత్ర రత్నభాండాగారం ఓ అద్భుతమైన ఖజానా. జగన్నాధుని వెలకట్టలేని విలువైన ఆభణాలను ఐదు కరప్రెట్టేల్లో ఉంచి, రహస్య గదిలో భద్రరిచారు. పూర్వం అప్పుడప్పుడు దానిని తెరచి సంపద లెక్కించేవారు. 1978 తర్వాత దానిని తెరవలేదు. దీంతో ఆ భాండాగారం పై వివాదాలెన్నో! అసలు తాళం ఏమైందనే అంశమే మొన్నటి ఎన్నికల్లో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. చివరకు కొత్త ప్రభుత్వం దాన్ని తెరవాలని నిర్ణయించింది. సుమారు 46 ఏళ్ల తర్వాత ఈ నెల 14న తెరవనున్నారు. ఆభణాల లెక్కింపుతోపాటు అవసరమైన వాటికి మరమ్మతులు చేపట్టనున్నారు. భాండాగారాన్ని తెరిచే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కమిటీ రెండో దఫా సమావేశం పూరీలో జరిగింది. 14న భాండాగారం తెరిచేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కమిటీలోని 16 మంది సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

అనంతరం జస్టిస్ రథ్ విలేకరు లతో మాట్లాడుతూ భాండాగారం తెరవడంతో పాటు సంపద లెక్కింపు,ఆభరణాల భద్రత, మరమ్మతులపై ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వెల్లడించారు. రథయాత్ర పనిభారం వల్ల శ్రీ క్షేత్ర పాలనాధికారి భాండాగారం డూప్లికేట్ తాళంచెవిని కలెక్టరేట్‌లోని ట్రెజరీ నుంచి తీసుకు రాలేదని, ఆయన 14న తమకు అందజేస్తా రన్నారు. దాంతో తెరుచుకోకపోతే తాళం కప్ప పగలగొట్టి తలుపులు తెరవనున్నట్లు చెప్పారు. జగన్నాధుడికి చెందిన వజ్ర, వైఢూర్యాలు, గోమేధిక, షష్యరాగాలు, కెంపులు, రత్నాలు స్వర్ణాభరణాలు, వెండి తదితర బరువు, నాణ్యత పరిశీలించడానికి నిపుణులు అవసరం. మా కమిటీ సభ్యులకు నగల నాణ్యతపై అవగాహన లేదు. మేం కేవలం పర్యవేక్షిస్తాం. ఈ సంపదను మరోచోటికి తరలించి పటిష్ఠ భద్రత మధ్యలెక్కిస్తాం. మరమ్మతులపై అధ్యయనానికి మరో సంఘం అవసరమని జస్టిస్ రథ్ వివరించారు.

## విద్యార్థులు .. ఒక పాఠశాల ఇవ్వండి!

### గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణికి రేవళ్ల ప్రజల విన్నపం



కొయ్యూరు, జూలై10, ప్రభాతవార్త

పట్టుమని పదిమంది విద్యార్థులు కూడా లేని ఎన్నో గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలను మంజూరుచేసిన ప్రభుత్వం, సుమారు 250 మంది విద్యార్థులు గల రేవళ్ల గ్రామానికి మాత్రం ప్రాథమిక పాఠశాలను మంజూరు చేయకపోవడం ఆశ్చర్యకరమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపో తుప్పారు. ఈ మేరకు బుధవారం పాడేరు విచ్చేసిన రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి జిసిసి మాజీ చైర్మన్ ఎంవివిప్రసాద్ నేతృత్వంలో సర్పంచ్ జనుమూరివెంకటలక్ష్మి, గ్రామ పెద్దలు వినతిపత్రాన్ని అందజేసారు. గ్రామంలో ఏడాదిక్రితం వరకు ఉన్న లూథరన్ ఎయిడెడ్ పాఠశాల అనివార్యకారణాలతో మూతపడటంతో గ్రామంలోని సుమారు 250 మంది విద్యార్థులంతా పక్క గ్రామాలకు ప్రతీ రోజూ రాక పోకలు సాగిస్తూ విద్యాభ్యాసం చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దీనితో కొంతమంది విద్యార్థులు విద్యాభ్యాసానికి దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. తమగ్రామానికి ప్రాథమిక పాఠశాల మంజూరు చేసి, తమ విద్యార్థులకు విద్యను ప్రసాదించా లని మంత్రి సంధ్యారాణిని సర్పంచ్, గ్రామస్తులు అభ్యర్థించారు. గ్రామంలో పాఠశాల ఆవశ్యకతను మంత్రికి ఎంవివిప్రసాద్ వివరించారు.

## స్కీంవర్కర్ల న్యాయమైన కోర్కెలను తీర్చాలి

### అఖిల భారత కార్మికుల కోర్కెల దినంలో సిఐటియు డిమాండ్

కొయ్యూరు, జూలై10, ప్రభాతవార్త




తక్కువ వేతనాలతో ఎక్కువశ్రమను అందిస్తున్న స్కీంవర్కర్ల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వాలు తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల సిఐటియునేత వై.అప్పల నాయుడు, సిపిఎంనేత ఎస్.సూరిబాబు, అలాగే అంగన్వాడివర్కర్సు, ఆశావర్కర్లు, సిహెచ్‌డబ్ల్యులు, మధ్యాహ్నభోజనకార్మికుల, విఒఎ సంఘాల నేతలు డిమాండ్‌చేసారు. బుధవారం అఖిల భారత కార్మికుల కోర్కెలదినం సందర్భంగా మండలకేంద్రంలో అంగన్వాడికార్యకర్తలు, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన పథక కార్మికులు, విఒఎలు సిఐటియు ఆధ్వర్యంలో మండలపరిషత్ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీనిర్వహించి, తమ కోర్కెలతో కూడిన మెమోరాండాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో నేతలు మాట్లాడుతూ స్కీంవర్కర్లను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం గ్రాడ్యుటీ అమలుచేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడిలకు కనీసవేతనం రూ.26 వేలు పెంచాలని, యాప్‌లభారం తగ్గించాలని, గ్రూప్‌ఇన్సూరెన్సు చేయాలని, రాజకీయ వేధింపులు నివారించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచి, గుర్తింపు కార్డులు, యూనిఫారాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నేతలు ముత్యాలమ్మ, అచ్చియమ్మ, సత్య, పూర్ణలత, వెంకటలక్షి, బంగారమ్మ, రత్నం, పలువురు స్కీంవర్కర్లు పాల్గొన్నారు.

## ఐదోతరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### కొయ్యూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్



కొయ్యూరు, జూలై10, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు గురుకుల పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఐదవ తరగతిలో ఖాళీగాఉన్న 20సీట్లు భర్తీకై అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ ఒకప్రకటనలో కోరారు. దరఖాస్తులను పాఠశాల ప్రిన్సిపాల్ లేదా సిబ్బంది తల్లిదండ్రులతో కలిసివచ్చి అందించ వచ్చునని తెలిపారు. వారంరోజుల్లో వివరాలతో కూడిన ధృవపత్రాలు సమర్పించాలని ఆయన వివరించారు.

## రూ.40 లక్షల విలువైన 800 కేజీల గంజాయి పట్టివేత

### రెండు వాహనాలు సీజ్ -నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు -తప్పించుకున్న మరో ఐదుగురు

### -గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం -చింతూరు ఎఎస్‌పి రాహుల్‌మీనా



చింతూరు/మోతుగూడెం జూన్ 10 ప్రభాతవార్త

అక్రమంగా రవాణాచేస్తున్న రూ॥40లక్షల విలువైన 800కేజీల గంజాయి మోతు గూడెం పోలీసులకు పట్టుబడింది. గంజాయి ని తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసిన పోలీసులు నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ గంజాయి అక్రమ రవా ణాతో సంబంధం ఉన్న మరో ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉంది. దీనికి సంబంధించి చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా బుధవారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నట్టు వచ్చిన పక్కాసమాచారంతో మోతుగూడెం పోలీసులు వాహనాల తనిఖిని చేపట్టారని, ఈ తనిఖిలో ఎంపి 07, జిఎ 2136 నెంబరుగల ఐసర్ వాహనంలో 22 బ్యాగుల్లో తరలిస్తున్న 550కేజీల గంజా యిని పట్టుకోవటం జరిగిందని, దీని విలువ సుమారు రూ.27,50000 (ఇరవైఏడులక్షల యాభైవేలు) ఉంటుందని, వాహనంతో పాటు గంజాయిని తరలిస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన అమిత్‌గిరి, శివ్ దయాల్‌ధోర్, అలోక్‌గౌతం అనే ముగ్గురి అరెస్టు చేయగా ఈ గంజాయి అక్రమ రవాణాతో సంబంధం ఉన్న రంజిత్‌మావి, గురుదేశ్‌గోస్వామి, సంజీవ్ అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉందని, మరో హోండా అమేజ్ వాహనం పట్టుపడగా అందులో 10 బ్యాగుల్లో తరలిస్తున్న రూ.12,50000 (పన్నెండు లక్షల యాభైవేల) విలువైన గంజాయి దొరికిందని, ఈ కేసులో ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లా కుంటకు చెందిన మజ్జి వెంకట్ సుమంత్‌ను అరెస్టు చేయగా ఈ కేసుతో సంబంధం ఉన్న తెలంగాణాలోని బూర్గంపాడు మండలం సారపాకకు చెంది గుంటక సతీష్‌రెడ్డి, వరంగల్ జిల్లా జనగామాకు చెందిన యారవ వివేక్‌ను అరెస్టు చేయాల్సి ఉందని ఎయస్‌పి తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, నిందితులు ఎంతటివారు అయినా ఉపేక్షించేది లేదని, వాహనాలు అద్దెకు ఇచ్చే వ్యక్తులు తమ వాహనాలను అద్దెకు ఇచ్చేటప్పుడు అవతలి వ్యక్తుల గురించి క్షుణ్ణంగా తెలుసుకోని మాత్రమే వాహనాలు ఇవ్వాలని,నకీలు ఐడి కార్డులతో వాహనాలు అద్దెకు తీసుకోని గంజాయి అక్రమ రవాణాకు స్మగ్లర్లు వాహనాలను వాడుతున్నారని, అటువంటి వాహనాలు గంజాయి కేసుల్లో పట్టుబడితే వాహనం సీజ్ కావటంతో పాటు వాహనదారులు (యజమాని) కూడా కేసులో భాగస్వాములు అవుతారని దీనిని వాహన యజమానులు గుర్తించాలని ఆయన కోరారు. గంజాయిని రవాణాచేస్తున్న వాహానాలను సీజ్ చేసి నిందితులను అరెస్టు చేసిన చింతూరు సిఐ గజేంద్రకుమార్, మోతుగూడెం ఎస్.ఐ.గోపాల్‌ను ఎఎస్‌పి రాహుల్‌మీనా ఈ సందర్భంగా అభినందించారు.

## తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ నిరసనలు

రాజవొమ్మంగి, జూలై 10, ప్రభాతవార్త



తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ బుధవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజు ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రవేటీకరణను ఆపాలన్నారు. నెలకు రూ.26 వేలు కనీస వేతనం కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయాలన్నారు. అంగన్వాడీలు, ఆశవర్కర్లు, మిడ్డే మీల్స్ వర్కర్లను పర్మినెంట్ చేసి కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పలు డిమాండ్లతో వినతిపత్రాన్ని యంపిడిఒ లోకుల యాదగిరేశ్వర రావు అందించారు. ఈకార్యక్రమంలో అన్ని సంఘాల నాయకులు కె.వెంకటలక్ష్మి, చిన్నికుమారి, కోనా అమ్మిరాజు, తాటితూరి శ్రీనివాస్, చిన్ని రాంబాబు, భారీగా అన్ని సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

## జెడ్డంగి జిల్లా పరిషత్ విద్యార్థులకు కిట్లు పంపిణీ



రాజవొమ్మంగి, జూలై 10, ప్రభాతవార్త

జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు కిట్లను జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ పంపిణీ చేసారు. పుస్తకాలు, బూట్లు, టై, బెల్ట్‌లను విద్యార్థులకు అందించారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను ప్రణాళికాబద్ధంగా ప్రతీ రోజూ చదువుతూ పరీక్షల్లో అత్యున్నత మార్కులను సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని జెడ్‌పిటిసి జ్యోతి అన్నారు. ఇదే పాఠశాల ఆవరణలో రూ.40లక్షలు వ్యయంతో నిర్మించిన మరుగు దొడ్ల నాణ్యతా ప్రమాణాలను జెడ్‌పిటిసి జ్యోతి పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు రాజు, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల కో-ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, శింగిరెడ్డి రవి, అంకం రవికుమార్, పల్లి శ్రీనివాస్, విద్యాకమిటీ చైర్మన్ ఆవురుపల్లి చక్రవేణి పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామసభలను వినియోగించుకోండి : సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్



రాజవొమ్మంగి, జూలై 10, ప్రభాతవార్త

ప్రజల వద్దకే వచ్చి సమస్యలను పరిష్క రించడానికి నిర్వహిస్తున్న రెవిన్యూ గ్రామసభలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని రంపచోడవరం సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ అన్నారు. బుధవారం బడదనాంపల్లి సచివాలయం వద్ద తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ అద్యక్షతన గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా విచ్చేసిన సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ ఆధాయ, కులధ్రువపత్రాలు, భూసమస్యలతో రెవెన్యూ శాఖ పరిధిలో గల సమస్యలపై అధికారులకు అర్జీలను ఇస్తే విచారించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. 10 మంది వివిధ సమస్యలపై అర్జీలను సబ్‌కలెక్టర్‌కు అందించారు. అనంతరం ప్రభాతవార్తతో సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ మండల కేంద్రంలో సోమవారం జరిగే స్పందనలో రెవిన్యూ అధికారులు పాల్గొని అక్కడ సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటే వెంటనే అర్జీదారుని సమస్య పరిష్కారంపై వివరించాలన్నారు. మంగళవారం జిసిసిడిపోలను తహాశీల్ధార్లు, డిప్యూటీ తహాశీల్ధార్లు తనిఖీలను నిర్వహిస్తారన్నారు. ప్రతీ బుధవారం ప్రతీ మండలంలో ఒక రెవెన్యూ గ్రామసభ జరుగుతుందని వెల్లడించారు. గురు, శుక్రవారాలు రెండు రోజులు పాటు ఆర్‌అండ్‌ఆర్ సమస్యలు, శనివారం కార్యాలయంలో కోర్టు జరుగుతుందని అన్నారు. బడదనాంపల్లి ఎంపిపి పాఠశాలను సబ్‌కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. విద్యార్థులు పఠనాశక్తిని పరిశీలించారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి సబ్‌కలెక్టర్ తనిఖీ చేసి మూమెంట్ రికార్డులను పరిశీలించారు. ల్యాబ్‌ను చూసి రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. మందులు కొరత ఉందా అని డా.సుష్మ అడగటం జరిగింది. ఈకార్యక్రమంలో తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ, డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సత్యనారాయణ, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.సత్యనారాయణ, మండల సర్వేయర్ సిహెచ్.రమణారెడ్డి, గ్రామసర్వేయర్ అల్లవరపు ప్రసాద్, ఇన్‌చార్జి విఆర్వో కె.సత్తిబాబుదొర, జూనియర్ అసిస్టెంట్ సచిన్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి కోటేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు మేం పూర్తిగా వ్యతిరేకం : ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం, జూలై 10, ప్రభాతవార్త



విశాఖ స్టీలు ప్లాంట్‌ను ప్రభుత్వాధీనంలోనే నడుపుతామని, ఎట్టి పరిస్థితులలోను ప్రయివేటీకరణ చేసే ప్రక్రియను పూర్తి స్థాయిలో వ్యతిరేకిస్తామని విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు పి.గణబాబు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం స్టీలుప్లాంట్ ప్రయివేటీకరణకు మొగ్గు చూపుతుందంటూ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని కోరారు. కొన్ని పత్రికలు పనిగట్టుకుని తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నాయని, వారు ఇప్పటికీ జగన్‌రెడ్డి కొమ్ముకాసే విధంగా రాతలు రాస్తున్నారన్నారు. ఉద్యమాలు చేసి, ప్రాణత్యాగాలకు పూనుకుని సాధించుకున్న విశాఖ స్టీలుప్లాంట్ పునఃవైభవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. నిధుల సమీకరణ, సొంత గనుల కేటాయింపు తదితర చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్లు గళ్ళా చిన్నా, దాడి వెంకట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### కాపుల సంక్షేమానికి కృషి..

కాపు వర్గం సంక్షేమానికి తనవంతు సహాయం అందిస్తానని గణబాబు అన్నారు. గోపాలపట్నం కాపు సంఘం అధ్యక్షుడు కంచిపాటి చంటి ఆధ్వర్యంలో గణబాబును సత్కరించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ కాపు సామాజిక భవన అభివృద్ధి, విద్యార్థుల స్కాలర్‌షిప్లు, విదేశీ విద్య కోసం ఆర్థిక సాయం తదితర అంశాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బూరెల నాయకుడు, ఎన్.సత్తిరాజు, ఆర్.నాగేశ్వరరావు, పి.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## 12న విద్యుత్ వుండని ప్రాంతాలు

గోపాలపట్నం, జూలై 10, ప్రభాతవార్త

కొత్తపాలెం, బుచ్చిరాజుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో నిర్వహణ పనులలో భాగంగా ఈ నెల 12 ఆయా ఫీడర్ల పరిధిలోని కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు యల్లపువానిపాలెం, ఎర్ర చెరువు, రైల్వే స్టేషన్ ప్రధాన రహదారి, నేతాజీ వీధి, విద్యానగర్, పాతగోపాలపట్నం, బాజీ జంక్షన్, సుసర్లకాలనీ, బుచ్చిరాజుపాలెం, రెడ్డి వీధి, ఎస్సి కాలనీ, విద్యానగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా వుండదని, వినియోగదారులు గమనించి విద్యుత్‌శాఖాధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## సురక్షిత తాగునీరు అందించడమే జలజీవన్ మిషన్ లక్ష్యం

ఆనందపురం,జూలై 10, ప్రభాతవార్త



కలుషిత నీటి వలన ప్రజలకు రోగాలు సంభవించకుండా ఉండడానికి జల జీవన్ మిషన్ ద్వారా రక్షిత మంచినీటిని అందించే ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కోఆర్డినేటర్ ఎం.ఆనంద్ చెప్పారు. ఆనందపురం ఉన్నత పాఠశాలలలో బుదవారం ప్రజలు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చిన నిధులతో ప్రతి గ్రామంలోనూ రక్షిత మంచినీటి పథకాలు ఏర్పాటు చేశామన్నారు. అక్కడ నుంచి కుళాయిల ద్వారా ప్రతి ఇంటికి రోజు 55లీటర్ల రక్షిత మంచినీటిని అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తాగు నీరు కలిషితమయితే డయేరియా జ్వరం వంటి రోగాలు సంభవిస్తాయని తెలిపారు. ఆహారం తీసుకునేటప్పుడు చేతులను పరిశుభ్రంగా చేసుకోవాలన్నారు. మల మూత్ర విసర్జన కు వెళ్లినప్పుడు కాళ్లు చేతులు కూడా శుభ్రం చేసుకోవాలని చెప్పారు. ఈసందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలలో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ అప్పలనాయడు ఈఓపిఆర్డీ ఎన్ అప్పలనాయుడు ఈఓపిఆర్డీ రామారావు హెచ్ఎం శ్రీవాసరావు పాల్గొన్నారు.

## ఐదేళ్లు నిండిన పిల్లలు బడిలో ఉండాలి



ఆనందపురం, జూలై 10, ప్రభాతవార్త

ఐదేళ్లు నిండిన బడి ఈడు గల పిల్లలంశదరూ బడిలోనే ఉండాలని సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నిరక్ష రాస్చత వలన సమాజాభివృద్ధి కుంటు పడుతుందని అలాగే పిల్లల భవిష్యత్తు ఆంధకారం అవుతుందని వివరించారు. ఏ రంగంలోనైనా రాణించాలంటే చదువు ముఖ్యభూమికి పోషిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించి ప్రయోజకులను చేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో సంసిద్ధంగా ఉన్న పిల్లలను కార్యకర్తలు ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈసందర్భంగా గ్రామములో ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏఎం ఓ లక్ష్మి, హెచ్ఎం పాత్రుడు, సిఆర్పిలు, జి.శివాజీ బి.దుర్గా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు .. ప్రమాదాలకు ఆస్కారం

ఆనందపురం, జూలై 10, ప్రభాతవార్త



జాతీయ రహదారులు అనుసంధాన రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరగడంతో వాహన చోధకులు ఇబ్బందులకు గువుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళ ఈ సమస్య మరింత జటి లంగా ఉంటోంది ఆనందపురం పెందుర్తి ఆనంద పురం విశాఖపట్నం, నీళ్ళకుండీలు పద్మ నాభం ఆనందపురం బాకురుపాలెం ఆనంద పురం బోని కోలవానిపాలెం కొత్తవలస రోడ్లలో ఈ పరిస్థితి అధికంగా ఉంది. రోడ్డు పైకి మొక్కలు కొమ్మలు చొచ్చుకు రావడంతో వాహన చోదకులకు తగిలి ఇబ్బందులకు గురవతున్నారు. వర్షాలు కురుస్తుడడంతో మొక్కలు రోడ్డు పైకి మరింత విస్తరించే అవకాశం ఉందని పలువురు తెలుపుతున్నారు. వాటి కారణంగా ప్రమాదాలు జరగముందే అధికారులు చర్యలు తీసుకోవాలని వాహన చోధకులు కోరుతున్నారు.

## తామరం ఆరోగ్యకేంద్రం ఆకస్మిక తనిఖీ

మాకవరపాలెం జూలై 10 ప్రభాతవార్త



మాకవరపాలెం ప్రాథమిక అరోగ్యకేంద్రాన్ని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డా;చంద్రశేఖర్‌దేవ్ సందర్శించారు. ఈమేరకు బుదవారం అయన ముందుగా పిహెచ్‌సిలో డాక్టర్ శ్రీవిద్యతో అసుపత్రి పనితీరును అడిగి తెలుసుకున్నారు. పిహెఛ్‌సి పరిదిలో వివిద రకాల టీకాలు ఏవిదంగా వేస్తున్నారో అరా తీసారు. అసుపత్రి పరిదిలో జరుతున్న కార్యక్రమాలు శ్రీవిద్య జిల్లా అధికారికి వివరించారు.కార్యక్రమంలో భాగంగా తామరంలో అరోగ్యకేంద్రాన్ని సందర్శించి బుదవారం సందర్భంగా ప్రతీవారం జరిగే చిన్నారుల టీకాలు పక్రియ జరిగే విధానం నేరుగా పరిశీలించారు. అరోగ్యసిబ్బందికి పలు సూచలు చేసారు.ప్రస్తుతం వర్షాలు పడుతున్న తరుణంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అరోగ్యసలహాలు, సూచలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైధ్యులు శ్రీవిద్య సీతారామలక్ష్మి సిబ్బంది పాల్గోన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



### మొక్కలు నాటిన జనసైనికులు

ఆరిలోవ, జూలై 10, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఆరిలోవ జనసేన పార్టీ నాయకులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసైనికులు మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా ప్రకృతి సమతుల్యత కాపాడవచ్చునని, ప్రతి ఒక్కరు ఇంటికొక మొక్కను నాటాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేనికులు దేవకీవాడ దిలీప్, గిరడ మురళితో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వరహావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథుడు



చోడవరం, జూలై 10, ప్రభాతవార్త

జగన్నాథస్వామి రథోత్సవంలో భాగంగా మూడోరోజు బుధవారం స్వామివారు వరహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారుజాము నుంచి ఆలయ ప్రధాన అర్చకులు సీతారామచార్యులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ పది రోజులు స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. చోడవరంలో గల కేశవస్వామి ఆలయంలో ఉపాలయంగా శ్రీ జగన్నాథస్వామి వారు పూజలు అందుకుంటున్నారు. ప్రతి ఏడాది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు.

## కొబ్బరి చెక్కలకు బహిరంగ వేలం

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త

విశాఖ గాజువాక జింకు ఏరియాలో వేంచేసియున్న శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానం నందు భక్తులచే వదలివేయబడిన కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకునే లైసెన్స్ హక్కు 1సంవత్సరం కాలపరిమితికి ఆగస్టు 1వ తారీఖు 2024 నుంచి జూలై 31, 2025 వరకు టెండర్ కమ్‌బహిరంగ వేలం వేయబడునని ఈనెల 19వ తారీఖు ఉదయం 10గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించబడునని, ప్రధాన ధరావత్తు రూ.1000లుగా దేవస్థానం ఈవో అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## మాదకద్రవ్యాలకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తు పాడు చేసుకోకండి

### దువ్వాడ ఎస్ఐ కిల్లాడి విన్ స్టాన్లీ డేవిడ్


అగనంపూడి, జూలై 10, ప్రభాతవార్త



గ్లోబల్ హూ ్యమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం ఆధ్వర్యంలో అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. దువ్వాడ ఎస్సై డేవిడ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉన్నత చదవులు చదివించి మంచి ఉద్యోగస్తులు చేయాలని ఆశలు పెట్టుకనొ కష్టాలు పడి చదివించి మంచి ఉద్యోగస్తులు చేయాలని ఆశలు పెట్టుకొని కష్టాలు పడి చదివిస్తుంటారు. ఇటువంటి సమయంలో మత్తుమందులకు డ్రగ్స్ బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. నేటి బాలలే రేపటి తరాలకు ఆదర్శమని అందువల్ల విద్యార్థులందరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వాడిన విక్రయించిన తక్షణమే హండ్రెడ్ కు డైలీ చేసి సమాచారము అందించాలని కోరారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ అమల్లోకి తెచ్చిన కొత్త లాచటా ్టలపై విద్యార్థులకు అవగాహన చేసుకోవాలన్నారు. ఏడిసి చైర్మణ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాలతో ఈ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులంతా బాగా చదువుకొని ఉత్తమ మార్కులు తెచ్చుకుని ఈ ప్రాంతానికి తమ తల్లిద ండ్రులకు మంచి పేరు తేలవాలని అన్నారు. 2018-2020 సంవత్సరంలో ఈ కాలేజీలో చదివిన విద్యార్థి కసిరెడ్డి అనిల్‌కుమార్ బీటెక్ ఉన్నత చదవు చదివి న్యూఢిల్లీలో మంచి ఉద్యోగం సాధించినందకు ఆ విద్యార్థిని అభినందించడం జరిగింది. కాలేజీ జూనియర్ అసిస్టెంట్ పి శివదయాల్ కాలేజీ టాపర్స్ కి బుక్స్ పెన్నులు బహుమతిగా అందజేశారు. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ విశాఖ జిల్లా చైర్మన్ మోటూరు వెంకటరమణ సభ అధ్యక్షతన జరిగిన కార ్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ జి సుధాకర్ బాబు ఉత్తరాంధ్ర జిల్లాల గా చైర్మన్ ఎలుగుబంటి సత్యనారాయణ గాజువాక నియోజకవర్గంగా చైర్మన్ కడిమి హనుమంతురావు ఇండస్ట్రీయల్ ఏరియా కార్మిక విభాగంగా చైర్మన్ విందుల నారాయణరావు కాలేజీ అధ్యాపకులు శ్రీదేవి దివ్య నాగేశ్వరరావు ప్రదీప్ రత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

## 27న ఎఎఎఫ్ 17వ రాష్ట్రస్థాయి ఎస్సీ, ఎస్టీ వర్క్‌షాప్

జగదాంబ, జూలై 10, ప్రభాతవార్త



డాక్టర్ అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ (ఎఎఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ శనివారం ఉదయం పది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కాకినాడ డి కన్వెన్షన్ హాల్, చాణక్య, చంద్రగుప్త థియేటర్స్ దగ్గర గల డి.కన్వెక్షన్ హాల్లో 17వ రాష్ట్రస్థాయి ఎస్సీ,ఎస్టీ వర్ క్షాప్ జరుగుతుందని ఎఎఫ్ ఫౌండేషన్ రాష్ట్రకన్వీనర్ రాష్ట్ర బార్‌కౌన్సిల్ మెంబర్ బైపా అరుణ్ కుమార్ తెలిపారు. బుధవారం బిఎకె చాంబర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రస్థాయి వర్ క్షాప్‌ను ఎస్సీ,ఎస్టీ న్యాయవాదులు, మేధావులు , నాయకులు అధిక సంఖ్యలోపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం ఎఎఫ్ వ్యవస్థాకుడు, అద్యక్షుడు పినిపె వెంకటరామకృష్ణ అధ్యక్షతన జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని విశ్రాంత న్యాయమూర్తులు, ఐఎఎస్,ఐపిఎస్ అధికారులు ,ప్రముఖులు పాల్గొంటారని అన్నారు. ప్రదానంగా భారతరాజ్యాంగ పరిధిలో రాజ్యాంగపరిధిలో జ్యుడిషియరిలో అమలు చేయాలని న్యాయవాదుల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి ప్రత్యేక నిధులు గ్రాంట్ చేయాలని, ఇళ్ళ స్థలాలు కేటాయించాలని తదితర అంశాలపై చర్చించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు, రెల్లికుల నాయకులు భూపతి అప్పారావు, రెల్లికుల నాయకులు వడ్డాది రమణ, న్యాయవాదులు వి.చిన్నారావు, డా.డి.బోసుబాబు, దేవుపల్లి రీనాకుమారి, వంగపండు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మని దర్శించుకున్న గిరిజన సంక్షేమశాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి

### ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం

పాడేరు,జూలై10,ప్రభాతవార్త



రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖమరియు స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా పాడేరులో పర్యటించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్,వివిద శాఖల అధికారులు,టిడిపి,జనసేన,బిజెపి కూటమి శ్రేణలు ఘనస్వాగతం పలికారు.పాడేరు ఘాట్‌లో ఉన్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పాదాలు వద్దకు మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, కొట్టగుళ్లి సుబ్బారావు, కూటమి నాయకులు, కార్య కర్తలు మంత్రికి పూల బొకెలను అందజేసి పూలదండలు వేసి శాలు వాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి సంధ్యారాణి ముం దుగా అమ్మవారి పాదాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్, వివిద శాఖ అధికారులు, కూటమి నాయకులు పూల బొకెలను అందజేసి స్వాగతం పలికారు. మంత్రి హోదాలో మొదటి సారిగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆలయ మర్యాదలతో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యాం శర్మ, కమిటీ ప్రధానకార్యదర్శి కిల్లుకోటిబాబునాయుడు, సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంత్రి సంధ్యారాణిని అమ్మవారి గర్భగుడిలోకి తీసుకువెళ్లి మంత్రిచే అమ్మవారికి కుంకుమ పూజ చేయించి అనంతరం ఆమె పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అర్చకులు అందజేసారు.అనంతరం అమ్మ వారిని దర్శించుకున్న మంత్రికి ఆలయ కమిటీ తరుపున అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మాజీ మంత్రులు కిడారి శ్రావణ్‌కుమార్, మత్స్యరాస మణికుమారి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, కొట్టగుళ్లి సుబ్బారావు, ఎంవివి ప్రసాద్, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వంజం గి కాంతమ్మ,పోలుపర్తి గోవిందరావు, బొర్రా విజయరాణి, సల్లంగి జ్ఞానేశ్వరి, రొబ్బిరాము, దప్పోడి వెంకట రమణ (బుజ్జి) గంగపూజారి శివకుమార్, జగదీష్, పాండురంగస్వామి, బాకూరు వెంకటరమణరాజు, కుమా రి, వరలక్ష్మి, కూటమి నాయకులు దివ్యలత, పద్మ కూటమి పార్టీలకు చెందిన బిజెపి అరకు జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లారామకృష్ణ,ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల వెంకటరత్నం, అధికారులు పాల్గొన్నారు.

## వరాహావతారంగా జగన్నాథస్వామి

విశాఖపట్నం,జూలై 10 ప్రభాతవార్త

శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో భాగంగా బుధవారం మూడవరోజు స్వామివారు వరాహా వతారంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. స్థానిక టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామివారి రథోత్సవాల్లో భాగంగా శ్రీస్వామివారు వివిధ అవతారాలల్లో దర్శినం ఇస్తూన్నారు. తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ స్వామివారిని దర్శించుకొని విశేష పూజల్లో పాల్గోన్నారు. సాంస్కృతి కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ అధికారి టి.రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూన్నారు. గురువారం నృసింహావతారంలో భక్తులకు దర్శినం ఇవ్వనున్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

# వార్త

గురువారం, 11 జూలై, 2024






9లో




## ఉత్తరాంధ్ర లయన్స్ విజయభేరి

- ఏపిఎల్ సీజన్ -3లో మొదటి స్థానం
- నేటి నుంచి నాకౌట్ పోటీలు

## స్టీల్‌ప్లాంట్‌ను కాపాడేందుకు టిడిపి కృషి

- సెయిల్‌లో విలీనం లేదా... ప్రభుత్వ రంగ సంస్థగా ఉక్కు
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎంపి శ్రీభరత్



9లో

# నేడు సిఎం చంద్రబాబు రాక

- దార్లపూడిలో సర్వం సిద్ధం చేసిన అధికారులు
- అంతా తానై పర్యవేక్షించిన హోంమంత్రి అనిత



9లో



# నక్కపల్లి ఆసుపత్రి వద్ద కలకలం



9లో

- ఇంజక్షన్ వికటించి 17 మందికి అస్వస్థత
- 30 పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు
- స్పందించిన హోంమంత్రి వంగలపూడి అనిత



9లో

## పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం

-విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ, ఎస్పీ కెవి మురళీకృష్ణ

## కేంద్రమంత్రి కుమారస్వామి, సహాయ మంత్రికి ఘన స్వాగతం



9లో

## నాణ్యమైన విద్య అందించేందుకే మెగా డీఎస్సీ

- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు - గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ



9లో




మెడ్‌టెక్ జోన్ పరిధిలో నిర్మించిన వైద్యపరికరాల తయారీ భవనాలను నేడు సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## బాలికపై అత్యాచారం కేసు

- దోషికి 20 ఏళ్లు జైలు - విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు



9లో

## 800 కేజీల గంజాయి పట్టివేత

- వీటి విలువ రూ.40 లక్షలు- రెండు వాహనాలు సీజ్- నలుగురి అరెస్టు.. మరో ఐదుగురు పరార్ - వివరాలు వెల్లడించిన చింతూరు ఏఎస్పీ రాహుల్ మీనా



6లో

## పాడేరు మోదకొండమ్మను దర్శించుకున్న మంత్రి సంధ్యారాణి

- ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన అధికారులు



6లో



విశాఖ నగరానికి విచ్చేసిన కేంద్రమంత్రి కుమారస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి ముచ్చటిస్తున్న ఎంపి శ్రీభరత్
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## భీమిలి ఎమ్మెల్యే గంటాను కలిసిన డిజిటల్ అసిస్టెంట్స్

9లో








తాడేపల్లిలో మాజీ సిఎం జగన్‌ను ఎలమంచిలి ఎంపిపి బోదుపు గోవింద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని ఈ సందర్భంగా జగన్ సూచించారు.
- ఎలమంచిలి, ప్రభాతవార్త

## రెవెన్యూ గ్రామసభలను వినియోగించుకోండి



6లో

- రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్
- బడదనాంపల్లిలో గ్రామసభ నిర్వహణ
- హాజరైన గ్రామస్థులు, అధికారులు




# ఐఏఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం



భీమునిపట్నం జూలై, 10, ప్రభాతవార్త

భీమునిపట్నం రూరల్ మండలం, మజ్జివలస,లక్ష్మీపురం జంక్షన్ లో ఐఏఎస్ ఇండియా అడ్వర్టైజింగ్ సర్వీసెస్ కంపినీ (లండన్) ని సౌత్ ఇండియా ఐఏఎస్ డైరెక్టర్ కొయ్య.అప్పలరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లాంఛనముగా ఐఏఎస్ కార్యాలయమును ప్రారంభించారు.మజ్జివలస కేంద్రముగా ఏర్పడిన ఈ ఐఏఎస్ కార్యలయము కు రీజనల్ ఆఫీస్ డైరెక్టర్ గా లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాళ్ళ సురేష్ నియమితులయ్యారు. కాళ్ళ సురేష్ ఆధ్వర్యంలో మజ్జివలస పరిసర ప్రాంతాల్లో సుమారు రెండు వేలమంది ఐఏఎస్ లో రిజిస్ట్రీ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సౌత్ ఇండియా ఐఏఎస్ డైరెక్టర్ కొయ్య అప్పలరెడ్డి తోపాటు మజ్జివలస బ్రాంచి రీజనెల్ ఆఫీస్ డైరెక్టర్ కాళ్ళ సురేష్ ఐఏఎస్ టీమ్ లీడర్లు తో పాటు ఐఏఎస్ ఫ్యామిలీ మెంబెర్స్ పాల్గొన్నారు.

## దివిస్ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యాన పరిశుభ్రత



భీమునిపట్నం జూలై, 10, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా భీమిని పట్నం మండలం అన్నవరం లో ఉన్న దివిస్ కంపెనీ యాజమాన్యం వారు సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో దివిస్ కంపెనీ నుండి మెయిన్ రోడ్ అవంతి కాలేజ్ వరకు రోడ్డు చుట్టుపక్కల పరిసరలలో నెలకు సుమారు మూడు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి గ్రీన్ డ్రీ మరియు స్వచ్ఛభారత్ చెత్తకుండీలు ఏర్పాట్లు చేయడం జరిగింది అలాగే ప్రతిరోజు కూడా రోడ్డు మార్గం ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచడం దివీస్ యాజమాన్యం బాధ్యతగా తీసుకొని చేపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి ఎస్ ఆర్ మేనేజర్ సురేష్ కుమార్ ,బాధ్యతా దారి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి ఆసుపత్రి ఘటనపై వైద్యులతో చర్చించిన వైసీపీ నేత వీసం రామకృష్ణ



నక్కపల్లి, జూలై, 10, ప్రభాతవార్త

50 పడకల ఆసుపత్రిలో ఇంజక్షన్ వికటించి 23 మంది రోగులు మంగళవారం రాత్రి అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే బుధవారం ఉదయం వైసిపి రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ ఆస్పత్రికి వెళ్లి జరిగిన పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట భార్గవ్, కొప్పిశెట్టి హరిబాబు నక్కపల్లి ఆసుపత్రికి వెళ్లారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయలక్ష్మి తో మాట్లాడారు. అనకాపల్లి ఆస్పత్రికి రోగులను తరలించామని వారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని డాక్టర్ జయలక్ష్మీ చెప్పారు. కేవలం ఇంజక్షన్ వికటించడం వల్లే ఇలా జరిగిందన్నారు. అప్రమత్తమై యథాస్థితికి వచ్చేటట్లు కూడా ఇంజక్షన్ ఇచ్చి ముందస్తుగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అనకాపల్లికి పంపించడం జరిగిందని, ప్రస్తుతానికి అందరూ సురక్షితంగా ఉన్నారని కొంతమంది వారి ఇళ్లకు కూడా వెళ్లిపోయారని డాక్టర్ తెలిపారు. అప్రమత్తమైన సిబ్బంది డాక్టర్ జయలక్ష్మి లను అభినందించారు.

## ఘనంగా హోంమంత్రి అనితమ్మ కుమారుడు జన్మదిన వేడుకలు..



నక్కపల్లి, జూలై, 10, ప్రభాతవార్త

రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ కుమారుడు నిఖిల్ జన్మదిన వేడుకలు పాయకరావుపేట నియోజకవర్గంలో టిడిపి శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. పలువురు జన్మదిన పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలపడంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు నిఖిల్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## వెలగ శ్రీనివాసరావును పరామర్శించిన "కొప్పిశెట్టి"



నక్కపల్లి, జూలై, 10, ప్రభాతవార్త

ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి మండల శాఖ మాజీ ప్రధాన కార్యదర్శి మండలంలోని చిన్నదొడ్డిగల్లు మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివాసరావును మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పరామర్శించారు. ఆయనతోపాటు మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, జగదీష్, వాసు ,పెదపూడి శంకర్రావు, ఎరుపెల్లి అప్పలరాజు, గంట నరసింహారావు ,జి .జగన్నాధపురం నానాజీ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కార్మికుల ఆందోళన..



నక్కపల్లి, జూలై, 10, ప్రభాతవార్త

కార్మికులు ,ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని నక్కపల్లి తహసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు, సీఐటీయూ జిల్లా కమిటీ దుర్గారాణి మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అక్రమ తొలగింపులు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం. రాజేష్, అంగన్వాడీ సుబ్బలక్ష్మి, ఐకేపీ నాగమణి, సత్యనారాయణ, మధ్యాహ్న భోజన కార్మిక రంగం నారాయణ రావు, పంచాయతీ కార్మికులు సంఘం నాయకులు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## నా కుటుంబాన్ని ఆదుకోండి

### చంటి పిల్లలతో ధర్నాకు దిగిన మృతుని భార్య



అనకాపల్లి, జూలై, 10, ప్రభాతవార్త

తన భర్త విద్యుత్ షాక్ తో మృతి చెందితే న్యాయం చేస్తామన్న అధికారులు ముఖం చాటేయడంతో మృతుని భార్య దాది హేమలత మునగపాక రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం మునగపాక విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మృతుని భార్య మాట్లాడుతూ తన భర్త దాది సంతోష్ గత నెల 7వ తేదీన పొలంలోకి వెళ్లి విద్యుత్ షాక్ తో ప్రమాదంలో మరణించాడని, అదే రోజున విద్యుత్ శాఖ అధికారులను, పోలీసుల దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. అప్పుడు హామీ ఇస్తే రైతుల ఆందోళన విరమించి పోస్ట్‌మార్టం పంపించి దహన సంస్కారాలు నిర్వహించామన్నారు. పోస్టుమార్టం రిపోర్ట్‌లోనూ విద్యుత్‌షాక్‌తో చనిపోయినట్లు నిర్ధారణ వచ్చిందన్నారు. ఎన్నిరోజులవుతున్నా చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ కరెంట్ ఆఫీస్ ముందు చంటి పిల్లలతో ధర్నా చేయాల్సి వచ్చిందని చెప్పారు. ఆ కుటుంబానికి న్యాయం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని మునగపాక గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఆదారి మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బ్రహ్మాజీ, అఖిలపక్ష రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన



నక్కపల్లి, జూలై, 10, ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గత రాత్రి జరిగిన సంఘటన పై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన చేసి, అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ కి వినతి పత్రం ఇచ్చారు. ఆందోళన సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ లు మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో జరక్కుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. సమగ్ర విచారణ రిటైర్డ్ అయినా డిఎంఅండ్ హెచ్ ఓ, రిటైర్డ్ అయిన జిల్లా కోఆర్డినేటర్ వారితో విచారణ చేయించాలన్నారు. అలాగే నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ని ఏర్పాటుచేసి ఈ ప్రాంత ప్రజలకి మెరుగైనటువంటి వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నానాజీ, కొల్లి బుజ్జి, గణేష్, నాగేశ్వరరావు, శ్రీను, ప్రసాద్, దుర్గాప్రసాద్, బన్నీ సత్తిబాబు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన



పాడేరు, జూలై, 10, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత పోరుతోనే అడ్డుకోగలమని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు, బుధవారం పాడేరు కేంద్రంలో ఐటిడిఏ ఎదురుగా కార్మిక సంఘాలతో కలిసి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ సుందర్రావు అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి,ఆశ, సిహెచ్‌డబ్ల్యు యూనియన్ జిల్లా నాయకులు దాసమ్మ, పార్వతమ్మ కొండమ్మ, రాజి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సంధ్యారాణి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు



పాడేరు, జూలై, 10, ప్రభాతవార్త

రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి తొలి సారిగా పాడేరు కి వచ్చిన సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి పూల గుచ్ఛాన్ని అందజేసి మంత్రికి శుభాకాంక్షలు సుబ్బారావు తెలియజేశారు.

# గిరిజన సంక్షేమ మంత్రికి ఘన స్వాగతం

**గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కారం కృషి చేయాలని కోరిన మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్:**



పాడేరు, జూలై, 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు లో గిరిజన మంత్రిగా బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటి సారి పాడేరు వచ్చిన గిరిజన శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఘన స్వాగతం పలికారు. పాడేరు మొదకొండమ్మ అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారుల సమీక్ష నిర్వహించారు. అనంతరం కార్యకర్తల ప్రజలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతంలో రోడ్లు గత ప్రభుత్వంలో ఆగిపోయిన వర్క్‌లను పూర్తయ్యేలా ఆశ్రమం పాఠశాలలో పని చేస్తున్న హెల్త్ వర్కన్లను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని మిని గురుకులం, గురుకులం మరియు కస్తూర్బా గాంధి లలో పనిచేస్తున్న సిబ్బంది మరియు CRT ల సమస్యల పరిష్కారం చేయాలని GO No 3 అమలకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారి దృష్టి కి తీసుకెళ్ళాలని మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని గిరిజన మంత్రి సంధ్యారాణి కి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు,రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు,టీడీపీ మహిళా సీనియర్ నాయకురాలు బూర్జ లక్ష్మి,అనంతగిరి మండల అధ్యక్షులు అంటిపర్తి బుజ్జిబాబు, డుంబ్రిగుడ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు, పెదబయలు మండల అధ్యక్షులు సీకరి సుకుమారి హుకుంపేట మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు సర్పంచులు బాకూరు వెంకటరమణ రాజు,పాంగి పాండురంగ స్వామి,గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్,అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,పలసీ శశి భూషణం నాయుడు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకంలో ప్రజా సేవకు ప్రాధాన్యం ఇవ్వాలి



గాజువాక, జూలై, 10,ప్రభాతవార్త

జాతీయ సేవా పథక కార్యక్రమాల్లో ప్రజా సేవకు, సామాజిక చైతన్య కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథక సెమినార్ హాల్లో బుధవారం జరిగిన జిల్లా స్థాయి ఒకరోజు జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రామ్ అధికారుల వార్షిక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ- పల్స్ పోలియో, శ్రమదానం మొదలైన దైనందిన కార్యక్రమాల స్థానంలో సృజనాత్మక కార్యక్రమాలను చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరినాథ్, విశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, విజయనగరం జిల్లా ప్రోగ్రాం అధికారి చంద్రశేఖర్, వై.అనసూయా దేవి,డాక్టర్ వి.ఎస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి. ఉమామహేశ్వరరావు,మధ్యాహ్నం కొనసాగిన సమావేశంలో ఎన్.ఎస్.ఎస్. రీజినల్ డైరెక్టర్ ఎమ్.రామకృష్ణ,డాక్టర్ శామ్యూల్ ,డేవిడ్ రాజు,జిల్లా లోని వివిధ కళాశాలకు చెందిన ప్రోగ్రామ్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేతులెత్తి దండం పెడుతున్నా... గంజాయి జోలికి పోవద్దు...

**వంద రోజుల్లో గంజాయి నియంత్రణకు పటిష్ట చర్యలు**

**విద్య, వైద్య, త్రాగు, సాగు నీరు, రహదారులపై దృష్టిపెట్టండి**

**రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి:**



పాడేరు, జూలై, 10, ప్రభాతవార్త

చేతులెత్తి దండం పెడతా... గంజాయి జోలికి పోవద్దు... మన పిల్లల్ని ఆ ఉచ్చులోకి దించొద్దని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖామాత్యులు గుమ్మడి సంధ్యారాణి చేతులు జోడించి విన్నవించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గంజాయి నియంత్రణ గూర్చి నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ గంజాయికి మూలాలు మన జిల్లాయేనని దుష్ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్త పరిచారు. జిల్లాలో 2.50 లక్షల మంది గిరిజన కుటుంబాలు కాఫీ సాగు చేస్తున్నారని, దేశ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశంసిస్తున్న అరకు కాఫీని అభివృద్ధి చేయడం ద్వారా గంజాయి సాగును తగ్గించవచ్చని తెలిపారు. ఓడిశాలో గంజాయి పంట ఎక్కువగా ఉన్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి ఓడిశా ముఖ్యమంత్రితో చర్చించి నిర్మూలనకు చర్యలు తీసుకుంటారని మంత్రివర్యులు తెలిపారు. ప్రస్తుతం పాటశాలలు, కళాశాలల్లో 20 నుండి 30 శాతం విధ్యార్ధులు గంజాయి వాడుతున్నారని, గంజాయి వాడిన వారు ఏమీ తెలీని స్థితిలో అరాచకాలకు, ఆకృత్యాలకు పాల్పడుతున్నారని, చెప్పారు. గంజాయికి బానిశ ఐనవారికోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సైకాలజిస్ట్ సేవలు అందించాలని, వారిని తిరిగి మామూలు స్థితికి తీసుకురావాలని సూచించారు. కెందుగూడ పాటశాలకు రూ. 15లక్షలు మంజూరు: ముంచింగిపుట్టు మండలం కుమడ పంచాయతి కెందుగూడ పాటశాలకు తరగతి గది లేక పిల్లలు పడుతున్న బాధలు చూడలేక గ్రామస్తులు స్వంత ఖర్చుతో శ్రమదానం చేసి షెడ్ వేసిన విషయాన్ని ఇటీవల పత్రికల ద్వారా తెలుసుకున్న ఐటి మంత్రివర్యులు నారా లోకేష్ చలించి వెంటనే పాటశాల నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేసారని మంత్రివర్యులు సంధ్యా రాణి తెలిపారు. పక్కా భవనాలు లేని 408 పాటశాలలు గుర్తించామని చెప్పారు. వాటి నిర్మాణానికి రూ .56 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వ మంజూరుకు సమర్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ గంజాయికి ప్రత్యామ్నాయ పంటల సాగుకు, గిరిజనుల జీవనోపాధి మెరుగుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసామని, వారికి అవసరమైన శిక్షణలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మూడేళ్ళలో గంజాయి పూర్తి నియంత్రణకు ప్రత్యామ్నాయ పంటలను అందించడానికి రూ.144 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించామని చెప్పారు. 14,800 ఎకరాలలో వేరుశనగ, వలిసలు, రాజ్మా వ్యవసాయ పంటల సాగుకు, ఉద్యాన పంటల కింద డ్రాగన్ ఫ్రూట్, లిచ్చి, పైన్ఆపిల్, ఆవకాడో, తదితర పంటలను 18,660 ఎకరాలలో సాగు చేయటానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని వివరించారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, గతంలో సుమారు 7,500 ఎకరాలలో పంట సాగు ఉండగా పోలీసు శాఖ ఏర్పాటు చేసిన పరివర్తన కార్యక్రమం ద్వారా వారిలో మార్పులు తీసుకు రావడం జరిగిందని, తద్వారా గత ఏడాది గంజాయి సాగు 1,039 ఎకరాలకు పడిపోయిందని వాటిని ధ్వంశం చేయడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ భావన వశిస్ట్, ఐటిడిఎ పిఒ వి. అభిషేక్, జిసిసి ఎం.డి. సురేష్ కుమార్, డిఆర్ఓ బి.పద్మావతి, ఐసిడిఎస్ పిడి ఎన్ సూర్యలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ డిడి కొండల రావు, ఎస్ ఇ బి డిఎస్పి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, పాడేరు డివిజన్ లోని 11 మండలాల తహసిల్దార్లు, ఎంపిడిఓలు, సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## వెదురుపర్తిలో పశుగ్రాస వారోత్సవాలు



కసింకోట, జూలై 10 ప్రభాత వార్త

మండలంలోని వెదురుపతి గ్రామంలో బుధవారం పశుగ్రాస వారోత్సవాలు కసింకోట పశువైద్యాధికారి డాక్టర్ అల్ఫోన్స జార్జ్ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శనివాడ అరుణ, ఎంపిటీసీ రాము, కూటమి నాయకులు పందల నాయుడు, సగరపు నాయుడు, మేడిది నాయుడు, కె రమణ పాల్గొన్నారు

## సీఎం పర్యటనకు బందోబస్తు..



నక్కపల్లి, జూలై, 10, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం మండలం జార్లపూడి వద్ద ఉన్న పోలవరం కెనాల్ ను పరిశీలించేందుకు వస్తున్న సందర్భంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సిద్ధం చేశారు. ఇందులో భాగంగా నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రత్యేకమైన భద్రతను ఏర్పాటు చేశారు.

## స్టూడెంట్ కిట్‌లు పరిశీలించిన స్టేట్ అబ్జర్వర్ : మండల విద్యాశాఖాధికారి కె.నరేష్



నక్కపల్లి, జూలై, 10, ప్రభాతవార్త

మండలంలోఅన్నిఒకటి నుండి పది తరగతులు వరకు అన్ని పాఠశాలల్లో విద్యార్థులు కు అందజేసిన స్టూడెంట్ కిట్ లను రాష్ట్ర పరిశీలకులు డా.ఇస్మాయిల్ ఆకస్మికంగా పరిశీలించారు. బుధవారం స్థానిక బాలురు, బాలికోన్నత పాఠశాలలలో విద్యార్థుల కిట్లను నేరుగా ఆయన స్టాక్ పాయింట్లు కు వెళ్ళి పరిశీలించారు. పిల్లలకు ఇచ్చిన కిట్లు వివరాల రిజిస్టర్ పరిశీలించారు. బాలికల హైస్కూలు హెచ్. ఎమ్. సుందరరావు పరిశీలకుడు ఇస్మాయిల్ తో మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ ఏడాది విద్యార్థులు సంఖ్య పెరుగుదల ఎన్ రోల్ మెంట్ ఎంత పెరిగిందో అడిగి తెలుసుకుని ఆయనను అబినందించారు.ఈ కార్యక్రమంలో %ఎఱం% ఝాన్సీ, సి.ఆర్.పి. శేఖర్, గంగేశ్వరరావులు పాల్గొన్నారు

## పాఠశాల, పిహెచ్‌సీలను సందర్శించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**మెనూ, వైద్య సేవలపై ఆరా**



అరకులోయ, జూలై, 10, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని మాదల పంచాయతీ కేంద్రంలోని పాఠశాలను, గన్నెల పంచాయతీ కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం సందర్శించారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల, హాస్పిటల్ లో పరిస్థితులను స్వయంగా తెలుసుకున్నారు. పాఠశాలలో తొలుత రికార్డులను పరిశీలించారు. ం వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు పైన, ఆరా తీశారు. హాస్పటల్లో సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొర్ర గాసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కమిడి అశోక్, గన్నెల సర్పంచ్ బి బొజ్జ, వైఎస్ఆర్సిపి నాయకులు ఎస్ రామ్మూర్తి, యువ నాయకులు కొర్ర రామారావు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి భారీ జరిమానా



అనకాపల్లి, జూలై, 10, ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడ్డ 25 మందికి భారీ జరిమానా విధించారు. వీరిని 13వ ఎం. ఎం. కోర్టులో హాజరు పరిచారు. జడ్జి బీవీ విజయలక్ష్మి రూ.10,000/- చొప్పున రూ.2,50,000/- రూ. జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ పైడపునాయుడు మాట్లాడుతూ అనకాపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారుల పై 63 కేసులు నమోదు చేసి, రూ.6,800/- జరిమానా విధించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని ఈ సందర్భంగా కౌన్సిలింగ్ చేశారు.

## వికటించిన ఇంజక్షన్‌పై విచారణ చేపట్టిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ..



నక్కపల్లి, జూలై, 10, ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో వికటించిన ఇంజక్షన్ సంఘటనపై జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ కళ్యాణి క్షుణ్ణంగా బుధవారం ఉదయం విచారణ చేపట్టారు. మంగళవారం రాత్రి ఇంజక్షన్ వికటించి 27 మంది రోగులు అస్వస్థత గురైన సంఘటన విషయం పాఠకులకు తెలిసినదే.! ఈ విషయంపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కళ్యాణి ఆసుపత్రికి చేరుకొని మందులు భద్రపరిచే స్టోర్లో ఉన్న మందులను ముందుగా పరిశీలించారు. అనంతరం రోగులకు ఏ ఇంజక్షన్ ఇచ్చారు. వాటి బ్యాచ్ నెంబర్ ప్రకారం డాక్టర్ జయలక్ష్మి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ బ్యాచ్ నెంబర్ పైన అనుమానం ఉందని డాక్టర్ జయలక్ష్మి చెప్పడంతో ఆ శాంపిల్స్ను డాక్టర్ కళ్యాణి సేకరించారు. ఈ స్టాకు తక్షణమే వాడవద్దని వేగవంతంగా అవసరాన్ని మందులను పంపిస్తామని ఆసుపత్రి వైద్యులకు, సూపరెంటెంట్ శిరీష ల కు సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ కళ్యాణి తో స్థానిక విలేకరులు సంఘటనపై సంప్రదించగా ఇచ్చిన ఇంజక్షన్లు ఎందువలన వికటించాయి అనేది ల్యాబ్ టెస్టులకు పంపిస్తామని ఆలస్యమైనప్పటికీ నివేదిక ఆధారంగా సంబంధిత కంపెనీ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ స్టాక్ ఎక్కడ వాడకుండా చర్యలు తీసుకుంటామని అన్ని చోట్లకి నూతనంగా స్టాక్ పంపిస్తామని చెప్పారు. జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ పరిస్థితులను బట్టి చాకచక్యంగా వ్యవహరించిన డాక్టర్ జయలక్ష్మి విధుల్లో ఉన్న సిబ్బందిని కళ్యాణి అభినందించారు. ఆసుపత్రికి పంపించిన వారందరూ సురక్షితంగా ఉన్నారని వారి వారి గృహాలు కూడా చేరుకున్నారని ఆమె స్థానిక విలేకరులకు తెలిపారు. వైద్యులు తోపాటు స్టాఫ్ నర్స్, ఇతర సిబ్బంది, ఫార్మసిస్ట్ ఇమామ్ లు ఉన్నారు.

## నేటి నుంచి సూపర్ 50 బోధన ప్రారంభం: ఐటిడిఏ పీవో వి.అభిషేక్



పాడేరు, జూలై, 10, ప్రభాతవార్త

పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 11వ తేదీ నుండి సూపర్ ఫిఫ్టీ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. విద్యార్థిని విద్యార్థులు సూపర్ 50నీ సద్వినియోగం చేసుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి కాలేజ్ ఆఫ్ ఎక్సెలెన్సులో సీట్లు సంపాదించాలని సూచించారు. బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సూపర్ 50 లో 32 మంది బాలికలలో 22 మంది కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సులో సీట్ల సాధించారని చెప్పారు. 20 మంది బాలురులో 15 మంది స్కూల్ అఫ్ ఎక్సెన్స్ల ప్రవేశం పొందరని చెప్పారు. గుత్తుల పుట్టు బాలికల ఆశ్రమ పాఠశాలలో 29 మంది బాలికలకు, దిగుమోదా పుట్టు బాలుర ఆశ్రమ పాఠశాలలో 21 మంది బాలురకు సూపర్ 50 కోచింగ్ అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, ఏ టి డబ్ల్యూ ఓ ఎల్ రజిని, 11 మండలాల, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు వందనం ఎన్‌ఆర్ఇజిఎస్ వెబ్ సైట్‌లో పునరుద్ధరించబడిన జీకేవీది-2 జాబితా

**ఉపాధి హామీ పనులు కొనసాగిస్తాం : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు**



గూడెం కొత్తవీధి, జూలై, 10, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ వెబ్ సైట్ లో జీకేవీది -2 జాబితా గత రెండున్నరేళ్లుగా కనుమరుగు కావడంతో సుమారు 20 గ్రామల ప్రజలు ఉపాధిని కోల్పోయారు. లబ్ధిదారులు అందించిన సమాచారం మేరకు వార్తపత్రికలో ప్రచురితమైన జీకేవీది-2 లో రెండేళ్లుగా ఉపాధి పనులు కరువాయే? శీర్షిక వెలువడడంతో స్పందించిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ డిడిల సహకారంతో వెబ్సైట్లో జీకేవీది -2 జాతీయ ఉపాధి హామీ జాబితాను పునరుద్ధరించారు. దీంతో సుమారు 20 గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పనులతో లబ్ధి పొందుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వెబ్ సైట్ లో జాబితా పునరుద్ధరణకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.గతంలో ఎన్ఆర్ఈజీఎస్ వెబ్సైట్లో కానరాని జాబితా పునరుద్ధరణ కావడంతో ఉపాధి హామీ పనులు కల్పించేందుకు వీలు పడుతుందని లబ్ధిదారులందరికీ పనులు కల్పిస్తామని జాబ్ కార్డులు అందని అర్హులైన లబ్ధిదారులకు కార్డులు మంజూరు చేస్తామని, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఏపీఓ చల్లంగి రాంప్రసాద్ తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుతో గిరిజన రైతులకు ఆర్థిక లబ్ధి : శ్రీనివాస బాబు.



ముంచంగిపుట్టు, జూలై, 10, ప్రభాతవార్త

పంటల సాగుతో గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలని, అదేవిధంగా పంటల సాగుపై అవగాహన కలిగి ఉండాలని, కుటుంబాలను ,యువతను నాశనం చేసే గంజాయి పంట సాగుకు గిరిజన రైతులు యువకులు దూరంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు కోరారు. ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో బాబుశాల పంచాయితీ సచివాలయం పరిధిలో బల్లుగూడ గ్రామంలో రైతులకు అధిక ఆదాయాన్నిచ్చే పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి సాగు వల్ల జైలు పాలై జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆయన అన్నారు.కార్యక్రమం మహిళా పోలీస్ భార్గవి శైలజ , వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుశ్చర్తి సచివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి



అడ్డతీగల, జూలై, 10, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజవర్గం అడ్డతీగల మండలం లో గల దుశ్చర్తి సచివాలయాన్ని రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషా దేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సచివాలయ సిబ్బందికి చూడాలని సూచించారు. అనంతరం సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు ఎమ్మెల్యేను ఆమె భర్తను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కార్యకర్తకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం.....**

దుశ్చర్తి గ్రామంలో నివసిస్తున్న సీనియర్ కార్యకర్త నక్కా కాంతమ్మ కు చెందిన తాటాకుల ఇల్లు పూర్తి గా పాడవడంతో వర్షం వస్తే కారిపోతుందని తెలుసుకొని ఆ ఇంటి యజమానికి ఎమ్మెల్యే శిరీషా దేవి ,ఆమె భర్త విజయభాస్కర్ లు 6000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆమె భర్తను గ్రామస్తులు అభినందించారు.

## బడ్జెట్లో కార్మికులకు తగిన ప్రాధాన్యత కల్పించండి : సిఐటియు డిమాండ్



అరకులోయ, జూలై, 10, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లో కార్మికులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది. బుధవారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు తగిన ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్ను కేటాయించాలని డిమాండ్ చేశారు. 2020 లోనే లేబర్ కోడ్స్ ఆమోదించిన కేంద్రం నేటి వరకు వాటిని అమలు చేసే ఆదేశాలు చేయలేక పోయిందని ,, లేబర్ కోడ్లు అమలు జరిగితే ధర్నాలు, సమ్మెలు చేయడం కూడా సాధ్యం కాదని, కార్మికుల పని వేళల మార్పు వంటివి జరుగుతాయని సమావేశంలో పాల్గొన్న చేటియు మండల కార్యదర్శి జన్ని భగత్ రాం అన్నారు. కార్మికుల సమస్యలపై ఐక్య పోరాటం కు ఆయన పిలుపునిచ్చారు. కాగా దేశవ్యాప్తంగా సిఐటియు పిలుపు మేరకు డిమాండ్స్ డే అరకులోయ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు, జిసిసి సోప్ కార్మికులు, ఐకెపి వివోఏలు, ఆశ, భవన నిర్మాణ కార్మికులు, ఐటీడీఏ కార్మికులు నాయకులు రాజ్ కుమార్, రాజు, వెంకటలక్ష్మి, వరహాలమ్మ, దామోదర్, చిన్న ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందించేందుకే మెగా డీఎస్సీ

సింహాచలం, జూలై 10, ప్రభాతవార్త:

స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన అడవివరం గురుకుల పాఠశాలను బుధవారం భీమిలి నియాజకవర్గ ఎమ్మెల్యే గంటా.శ్రీనివాసరావు ఆకస్మిక పర్యటన చేశారు. పాఠశాలలోని పరిసర ప్రాంతాలను పరిశీలించి మధ్యాహ్న భోజనము పథకం మెను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడి, విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేశారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ సుమారు రాష్ట్రంలో 106 పాత గురుకుల పాఠశాలలు ఉన్నాయి. అని సుమారు 42000 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారన్నారు.గతం మంత్రిగా ఉన్నసమయంలో 15కోట్లు నిదులు ఏర్పాటు చేసి భవనాలు నిర్మించడం జరిగింది గాని పూర్తి కావలసిని నిర్మాణాలు వైఎస్సార్ ప్రభుత్వం లో ఎక్కడవి అక్కడే ఉన్నయని అన్నారు. పిల్లలకు పరుపులు లేని విషయాన్ని తన వద్దకు తీసుకుని వచ్చారని వాటిని త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. గురుకుల పాఠశాలను మోడల్ స్కూల్ గా తయారు చేస్తాము అని అన్నారు. గత ప్రభుత్వంలో కాకుండా ఈ ప్రభుత్వం విద్యార్థులు విద్య పై ఫోకస్ చేస్తుంది అని , మరో 45 రోజులులో స్కూల్‌లో పర్యటించి ,విద్యార్థుల తరగతి గదులు, బాతురూమ్లు ,తదితర పరిసర ప్రాంతాలు పరిశీలిస్తామని తెలిపారు. భోజనములో నాణ్యత ఉండదని కాకపోతే మోనులో కోంత వ్యత్యసం ఉందని దాని వలన పిల్లలకు పోషక ఆహారం అందదు అని అన్నారు. ఇలాజరగకుండా చూడాలి అని ప్రిన్సిపల్‌కి ఆదేశాలు జారి చేశారు. కార్యక్రమంలో వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం .భీమిలి ఇన్‌చార్జ్ కోరాడ. రాజాబాబు, వార్డు అధ్యక్షులు పంచదార్ల. శ్రీనివాస్ ,యవత అధ్యక్షుడు గుసిడి.అవినాష్ ప్రచార కార్యదర్శి రౌతు.రాంబాబు, లండ.శంకరరావు ,గోపాల్ ప్రిన్సిపల్ దాసరి.సత్యారావు, హస్టల్ వార్డన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం

అనకాపల్లి(అగనంపూడి), జూలై 10, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎస్. రాయవరం మండలం దార్లపూడి వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువను సందర్శించనున్న నేపథ్యంలో ముందస్తు భద్రత చర్యలో భాగంగా ఏర్పాట్లపై ఎస్.రాయవరం మండలం దార్లపూడి నందు విశాఖ రేంజ్ డీఐజీ విశాల్‌గున్ని , జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ , జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సమీక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమీక్ష నిర్వహించి భద్రతా పరమైన అంశాలపై చర్చించారు. ఈసందర్బంగా విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్ని మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం ఎక్కడ రాజీ పడకుండా పటిష్టమైన భద్రతతా ఏర్పాట్లను సిద ం చేస్తున్నామన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి పటిష్టమైన గట్టి బందోబస్తు ఏర్పాట్ల చేయబోతున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి తిరుగు ప్రయాణం అయ్యే వరకూ ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో పి. జయరాం జిల్లా అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ నర్సీపట్నం సభ డివిజన్ డిఎస్పీ జీ ఆర్ ఆర్‌మోహన్ నక్కపల్లి సీఐ అప్పన్న బాబు, ఎస్ రాయవరం ఎస్సై విభీషణ రావు, తదితరులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నక్కపల్లి ఆసుపత్రి వద్ద కలకలం



నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త:

నక్కపల్లి 30 పడకల ఆసుపత్రిలో ఇంజక్షన్ల రియాక్షన్ వల్ల పేషెంట్లు అస్వస్థత గురయ్యారు. రాత్రి 8గంటల సమయంలో మండలంలోని వివిధ గ్రామలకు చెందిన పేషెంట్లు అనారోగ్య కారణాల రీత్య చికిత్స పొందుతున్నారు. వీరికి ఇవ్వాల్సిన ఇంజక్షన్లు ఇచ్చేందేకు వైద్య సిబ్బంది సిద్ధమై అన్ని వార్డులో ఉన్నవారికి సీట్లు ప్రకారం ఇంజక్షన్ ఇచ్చారు. ఇంజక్షన్ కొద్ది సమయంలో సుమారు 17మంది వరకు వాంతులు కళ్ళు తిరగడం పరిస్దితి ఎదురయ్యాయి. ఈ విషయం గమనించిన డాక్టర్ జయలక్ష్మీ, ఒకసారిగా అప్రమత్తమై సంబంధిత వైద్య సిబ్బందితో మాట్లాడారు. ఎందుకిలా జరిగిందని ఆరా తీయగా సెప్ ఎక్సమ్, మెట్రోజల్‌తో పాటు నిరంతరం ఇచ్చే ఇంజక్షన్‌స ఇచ్చామని చెప్పడంతో అస్వస్థతకు గురైన పేషెంట్లను ఆరా తీయగా మాకు ఏం జరుగుతుందో తెలియడం లేదని చెప్పారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ఉపమాక నక్కపల్లికు చెందిన అద్దూరి లోవ రాజు కొప్పిశెట్టి జగదీష్ అల్లాడ తాతారావుకు కలసి మండలపార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ బుజ్జి తదితరులుకు సమాచారం అందజేశారు. హుటాహుటిన రాష్ట హోం మంత్రి వంగలపూడి అనిత కు సమాచారం అందడంతో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. అదికారులను వైద ్యసిబ్బందిని అప్రమత్తం చేశారు. హుటా హుటిన అంబులెన్సులు ఆసుపత్రికి చేరుకున్నాయి స్థానిక హెడ్ కానిస్టేబుల్ కిషోర్ రమేష్ బంగారి హోంగార్డులు గోవిందులు చేరుకొని అస్వస్థతకు గురైన సుమారు 17 మంది వరకు పేషెంట్లను అనకాపల్లి ప్రభుత్వా సుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. బుచ్చిరాజుపేట గ్రామానికి చెందిన కొల్లు సింహాద్రి పరిస్దితి విషమంగా ఉంది ఇందులో చిన్నపిల్లలు ఐదు వరకు ఉన్నారు. ఈ విషయంపై డిసిహెచ్ శ్రీనివాస్ అసుపత్రి సిబ్బందిని అప్రమత్తం చేశారు.ఈ విషయంపై డాక్టర్ జయలక్ష్మి తో స్థానికులు మాట్లాడగా రియాక్షన్ కంట్రోల్ అవ్వడానికి వేరే డ్రగ్సు ఇవ్వడం జరిగిందని ఏ ఇంజక్షన్స్ వల్ల అస్వస్థకు గురుయ్యారు. వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. డా.జయ లక్ష్మి జిల్లా అధికా రులు డా. శ్రీనివాస్ సూచనలు మేరకు వికటించిన ఇంజక్షన్ నుంచి కోలుకునేటట్లు దానికి అవసరమైన డోసు ను ఇవ్వడమే కాకుండా ముందస్తు చర్యలో భాగంగా అనకాపల్లికి సకాలంలో పంపించడం వలన పెద్ద ప్రమాదం తప్పింది డాక్టర్ జయలక్ష్మీ, ఆసుపత్రి సిబ్బంది అదే సమయంలో ఫార్మ సిస్ట్ ఇమా మ్ కూడా బాధ్యత తీసుకొని వ్యవహరించడం వలన రోగులు కుటుంబీకుల సంతృప్తి వ్యక్తం చేశారు.

**ఆసుపత్రిక చేరుకున్న రోగులు**

ఇంజక్షన్ వికటించి అస్వస్థతకు గురైన 27 మంది రోగులు సురక్షితంగా కోల్కొని వారి వారి గృహాలకు వైద్యులు సూచన మేరకు వెళ్లిపోయారు. ఆసుపత్రికి వచ్చిన రోదులు రాత్రి సమయంలో కొంత భయంతో గురైనప్పటికి నక్కపల్లి ఆసుపత్రి వైద్యులు డా.జయలక్ష్మి సిబ్బంది తగు చర్యలు తీసికొవడం వలన సురక్షితంగా బయటపడ్డామని ఆసుపత్రికి వచ్చిన రోగులు స్థానిక విలేకరులకు తెలిపారు. అనకాపల్లి ఆసుపత్రికి సకాలంలో స్పందించి రాష్ట మంత్రి వంగలపూడి అనితమ్మ సూచన మేరకు జిల్లా కలెక్టర్ చొరవ చూపడం వల్ల ప్రాణాలతో బయటపడి వచ్చామని చేరుకున్న రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# నేడు సీఎం చంద్రబాబు రాక

యస్. రాయవరం, జూలై 10, ప్రభాతవార్త

సిఎం చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధం అయినట్లు హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొట్టమొదటి సారిగా ముఖ్యమంత్రి ఎస్. రాయవరం మండలం దార్లపూడిలో ప్యటిస్తున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా రాష్ట హోం మంత్రి అనితమ్మ ఈ పర్యటనను తీసుకున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆమె జిల్లా ఉన్నతాధికారులతో కలిసి హెలిప్యాడ్ పోలవరం ఏడమ కాలువల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గం నుంచి వచ్చే నాయకులు కార్యకర్తలు వాహనాల పార్కింగ్ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉదయం కొద్దిపాటి వర్షం కురవడంతో పనులకు ఆటంకం కలుగడంతో కొంత ఆందోళనకు గురయ్యారు. అయితే వర్షం ఆగిపోవ దంతో అధికారులు ఊపిరి పీల్చుకుని పనులు వేగవంతం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేరుకునే హెలికాప్టర్ దిగేందుకు వీలుగా దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెలిప్యాడ్ నిర్మాణాన్ని ఆర్ అండ్ బి అదికారులు యుద్ధప్రతిపదికన చేపట్టారు. పూర్తి శిధిలావస్థలో ఉన్న నర్సీపట్నం రేవుపోలవరం రోడ్డును దార్లపూడి హైస్కూల్ నుంచి పోలవరం ఎడమ కాలువ వరకతాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లా ఎస్పీ మురళీకృష్ణ అన్ని శాఖల అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. మండలశాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం జానకి శ్రీను, కొప్పిశెట్టి వెంకటేష్ నల్లపరాజు వెంకటరాజు గుర్రం రామకృష్ణతో పాటు నియోజకవర్గం స్థాయి పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# గర్జించిన ఉత్తరాంధ్ర లయన్స్

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త

లీగ్ చివరి మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన బెజవాడ టైగర్స్ ఏడు వికెట్లు కోల్పొయి 127పరుగులు చేసింది. లీగ్ పాయంట్ల పట్టికలో ఆధిఖ్యమే లక్ష్యంగా ఉత్తరాంధ్ర లయన్స్ ఆది నుంచే పట్టుబిగించింది. దీంతో టైగర్ స తొలి నాలుగు వికెట్లను 54పరుగులకే కోల్పొయింది ఓపెనర్ ధృవ్‌కుమార్ (70) మరో ఎండ్‌లో సహకారం లేక వికెట్లు కోల్పొతున్నా... అర్ధసెంటరీ నమోదు చేశారు రాహుల్ (32) తో కలిసి ఐదో వికెట్‌కు 55పరుగులు జోడించారు. వీరిద్దరూ మినహా మరే బ్యాటర్ రెండంకెల స్కోర్ చేయలేకపోయారు. ముగ్గురు ఏకంగా రనౌటై పెవిలియన్ కు చేరారు. తేజస్వి రెండు వికెట్లు తీశాడు ప్రతిగా బ్యాంటింగ్ దిగిన లయన్స్‌కు కూడా 30పురుగులకే నాలుగు వికెట్లు కోల్పొయింది ఓపెనర్ తరుణ్ 15పరుగులు చేశాడు రాహుల్ (38) శ్రీనివాస్ (40నాటౌట్) ఐదో వికెటకు 75పరుగులు జోడించారు. చివరికి మరో నాలుగు బంతులుండగానే లయన్స్ విజయ లక్ష్యాన్నందుకుంది. లీగల్ టైగర్ స ఐదు మ్యాచ్‌ల్లోనూ పాయింట్ల ఖాతా ప్రారంభించకుండానే మూడో సీజన్ ముగించింది. నాకౌట్ పోటీలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి.

# కేంద్రమంత్రి, సహాయ మంత్రికి ఘన స్వాగతం

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త

విశాఖ పర్యటనకు విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డి కుమార్ స్వామిని, కేంద్ర ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు ని విశాఖ విమానాశ్రయంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు దక్షిణి నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రులకు శాలువా వేసి ఘనంగా సన్మానించారు అనంతరం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. విశాఖ లోకసభ ఎంపీ శ్రీభరత్, రాష్ట టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, పలువురు ఎంపీలు కూటమి ఎమ్మెల్యేలు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# తాళ్లవలస పంచాయతీ సచివాలయంలో కూటమి ప్రభుత్వం వారిచే గ్రామ సభ నిర్వహణ



భీమునిపట్నం జూలై, 10, ప్రభాతవార్త

భీముని పట్నం మండలం తాళ్లవలస పంచాయతీ సచివాలయంలో బుధవారం కూటమి ప్రభుత్వం వారిచే గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి పనుల కోసం గ్రామస్తుల మధ్యలో మాట్లాడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి మండల అధ్యక్షులు డి.ఎ.ఎన్.రాజు, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బి.ఎస్.ఎన్. రాజు(సింగపూర్ బుజ్జి) , జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎరుసు సూరి రెడ్డి, గ్రామపంచాయతీ అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేత





భీమునిపట్నం జూలై, 10, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలోని డిజిటల్ అసిస్టెంట్స్ అందరూ బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంట శ్రీనివాస రావుని కలిసి వినతిపత్రం అందజేశారు. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలు, 35 ప్రభుత్వ శాఖలలో జూనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కల్పించాలని విన్నవించుకున్నారు. అర్హతలు, నైపుణ్యం కలిగిన వారిని కళాశాలల్లో, విద్యాశాఖ వద్ద కంప్యూటర్ టీచర్లుగా తీసుకోవాలని విన్నవించారు. అన్ని విషయాలు పూర్తిగా విని సానుకూలంగా స్పందించారు . ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ డిజిటల్ అసిస్టెంట్స్ అందరూ పాల్గొన్నారు.

# సిఎం పర్యటన సందర్భంగా వాహనాలు మళ్లింపు

అనకాపల్లి, జూలై, 10, ప్రభాతవార్త

ఈ నెల 11న సిఎం చంద్రబాబు ఎస్.రాయవరం మండలం, దార్లపూడి వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ సందర్శించనున్న సందర్భంగా ప్రజల సౌకర్యార్థం, అన్ని రకాల వాహనాలును మళ్లిస్తున్నామని జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మురళీకృష్ణ,ఐపీఎస్ తెలిపారు. ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే ఈ ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందనానరు. నర్సీపట్నం నుండి అడ్డురోడ్డు వెళ్లేవారు, మాకవరపాలెం, తాళ్లపాలెం మీదుగా వెళ్లాలని, కోటవురట్ల నుండి అడ్డు రోడ్డు వెళ్లేవారు పాత రోడ్డు మీదుగా రాజుపేట - మాకవరపాలెం మీదుగా వెళ్లాలని, అనకాపల్లి వైపు వెళ్లేవారు పాత రోడ్డు మీదుగా –చోడువాడ– జి.కోడూరు–మాకవరపాలెం మీదుగా వెళ్లాలని, తుని, పాయకరావుపేట వెళ్లవలసిన వారు లింగాపురం - వెంకటాపురం - తాండవ జంక్షన్ మీదుగా వెళ్లాలని, అడ్డూరోడ్ నుండీ కోటవురట్ల వెళ్లవలసిన వారు –తాళ్లపాలెంబి మాకవరపాలెం - కోడూరు - పాత రోడ్డు మీదగా వెళ్లాలని చెప్పారు. అడ్డురోడ్డు నుండీ నర్సీపట్నం వెళ్లవలసిన వారు తాళ్లపాలెం జంక్షన్ - మాకవరపాలెం మీదుగా నర్సీపట్నం వెళ్లాలని, ట్రాఫిక్ మళ్లింపు ను దృష్టిలో ఉంచుకొని సురక్షితంగా ప్రయాణం చేయాలని ప్రజలక విజ్ఞప్తి చేశారు.

# సెయిలో విలీనం లేదా ప్రభుత్వరంగ సంస్థగా విశాఖ ఉక్కు

**స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు ముందు నుంచి టీడీపీ కృషి**

**స్టీల్ ప్లాంట్ అమ్మే ప్రసక్తి లేదు**

**ఇంగ్లీష్ పేపర్లో వచ్చిన వార్త అవాస్తవం**

**ఏపీ టీడీపీ అధ్యక్షులు,ఎమ్మెల్యే పల్లా, విశాఖ ఎం పి భరత్**






గాజువాక, జూలై, 10,ప్రభాతవార్త

స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు ముందు నుంచి టీడీపీ కృషి చేస్తుందని స్టీల్ ప్లాంట్ అమ్మే ప్రసక్తి లేదని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ స్పష్టం చేసారు. బుధవారం స్టీల్ ప్లాంట్ ఎండి అతుల్ భట్‌తో పాటు ప్లాంట్ డైరెక్టర్స్‌తో స్టీల్ ప్లాంట్ పై సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి గౌడ్ గురువారం ప్లాంట్‌ను సందర్శిస్తున్న సందర్భంగా ప్లాంట్‌ను కాపాడుకునేందుకు ఏమేమి నిర్ణయాలు తీసుకోవాలి,ఏమేమి ప్లాంట్ మనుగడ కోసం అవసరం,ప్రస్తుత పరిస్థితి నుంచి ప్లాంట్ ను గట్టెక్కించేందుకు తీసుకోవలసిన నిర్ణయాలు పై బుధవారం సమీక్ష నిర్వహించారు. సీఎండీ తో రెండు గంటలు పాటు సాగిన ఈ సమావేశంలో ఎం పి భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. విశాఖ ఉక్కు హౌస్ లో పోరాటాకమిటి నాయకుల సమక్షంలో జరిగిన సమావేశంలో పలు అంశాలు పై చర్చ జరిగింది. ప్లాంట్ ముందుకు సాగాలంటే స్టీల్ మినిస్టర్ 3 వేల కోట్లు అడిగేందుకు నిర్ణయంచారు. మిగులు భూములు అమ్మితే 1000 కోట్లు వరకు సేకరంచ వచ్చని సీఎండీ అతుల్బట్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం కావాలని పల్లా అడిగిన ప్రశ్నకు..ఉక్కు సీఎండీ బదులిస్తూ గర్భం, మైన్స్ సరిపల్లి మైన్స్ లీజ్ ఇవ్వాలన్నారు. కార్మికుల జీతాలు విషయం పై సీఎండీతో పల్లా శ్రీనివాసురావు, ఎం పి భరత్ చర్చించారు. అనంతరం పల్లా శ్రీనివాస్,శ్రీ భరత్ మీడియా తో మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం అన్ని పరిశ్రమలు లాంటిది కాదని,ఇది త్యాగాలు, సెంటిమెంట్ తో కూడిన పరిశ్రమ అని దీనిని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. అయితే సెయిల్ లో విలీనం,లేదా ప్రభుత్వ రంగ పరిశ్రమగా కొనసాగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని,ఒక ఇంగ్లీష్ పేపర్లో వచ్చిన వార్త అవాస్తవం అని అన్నారు. లాభాల బాటలో ప్లాంట్ ను నడిపేందుకు అన్నివిధాలుగా కృషి చేస్తామని దానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని,కూటమి ప్రభుత్వాన్ని, సి ఎం చంద్రబాబు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ని బీజేపీ విశ్వశించాలని కార్మిక వర్గాన్ని కోరారు. స్టీల్ మినిస్టర్ తో గురువారం చర్చ జరుగుతుందని కేంద్రం నుంచి నిధులు తెచ్చేందుకు చర్యలు చెప్పడతామని అన్నారు. కార్మికులకు, నిర్వాసితులకు న్యాయం జరిగేలా టీడీపీ పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, రామచంద్ర రావు,వరసాల శ్రీనివాసరావు, రామస్వామి, వై టి దాస్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీనేత కెఎన్ ఆర్



గాజువాక, జూలై, 10,ప్రభాతవార్త

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి కుమారస్వామిని గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మర్యాద పూర్వకంగా కలిసారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సందర్శించేందుకు విశాఖకు విచ్చేసిన కేంద్ర మంత్రి కుమారస్వామిని విశాఖ విమానాశ్రయంలో బుధవారం కలిసి నియోజకవర్గంలోని పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కే ఎన్ ఆర్ తో గాజువాక బీజేపీ నేతలు తదితరులు ఉన్నారు.

# 330 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లను సాధించిన షాప్సీ

ఆరిలోవ, జూలై 10, ప్రభాతవార్త

అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న హైపర్-వేల్యూ ప్లాట్‌ఫాం షాప్సీ తన మూడేళ్ల ప్రస్థానంలో భారత్ వ్యాప్తంగా 330 మిలియన్ యాప్ డౌన్‌లోడ్స్ ఘనతను సాధించిందని షాప్సీ బిజినెస్ హెడ్ ప్రత్యూష అగర్వాల్ వెల్లడించారు. గత మూడేళ్లలో 1,300 కేటగిరీల వ్యాప్తంగా అందుబాటు ధరలో ఉత్పత్తులను అందిస్తూ, 19,000 పైచిలుకు పిన్ కోడ్‌లను కార్యకలాపాలను విస్తరించి, నగరాలు, పట్టణాల వ్యాప్తంగా 1.4 మిలియన్ల విక్రేతలకు తోడ్పాటు అందిస్తూ ఆన్‌లైన్ షాపింగ్ అనుభూతి మరింత మెరుగ్గా ఉండేందుకు షాప్సీ కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఫేవరెట్ హైపర్-వేల్యూ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌గా నిలిపిన కస్టమర్లు, విక్రేతలు భాగస్వాములతో వేడుక జరుపుకుంటున్నామన్నారు. భారత్ అవసరాలకు అనుగుణంగా అసాధారణ స్థాయిలో విలువను జోడిం చడం, కస్టమర్ ఆధారిత విధానాలను పాటించడంపై మాకున్న నిబద్ధతకు ఈ ప్రస్థానం నిదర్శనమన్నారు.

# 'లైఫ్ కంటిన్యూటీ' ఆప్షన్ అందుబాటులోకి తెచ్చిన ఐసీఐసీఐ ప్రూ ఐప్రొటెక్ట్ స్మార్ట్

ఆరిలోవ, జూలై 10, ప్రభాతవార్త

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్, అత్యధికంగా అమ్ముడవుతున్న ఐసీఐసీఐ ప్రూ ఐప్రొటెక్ట్ స్మార్ట్ పాలసీలో 'లైఫ్ కంటిన్యూటీ' ఆప్షన్ ఆఫర్ చేస్తోంది. క్లెయిమ్ మొత్తాన్ని పాలసీదారు కుటుంబం నెలవారీ ఆదాయం రూపంలో పొందేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఒక్కసారి పెద్ద మొత్తం వస్తే దాన్ని ఎలా నిర్వహిం చుకోవాలనేది అంతగా తెలియని కుటుంబాల కోసం ఇది ఉపయోగకరంగా ఉంటుంది. క్రిటికల్ ఇల్‌నెస్ అనేది తప్పకుండా తీసుకోతగిన మరో విలువైన యాడ్-ఆన్ బెనిఫిట్ కాగలదు. క్యాన్సర్, కిడ్నీలు దెబ్బతినడం, ల్యుకేమియా, పార్కిన్సన్స్ మొదలైన 34 రకాల సమస్యలకు ఇది కవరేజి ఇస్తుంది. రుగ్మత నిర్ధారణ అయినంతనే క్రిటికల్ ఇల్‌నెస్ రైడర్ కింద క్లెయిమ్ మొత్తం చెల్లించబడు తుంది. దీనితో వైద్య చికిత్సకు అవసరమయ్యే నిధులు సత్వరం అందుబాటులో ఉండగలవు. కుటుంబం పట్ల బాధ్యత నిర్వర్తించమనేది కుటుంబసభ్యుల భవిష్యత్తును సురక్షితంగా కాపాడటంపై గల నిబద్ధతకు నిదర్శనంగా ఉండగలదు. బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రణాళికకు టర్మ్ ఇన్సూరెన్స్ అనేది పునాదిరాయి వంటిదని పలువురు ఆర్థిక రంగ నిపుణులు చెబుతారు.

# మంత్రిని కలిసిన మాజీమంత్రి మణికుమారి



పాడేరు,జూలై10,ప్రభాతవార్త

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీక రించి మొదటి సారిగా పాడేరు పర్యటనకు విచ్చేన మంత్రి గుమ్మడి సంధ్యారాణిని పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆల యం వద్ద మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి మర్యాధపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రికి పూలబొకెను అందజేసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమాల్లో ఏఎన్ఎంల నియామక చర్యలు

**గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



పాడేరు,జూలై10,ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఎఎన్ఎంలను నియమించి గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు.పాడేరు జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి సంధ్యారాణి మాట్లాడారు. విద్య,వైద్యం, వ్యవసాయం, తాగునీరు, సాగునీరు రోడ్ల సమస్యలపై నిర్వహించిన అధికారుల సమా వేశంలో చర్చించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో ఎక్కడైనా ఏ సంఘటనలు జరిగినా దాని మూలాలు గంజాయి అని అంతేకాకుండా పాడేరు,అరకు ప్రాంతాల్లో గంజాయి 11 మండలాల్లో అక్కడక్కడ పండుతుందని చెబుతున్నారన్నారు.అమాయక గిరిజనులు ఈ గంజాయికి అన్యాయం అయిపోతున్నార న్నారు. సిఎం చంద్రబాబునాయుడు వందరోజుల్లో గంజాయిని నిర్మూలి,నియంత్రించాలనే ఆలోచనలో ఉన్నామన్నారు.

# భవన నిర్మాణ కార్మిక రంగానికి అండగా ఉచిత ఇసుక జీవో

**-సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం**




మధురవాడ, జూలై 10, ప్రభాతవార్త

7వ వార్డు కృష్ణానగర్‌లో భవన నిర్మాణ కార్మిక రంగానికి అండగా నిలిచి ఉచిత ఇసుక జీవోతెచ్చినందుకు ఏపీ సీఎం నారా చంద్రబాబు కు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ భవన నిర్మాణ కార్మికులతో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ ఆధ్వర యంలో పాలాభిషేకం చేయడంజరిగింది. ఉచిత ఇసుక భవననిర్మాణ కార్మిక రంగానికి ఏర్పాటు చేసినందుకు కార్మికులందరూ కూడా పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో కార్మికుల ముఠామేస్త్రి అప్పన్న భీమిలి నియోజకవర్గం ఐటిడిపి ప్రధాన కార్యదర్శి జేపి రాజు, టీడిపి నాయకులు కాశీ, మురళి అచ్చుతరావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 28న సత్యసుమధురాలు సినీ సంగీత విభావరి

జగదాంబ, జూలై 10, ప్రభాతవార్త

సత్యసుమధుర స్వరాలు సంగీత సంస్థ ఆధ్వర్యంలోఈనెల 28వ తేదీ సాయంత్రం 6గంటలకు డాబాగార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రం మినీ హాల్లో 'మల్లెపూల మా రాణికి హేపి బర్త్‌డే టు యు' శీర్షికన హిందీ, తెలుగు సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపకుడు, గాయ కుడు పి.బి.ఖాన్ తెలిపారు. గాయణిమణి సత్యవతి పుట్టినరోజు వేడుకలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

ఆనందపురం, జూలై 10, ప్రభాతవార్త

మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి భీమిలి కోర్టు బుధవారం జరిమానా విధించింది. ఇటీవల ఆనందపురం ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 11మంది పై కేసులు నయోదు చేశారు. ఈమేరకు భీమిలి 15వ అదనపు మెట్రో పాలిటిన్ మెజిస్ట్రేట్ డి సౌజన్య ఒక్కొక్కరికి రూ. 10వేలు చెప్పొన జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

# నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, జూలై 10, ప్రభాతవార్త

మండలంలోని సొంట్యాం మామిడిలోవ సబ్‌స్టేసన్ లో మరమ్మత్తు పనులు చేపడుతున్న దృష్ట్యా గురువారం నాలుగు గ్రామాలకు విదుయత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సురేష్ కుమార్ తెలిపారు. రామవరం గంగసాని అగ్రహారం మామిడిలోవ, గండిగుండం గ్రామాలకు ఉదయం 8గం.ల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

# ఘనంగా భారత్ వికాస్ పరిషత్ వ్యవస్థాపక దినోత్సవం



విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త

జాతీయ సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ భారత్ వికాష్ పరిషత్ వ్యవస్థాపక దినోత్సవం, పక్షోత్సవాల ముగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ ఆచార్య జీఎస్ఎన్ రాజు హాజరై మాట్లాడుతూ విద్యార్దిని విద్యార్థులను దేశభక్తి కలిగిన భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు భారత్ వికాస్ పరిషత్ భారత దేశ స్థాయిలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించి బీవీపీ సంస్థ అభివృద్ధికి దోహదపడుతున్న సభ్యులను అభినందించారు. బివిపి జాతీయ స్థాయి ప్రతినిధి రమేష్ చంద్ జైన్ మాట్లాడుతూ ఏపీలో 1987లో విశాఖలో మొట్టమొదటి శాఖగా తెలిపారు. భారత్‌వికాస్ విశాఖపట్నం శాఖను స్థాపించిననాటి నుంచి నేటి వరకు నిస్వార్థమైన సేవలందించిన వారందరినీ అతిథుల చేతుల మీదుగా ఘనంగా శాలువాతో సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విశాఖ ప్రాంత్ అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు, ప్రాంతీయ స్థాయి ప్రతినిధి ఎంవివి సత్యనారాయణ, ర్టాష్ట మీడియా ఇంచార్జి ప్రముఖ అధ్యాత్మివేత్త ఎంవి రాజశేఖర్ బివిపి విశాఖ శాఖ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ కార్యదర్శి భాస్కరావు, కోశాధికారి జివిస్ వి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# భీమ్‌నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం సందర్శించిన డా.పి జగదీశ్వరరావు



మధురవాడ, జూలై 10, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు పట్టణ ఆరోగ్య కేంద్రం భీమ్‌నగర్‌ను సంద ర్శించి అక్కడ జరుగుతున్న పిఎంఎస్ఎంఏ కార్యక్రమం మాత శిశు ఆరోగ్య సేవలు గురించి ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాలను అడల్ట్ బిసిజి వాక్సిన్, సెషన్ ప్లానింగ్ లబ్ధిదారుల జాబితా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఎనిమియా మీద ఎన్ఎన్ ఎంఎస్, ఆశా కార్యకర్తలు సూపర్ వైజర్స్‌ను లబ్దిదారులను గుర్తించి ప్రతీ గర్భిణీ స్త్రీకు ఐరన్ మాత్రలు అందజేయాలని తెలిపారు. తదుపరి ఎన్ఎంఎస్ ఆశాకార్యకర్తలుకు వైద్యాధికారులకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడలని సి-సెక్షన్ ప్రసవాలు నివారించాలని ఆరోగ్య సిబ్బంది అందరు సమయపాలన పాటిం చాలని ముఖ్యంగా స్టాప్ డయేరియా ప్రోగ్రాం మీద ప్రజలందరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రాబో యే వర్షాకాలం కాబట్టి కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని ప్రతీ శుక్రవారం డ్రై డే ఫ్రై డే పాటించాలని తెలిపారు. పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, నాగభూషణం ఎంపిహెచ్ఈవో ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారం కేసులో దోషికి 20 ఏళ్ళ జైలు

**సంచలన తీర్పు చెప్పిన విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు**

విశాఖ క్రైమ్, జూలై, 10,, ప్రభాతవార్త

బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి 20 ఏళ్ళ జైలు శిక్ష విధిస్తూ విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది బుధవారం సంచలన తీర్పు చెప్పారు . వివరాలు ఇలా ఉన్నాయి .. గత ఏడాది ఏప్రిల్ నెలలో ఆరిలోవ పోలీసుస్టేషన్ ప్రాంతానికి చెందిన తొమ్మిదేళ్ల బాలికను గొనేల సాయి కిరణ్ అనే వ్యక్తి పొదల్లో కి తీసుకొని వెళ్ళి అత్యాచారానికి పాల్పడ్డాడు .. దీంతో బాధిత బాలిక తల్లిదండ్రులకు తెలియాజేయడంతో ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో పోలీసులు సీసీ కెమెరాలు ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్పెషల్ ఫోక్సో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టు అన్ని కోణాల్లోనూ సమగ్ర విచారణ జరిపింది.. గొనేల సాయి కిరణ్ నేరం చేసినట్టు నిరూపితం కావడంతో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది బుదవారం ముద్దాయికి 20 ఏళ్ల జైలు శిక్ష,రూ . 12 వేలు జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితురాలికి 3లక్షల 50 వేల రూపాయలు నష్ట ప రిహారం చెల్లించాలని పేర్కొన్నారు. ముద్దాయికి కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ పోక్సో పీ.పీ కరణం కృష్ణ , కేసు ట్రయిల్ జరగడంలో పురోగతి చూపించిన కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ దిశ ఏసిపి దిశ ఏసిపి వివేకానంద, సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ డా.ఏ.శంఖబ్రత బాగ్చిఅభినందించారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

భోగాపురం, జూలై 10 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బుధవారం పరిశీలించారు. గురువారం మధ్యాహ్నం ముఖ్య మంత్రి చంద్రబాబు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టు ప్రాంతంలో కలెక్టర్ పర్యటించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ దీపికా పాటిల్‌తో చర్చించారు. ఇప్పటికే నిర్మితమైన రన్‌వేపై ఏర్పాటు చేస్తున్న హెలీప్యాడ్ స్థలాన్ని ముందుగా కలెక్టర్ పరిశీలించారు. అక్కడి నుంచి ఎక్స్‌పీరియన్స్ సెంటర్ వద్దకు చేరుకుని వివిధ శాఖాధికారులతో మాట్లాడారు. ఫొటో ఎగ్జిబిషన్, విఐపి లాంచ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. వర్షకాలం కావడంతో జెర్మన్ హెంగర్లతో పటిష్టమైన షెడ్లను నిర్మించాలని సూచించారు. అనంతరం టెర్మినల్ భవనం వద్దకు చేరకుని ఏర్పాట్లపై సమీక్షించారు. టెర్నినల్ భవన నిర్మాణ పనుల పరిశీలన అనంతరం అక్కడే ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడతారని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తొలిసారిగా ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీల్లేదని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్పీ దీపికా పాటిల్, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ఆర్డీఒ ఎం.వి సూర్యకళ, జడ్పీ సీఈఓ శ్రీదర్‌రాజు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.బాస్కరరావు, పోలీసు, ఆర్.అండ్‌బి. అధికారులు, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్ ప్రాజెక్టు హెడ్ రామరాజు, ఈ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ పింఛన్ దారులకు కనీస పింఛన్ తొమ్మిది వేలకు పెంచాలి

గరివిడి, జూలై 10 ప్రభాతవార్త :



భవిష్యనిధి పింఛన్ దారులకు కనీస పింఛన్ తొమ్మిది వేలకు పెంచాలని ఈపీఎఫ్ పింఛన్‌దారుల సంఘం, సిఐటియు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయం కార్యాలయం ఎదుట కార్మికుల కోర్కెల రోజు సందర్భంగా కార్మికుల కోర్కెలు నివేదిస్తూ నిరసన కార్యక్రమం సిఐటియు, భవిష్యనిధి పింఛన్‌దారుల సంఘ ప్రతినిధులు ఆధ్వర్యంలో జరిగింది. నిరసనలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నాయకులు దుయ్యబట్టారు. భవిష్యనిధి పింఛన్‌దారులకు కనీస పింఛన్ తొమ్మిది వేలకు పెంచాలన్నారు. కరువు భత్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉచిత వైద్యం అందివ్వాలని కోరారు. తహశీల్దార్‌కి వినతిపత్రం అందించిన నాయకులు కేంద్ర ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలని కోరారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు టి.వి రమణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంబళ్ల గౌరినాయుడు, పిఎఫ్ పించన్ దారుల సంఘ నాయకులు ఓ.ఎస్.ఎస్ మూర్తి, షేక్ సలీం, మైన్ నాయకులు కరణం సన్యాసినాయుడు, పాపినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో పలు లాభాలు

గరుగుబిల్లి, జూలై 10 ప్రభాతవార్త :



మండలంలోని నందివాని వలస గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మరడాన సరస్వతమ్మ, అప్పలనాయుడు, ప్రదీప్ తదితర రైతులు నవధాన్యాలు సాగును డిపిఎం పి.షణ్ముఖ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా సకల జీవరాశులకు, ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు పలు లాభాలు లబిస్తాయని తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడులు నవధాన్యాలు 20 నుంచి 30 రకాల వేసి 40 రోజులు లోపు భూమిలో కలియ దున్నడం వల్ల భూమి సారవంతం చెందడంతో పాటు, రైతు మిత్రులు అయిన వానపాములు, మేలు చేసి సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని, రాష్ట్ర ప్రభుత్వం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, వారి స్థితి గతులు మార్పు చెందడానికి, పెట్టుబడులు తగ్గించడానికి ప్రయత్నాలు చేయడం రైతులు ఆదరించడం జరుగుతుందని, భావితరాలకు మంచి శుభ సూచకమన్నారు. ఏ గ్రేడ్ పంటల నమూనాలో ఏడాది పొడవునా ఒక కుటుంబానికి కావాల్సిన అనిన రకాల పోషకాలు కలిగిన పంటలు లభిస్తాయన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల ఆదాయ వ్యయాలు దిగుబడులపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎ జి.అన్నపూర్ణ, అప్పలనాయుడు, రైతులు ప్రదీప్, అప్పలనాయుడు, సన్యాసినాయుడు, గ్రాడ్యుట్ ఫార్మర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు

బాడంగి, జూలై 10 ప్రభాతవార్త :



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్.ఎం దత్తి సత్యనారాయణ కొత్తగా దివ్యాంగ విద్యార్థికి ఆడ్మిషన్ ఇచ్చిన సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల బోధనకు ప్రత్యేక ఉపాధ్యాయుడు ఉన్నారని, దివ్యాంగులకు విద్యతో పాటు ప్రభుత్వం అనేక రకాల రాయితీలు, అలవెన్స్‌లు ఇస్తూ పదోతరగతిలో పది మార్కులకే పాస్ సౌకర్యం ఉన్నాయని కాబట్టి బడిబయట ఉన్న 18 ఏళ్ళలోపు దివ్యాంగ విద్యార్థులకు మూడు నుంచి పదోతరగతి వరకు మా పాఠశాలలో ప్రవేశం కల్పిస్తామని వీరితో పాటు సాధారణ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షన అందిస్తున్నామని గత ఏడాది నలుగురు ట్రిపుల్ ఐటికి, ఎస్ఎం.ఎస్.ఎస్స్కాలర్లు ఎంపికయ్యారని టెన్త్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. కాబట్టి విద్యార్థులు బాడంగి జడ్పీ పాఠశాలలో చేరాలని కోరారు. స్థానిక ఎంపటిసి దేవరాపలి శ్రీను, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ చట్టాలు తక్షణమే రద్దు చేయాలి

సాలూరు, జూలై 10 ప్రభాతవార్త :



కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని దేశవ్యా ప్తంగా ఆందోళనలో భాగం గా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ చేపట్టారు. బుధవా రం ఉదయం మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని నిరసన తెలియజేశారు. అనంతరం అంగన్వాడీలు, సిహెచ్‌డబ్ల్యు ఆశవర్కర్లు, ఎం.డి.ఎం వారి సమస్యలతో కూడిన వినతిపత్రం సి.ఎస్.డి.టి రంగారావుకు అందజేశారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ దేశంలో ఉన్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు చేయాలని అలాగే సిహెచ్‌డబ్ల్యు మున్సిపల్ కార్మికుల బకాయిపడిన జీతాలు వెంటనే చెల్లించాని ఇలా అనేక సమస్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శశికళ, నారాయణమ్మ, పుష్ప, సామయ్య, రాముడు, శంకరరావు, లక్ష్మి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## క్రానికల్ కార్యాలయంపై దాడికి ఎపియుడబ్ల్యుజె ఖండన

విజయనగరం, జూలై 10 ప్రభాతవార్త ప్రతినిధి :

విశాఖపట్నంలో డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై విద్యార్థి సంఘం కార్యకర్తలు చేసిన దాడిని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు విజయనగరం జిల్లా శాఖ ఖండించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అంశపై వచ్చిన వార్తకు నిరసనగా తెలుగునాడు విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు కొందరు విశాఖలోని డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై రాళ్ల విసిరి సంస్థ బోర్డును తగుల బెట్టడం దిగ్భ్రాంతి కలిగించిందని ప్రకటనలో పేర్కొన్నారు. దీనిని పత్రికా స్వేచ్ఛపై దాడిగా పరిగణించి, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని యూనియన్ అధికార యంత్రాంగాన్ని కోరింది. పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా తమ కార్యకర్తలను అదుపు చేయాలని విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులకు యూనియన్ విజ్ఞప్తి చేసింది.

## విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య కార్డు

పార్వతీపురం, జూలై 10 ప్రభాతవార్త :




విద్యార్థుల సమగ్ర ఆరోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. ఆరోగ్య పరిరక్షణ నిరంతర పర్యవేక్షణకు సమగ్ర ఆరోగ్య కార్డులు జారీ చేసేందుకు కార్డులు సిద్ధం చేయాలన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, జిసిసి తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనాభ్యుదయం జరగాలన్నారు. సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కుటుంబం ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయాలని ఆయన చెప్పారు. జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి జీవనోపాధి కార్యక్రమాలు విస్తృతంగా4 చేపట్టాలని చెపాపరు. కుటీర పరిశ్రమలు పెద్దఎత్తున జరగాలని ఆయన అన్నారు. చినన పరిశ్రమ మాదిరిగా ఉండాలని ఆయన సూచించారు. స్నానపు సబ్బులు, బట్టలు ఉతికే సబ్బులతో సహా అటవీ సంపదతో వివిధ రకాల ఉత్పత్తులు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత వంటి అంశాలపై దృష్టి సారించడం మాత్రమే కాకుండా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. మధ్యాహ్నభోజన పథకం పక్కాగా అమలు చేయాలని విద్యార్థులకు మెనూ విధిగా పాటించాలన్నారు. పాఠ్యపుస్తకాలు, కిట్లు యూనిఫాంలు ప్రతి విద్యార్థికి అందించాలన్నారు. సీతంపేట ఐటిడిఎ ఏపీఓ జి.చినబాబు, పార్వతీపురం ఐటిడిఎ ఏసీఒ ఎ.మురళీధర్, ఏఏఒ ప్రసాద్, జీసీసీ డివిజనల్ మేనేజర్ వి.మహేంద్రకుమార్ పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులు పేదలపై తప్పుడు కేసులు ఆపాలి

మక్కువ, జూలై 10 ప్రభాతవార్త :




తారుమామిడి గ్రామంలో పేదలు కట్టుకుంటున్న పేదలపై తప్పుడు కేసులు ఆపాలని మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తూరుమామిడిలో ర్యాలీ, నిరసన చేశారు. ఈ సందర్భంగా జిల్ల కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ మక్కువ మండలం తూరుమామిడి గ్రామంలో 1995 -2019లో పేదల, వృత్తిదారులకు సర్వే నెంబర్‌లో 71లో సబ్ డివిజన్ చేయకుండా పట్టాలు మంజూరు చేశారని అన్నారు. పట్టాలు ఇచ్చిన స్థలాల్లోనే హైస్కూల్ కట్టడం కోసం సుమారు ఒక ఎకరం భూమి కేటాయించారన్నారు. పట్టాదారలు ఎక్కడ కట్టాలో తెలియక ఎవరికి నచ్చిన దగ్గర కట్టుకున్నారన్నారు. అందరిలాగే చీపురు మహలక్షి బొద్దాన గంగ, బొడ్డాన పైడమ్మ, బొడ్డాన లక్ష్మి ఇళ్ల కట్టుకోవడానికి ప్రయత్నం చేస్తే రెవెన్యూ అధికారులు పేదలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. ఇది అన్యాయమన్నారు. ఇప్పటికైన పేదలపై తప్పుడు కేసులు ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే తూరుమామిడి గ్రామంలో సర్వే నెంబర్ 71/4లోఐదు సెంట్లు భూమిని రైతుభరోసా కేంద్రం కట్టడానికి కేటాయించారని గత సంవత్సర కాలంగా స్థలం ఉన్నప్పటికీ ఇంజనీరింగ్ అధికారులు రైతుభరోసా కేంద్రం నిర్మాణం చేయలేదని రైతుభరోసా కేంద్రం లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుభరోసా కేంద్రం నిర్మాణం చేయాలని లేకపోతే రైతులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు రెడ్డి ఈశ్వరరావు, జిల్లా సహయ కార్యదర్శి శ్రీనివాసరావు, సీపీఎం పార్టీ మక్కువ మండల నాయకులు ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల సీతారాం, అల్లు ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో లోపాలను గుర్తించేందుకు సామాజిక తనిఖీలు

గరుగుబిల్లి, జూలై 10 ప్రభాతవార్త :




ఉపాధి హామీ పథకం పనుల్లో లోపాలను గుర్తించేందుకు సామాజిక తనిఖీలను నిర్వహించడం జరుగుతోందని పార్వతీపురం మన్యం జిల్లా డుమా ప్రాజెక్టు డైరెక్టర కె.రామచంద్రరావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డుమా పి.డి రామచంద్రరావు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులకు సంబందించి సామాజిక తనఖీ బృందం సభ్యులు లోపాలను గుర్తిస్తే సంబందిత అధికారుల నుంచి రికవరీ చేయడం జరుగుతంఉదన్నారు. పలు గ్రామ పంచాతీ నుంచి ఉపాధిహామీ పథకం కార్యాలయం కు వేతనదారుల వేలిముద్రల ఏలకుండా మస్తర్లు రావడం గుర్తించారు. దీనిపై పిడి రామచంద్రరావు మాట్లాడుతూ ఇకపై వేతనదారులకు సంబందించిన పూర్త సంతకాలు, వేలిమంద్రులు కార్యాలయానికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ క్షుదు ఉరిటి రామారావు, ఉమ్మడి జల్లాల పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు, డుమా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ గంద్రేడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక విధానం మార్చడంతో భవన కార్మికులకు లబ్ది

బొబ్బిలి, జులై 10 ప్రభాతవార్త :



నూతన ఇసుక విధానంతో భన నిర్మాణ కార్మికులు అబివృద్ధి దిశలో పయనిస్తారని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) అన్నారు. గత ఆరేళ్లుగా సామాన్య ప్రజలు సొంత ఇంటి కల నెరవేర కుండానే ఇసుకకు ఆనేక ఆంక్షలు విధించారని దీంతో భననిర్మాణం పూర్తిగా కుప్పకూలి పోయిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నూతన ఇసుక విధానం ద్వారా అన్నివర్గాలు ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందన్నారు. అక్రమంగా ఏపార్టీవారైనా ఇసుక రవాణ చేస్తే వారిపై చర్యలు తీసుకొండన్నారు.

### ఎమ్మెల్యే టిడ్కో ఇళ్ళను సందర్శిన.......

బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) రామందొరవస గ్రామంవద్ద గత తెలుగు దేశం పార్టీ ప్రారంభిన టిడ్కో ఇల్లు రివర్స్ టెండరింగ్ పేరుతో ఇల్లుని లబ్దిదారులకు అందజేయడంలో నిర్లక్ష్యం చేసారని అన్నారు.ఇళ్ళులేక సొమ్ము రాక అనేక లబ్ధిదారులు నానాఅవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యకు తొందరలా పరిస్కారం తెస్తామని అన్నారు. ఇళ్ళనిర్మాణం పనులు తొందరగా పూర్తి చేసి లబ్ధిదారులు అందజేయుటు అధికార్లు పూర్తి కృషిచేయాలని అన్నారు.

## ప్రజాభిష్టాం మేరకే టోల్‌గేట్

### జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్

విజయనగరం, జూలై 10 ప్రభాతవార్త ప్రతినిధి :



ఎన్.హెచ్ 26 జాతీయ రహదారిపై జొన్నాడ వద్ద నిరా ్మణంలో ఉన్న టోల్‌గేట్‌పై ప్రజల నుంచి అసంతృప్తి వ్యక్తం అవుతున్న దృష్ట్యా ప్రజాభీష్టం మేరకే టోల్‌గేట్ ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. బుధవారం ఆయన చాంబర్‌లో ఎం.పి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి సంబందిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జొన్నాడ వద్ద టోల్‌గేట్ ఏర్పాటు చేయడంలో జరిగిన అగ్రిమెంటు కాపీలను, గజెట్ కాపీలను కలెక్టర్ పరిశీలించారు. నిబంధనలను అనుసరించి చేశారా లేదా జొన్నాడ వద్ద ఎందుకు టోల్‌గేట్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని కలెక్టర్ అదికారులకు ప్రశ్నించారు. జాతీయ రహదారుల పి.డి ప్రభాత్ రంజన్ మాట్లాడుతూ వివరాలన్నింటినీ సమర్పించడానికే రెండు రోజులు గడువు కోరారు. వివరాలను సమర్పించిన తరువాత మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జె.సి కార్తీక్, ఆర్డీఒ సూర్యకళ, జాతీయ రహదారుల ఈఈ శ్రీనివాసులు, తహశీల్దార్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల వెంపటాపు ఆశయాలతో పోరాటాలు చేయాలి

కురుపాం, జూలై 10 ప్రభాతవార్త :



గిరిజన ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించిన వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం ఆశయాలకు అనుగుణంగా ప్రజలు, రైతులు సమస్యలపై అనునిత్యం పోరాటం చేయాలని మాజీ సమితి అధ్యక్షురాలు గిరిజన నాయకురాలు వెంపడాపు భారతి అన్నారు. బుధవారం మండలంలో గుమ్మ గ్రామం వద్ద వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసంలా వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులలో చైతన్యం నింపి శ్రీకాకుళం సాహిత రైతాంగ పోరాటానికి ఊపిరి నింపిని వారిని వారి ఆశయాలను మరువరాదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కోరంగి మన్మధరావు, పలువురు గిరిజన నాయకులు మాజీ సర్పంచ్‌లు మాట్లాడారు. అధిక సంఖ్యలో గిరిజనులు ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు సిపిఐ, సీపీఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## సీఎంఆర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జూలై 10 ప్రభాతవార్త :



విశాఖలోని సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ తల్లి అనారోగ్య కారనంగా ఆదివారం మృతి చెందడంతో ఎమ్మెల్యే కోళ్ళ లలతకుమారి సీఎంఆర్ కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. అనంతరం మృతురాలి చిత్రపటం వద్ద ఆమెకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

నెల్లిమర్ల, జూలై 10 ప్రభాతవార్త :



సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సిబ్బందికి మే, జూన్ నెలలకు సంబంధించిన రావాల్సిన బకాయి వేతనాలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని నెల్లిమర్ల ఎంఆర్‌సిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష సిబ్బంది డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక ఎంఆర్‌సి భవనం వద్ద బుధవారం పలు డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదరి ్శంచారు. సమ్మె కాలం జీతంతో పాటు సమ్మె కాలంలోని హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అన్ని విభాగాలకు ఎంటిఎస్ వర్తింప చేయాలని , నూతన డిఎస్‌సిలో వెయిటేజీ ఇవ్వాలని , ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కంట్రాక్టు పద్ధతిలోనికి మార్పు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గెస్ట్ , డైలీ వేజ్ సిబ్బందిని వెంటనే రెన్యువల్ చేయాలని, పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని, కరువు భత్యం, ఇంటి అద్దె సౌకర్యం, గ్రాట్యుటీ సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సామాజిక భద్రత పథకాలు ఇపిఎఫ్, ఇఎస్ఐ లను అమలు చేయాలని,ఖాళీ పోస్టులను భర్తీచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్,అక్కౌంటెంట్,ఐఇఆర్‌పిలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

గజపతినగరం, జూలై 10 ప్రభాతవార్త :




అంగన్‌వాడీ కోర్కెల దినాన్ని పునస్కరించుకుని గజపతినగరం మండలంలోని అంగన్‌వాడీలు బుధవారం స్థానిక ఎన్‌జిఒ హోమ్ నుంచి ర్యాలీగా వచ్చి ఐసడిఎస్ ప్రొజెక్టు ఆఫీస్ వద్ద ధర్నా చేశారు . అనంతరం సిడిపిఒ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు వి.లక్ష్మి, ప్రోజెక్టు కమిటి కార్యదర్శి పి.జ్యోతి, సెక్టార్ లీడర్లు బి.సౌజన్య, జి.సన్యాసమ్మ, రాములమ్మ, రమణమ్మ, వాణి గణపతి, నారాయణమ్మ, పద్మ అప్పలనరసమ్మ తదితరులు పాల్గొన్నారు

## కార్మిక వ్యతిరేక విధానాలు ఆపాలి : సిఐటియు

మక్కువ, జూలై 10 ప్రభాతవార్త :




మక్కువ తహశీల్దార్ కార్యాలయం వద్ద కార్మికుల నిరసన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి కార్మికులకు వ్యతిరేకంగా ఉనన లేబర్ కోడ్ పట్టాలను రద్దు చేసి కార్మిక వర్గానికి కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన క్యాక్రమంలో స్కీం వర్కర్లకు రిటైర్మెంట్ సందర్భంగా సగం జీతం పెన్షన్‌గ ఇవ్వాలని ఉద్యోగ భద్రతి కల్పించి స్కీం వర్కర్లందరిక ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టాలన్నారు. విఆర్ఎలకు గత ప్రభుత్వం రికవరీ చేసిన డిఎస్ జీతంతో కలిపి చెల్లించాలని కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేయాలన్నారు. మధ్యాహ్నభోజనం కార్మికులకు పెరిగిన రేట్లు తగ్గట్టు గా మెస్‌చార్జీలు పెంచాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి.కృష్ణ, అంగన్వాడి యూనియన్ నాయకులు పద్మావతి, సుశీల, పార్వతి, అలేఖ్య రేవతి, కాంచన, జ్యోతి, విఆర్ఎల కమిటీ సభ్యులు రాజారావు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## గురువారం చంద్రబాబు నాయుడి రాక

విజయనగరం, జూలై 10 ప్రభాతవార్త ప్రతినిధి :



భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులను పరిశీలించేందుకు సీఎం నారా చంద్రబాబునాయుడు గురువారం రానున్నారు. ఈ నేపథ్యంలో భద్రత, బందోబస్తు ఏర్పాట్లను విశాఖ రేంజ్ డిఐజి విశాల్‌గున్ని, జిల్లా ఎస్పీ ఎం.దీపిక స్వయంగా సందర్శించి పరిశీలించారు. అనంతరం బందోబస్తు, భద్రత విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎం.దీపిక, డిఐజి విశాల్ గున్ని భద్రతా విధులపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎఎస్పీ ఆస్మపర్జీస్, పార్వతీపురం ఎఎస్పీ సునీల్‌సోరేసి, పలువు డిఎస్పీలు సిఐలు ఆర్ఐలు ఎస్.ఐలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు చేసింది తక్కువ...చెప్పింది ఎక్కువ...!. : టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున

విజయనగరం, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి



గత ఐదేళ్ళ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున విమర్శించారు. వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకులు చేసింది తక్కువ...చెప్పింది ఎక్కువ అని ఆక్షేపించారు. బుధవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ళలో వైసీపీ నాయకులు ఉత్తరాంధ్రా మీద ఏదో ప్రత్యేక ప్రేమ ఉన్నట్లు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారే గానీ చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రాలో అభివృద్ధి గానీ సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రగతి గానీ అస్సలు లేదన్నారు. అందుకే ప్రజలు వాళ్ళని ఇటీవలి ఎన్నికల్లో ఇంటికి పంపించారని అపహాస్యం చేశారు. అయితే, చంద్రబాబు నాయుడు సీఎం అవ్వగానే రాష్ట్రంతో పాటు ఉత్తరాంధ్రాపై ప్రత్యేక దృష్టి సారించారని చెబుతూ ఈమేరకు ప్రతీ శాఖ మీదా సమీక్ష నిర్వహిస్తూ అస్తవ్యస్థంగా మారిన వ్యవస్థలను ఒక గాడిలో పెడుతున్నారని నాగార్జున పేర్కొన్నారు. ఈ క్రమంలో భాగంగానే చంద్రబాబు సీఎం అయిన తర్వాత తొలిసారిగా విజయనగరం జిల్లాకి, ఉత్తరాంధ్రాకి వస్తున్నారని తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా చంద్రబాబు భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించడంతో పాటు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం కూడా నిర్వహిస్తారని వివరించారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలకాలని నాగార్జున ఈ సందర్భంగా పార్టీ వర్గాలకు పిలుపునిచ్చారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయ నిర్మాణాన్ని శర వేగంగా పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు ఐవీపీ రాజు, కర్రోతు బంగార్రాజు, బొద్దల నరసింగరావు, కంది మురళి కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, జూలై 10ప్రభాతవార్త



మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత ముప్పవరపు వెంకయ్యనాయుడును బుధవారం విశాఖపట్నం ఆయన నివాసంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతిని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు, తిరుపతిపాలేం సర్పంచ్ ఆకుల రవి, నాయకులు లంక నారాయణరావు, రౌతు శ్రీనివాసరావు, టొంపల అప్పలరాజు, కొమర లక్ష్మణరావు, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, జూలై 10ప్రభాతవార్త



రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని రావాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన ఆసుపత్రిలో ఉన్న రోగులను పరామర్శించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించి ప్రభుత్వ వైద య్యంపై ప్రజలకు విశ్వాసం పెరిగేలా చూడాలని సూచించారు. అనంతరం ఆయన ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీలో వైద్యాధికారులు, తెదేపా, బీజేపీ సీనియర్ నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు, డీజీఎం ఆనందరావు, మండపాక కనకారావు, లంక ప్రభాకరరావు, లంక అప్పలనాయుడు, డాక్టర్ రెడ్డీస్ పరిశ్రమ ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

## మిజోరం గవర్నర్‌ను కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, జూలై 10ప్రభాతవార్త



మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబును బుధవారం విశాఖపట్నం ఆయన నివాసంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గవర్నర్‌ను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. అనంతరం సెయిల్ డైరెక్టర్, బీజేపీ ఎపి జనరల్ సెక్రటర్ కాశీ విశ్వనాధ్‌రాజును విశాఖపట్నం తన నివాసంలో ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు, తిరుపతిపాలేం సర్పంచ్ ఆకుల రవి, నాయకులు లంక నారాయణరావు, రౌతు శ్రీనివాసరావు, టొంపల అప్పలరాజు, కొమర లక్ష్మణరావు, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో 68 మందికి పరీక్షలు

### 35 మందికి ఆపరేషన్‌లకు ఎంపిక

సంతబొమ్మాళి, జూలై 10 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో బుధవారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 68 మందికి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 35 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరం ఉన్నందున శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించారు. జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆప్టికల్స్ ఆవరణలో జరిగిన ఈ శిబిరంలో ఆప్తాలమిక్ వైద్యులు శివప్రసాద్ రోగులకు కంటిపరీక్షలు నిర్వహించారు. అలాగే శ్రీ వెంకటేశ్వర ఆప్టికల్స్ సంస్థ ప్రతినిధి అల్లు కోమలి రోగులకు సేవలందిచారు. ఈ శిబిరంలో అల్లు రమేష్‌కుమార్, శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ టి.రామారావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డీజీపురం సచివాలయంను ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

కంచిలి, జూలై 10 ప్రభాతవార్త



మండల పరిధిలో గల డీజీపురం సచివాలయంను ఎంపీడీఓ వి.నీరజ ఆకస్మిక తనిఖీ చేసి సచివాలయం ఉద్యోగులందరూ విధిగా సమయపాలన పాటించాలని సచివాలయం ఉద్యోగులందరు సచివాలయం పరిధిలో ప్రజలకు పౌర సేవలు సకాలంలో అందించాలని, విధుల్లో ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని సచివాలయం ఉద్యోగులను ఆదేశించారు. అనంతరం డీజీపురం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కె.వంశీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించాలి



కంచిలి, జూలై 10 ప్రభాతవార్త

గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిరుపేద లబ్ధిదారులకు జూనియర్ కాలేజీ వెనుక వైపు అబ్దుల్ కలాం కాలనీ పేరుతో 145 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు అందజేశారు. తర్వాత వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాలనీవాసులకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయకుండా ఉండటం వలన కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ సౌకర్యం ఏర్పాటు కోసం ఎన్నోసార్లు పంచాయతీ అధికారులకు, మండల స్థాయి అధికారులకు అప్పటి ప్రజాప్రతినిధులకు ఎన్నోసార్లు చెప్పినా సమస్య పరిష్కరించలేదు. కాని తెలుగుదేశం ప్రభుత్వం మళ్లీ ఏర్పడడంతో కాలనీ వాసులంతా శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు కుమారుడు మాదిన ప్రదీప్‌కుమార్‌తో కలిసి కవిటి ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి అబ్దుల్ కలాం కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు.



**ఎస్ఆర్‌సి పురం గ్రామంలో బుధవారం మండల నాయకులు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో కిట్లు పంపిణీ చేయడం జరిగింది.**

**ప్రభాతవార్త-కంచిలి**

## చవ్వాకులపేటలో ఇసుక అక్రమ రవాణా

### -చోద్యం చూస్తున్న అధికారులు

ఆముదాలవలస, జూలై 10 ప్రభాతవార్త



మండలంలోని చవ్వాకులపేటలో ఉన్న ఇసుక ర్యాంపు నుంచి ఇసుక అక్రమంగా రాత్రి సమయంలో తరలించుకుపోతున్నా అడిగే నాధుడు కరువయ్యారని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల టీడీపీ ప్రభుత్వం నూతన ఉచిత ఇసుక పాలసీ పెట్టడంతో ఇసుక అక్రమదారులు ఈ అక్రమ రవాణాకు ఆజ్యం పోసారు. గత వారం రోజులు నుంచి శ్రీకాకుళం రూరల్ మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు చవ్వాకులపేట ఇసుక ర్యాంపు నుంచి అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారు. గతంలో వీళ్లిద్దరూ మట్టి మాఫియా చేపట్ట అక్రమంగా రాత్రి సమయంలో చెరువు గర్భాలను, నదుల గర్భాలను జెసిబిలతో మట్టిని తవ్వి శ్రీకాకుళంలో ఉన్న గ్రామాలకు ఇటుక బట్టీల నిమిత్తం మట్టిని తరలించి సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పురుషోత్తపురం అవధానుల చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలించి ఆ చెరువు రూపురేఖలు లేకుండా చేసిన ఘనత వీరికే చెందిందని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. పగలు ఏఏ ప్రాంతాల్లో మట్టికి అనుకూలంగా ఉందో చూసి రాత్రి సమయంలో జెసిబిల సహాయంతో పెద్ద లారీల్లో మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. వర్షాలు పడడంతో వారి దృష్టి చవ్వాకులపేట ఇసుక ర్యాంపుపై పడింది. వెంటనే మండలంలో చిట్టివలస గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని సహాయంతో రాత్రి సమయంలో చవ్వాకులపేటలో ఉన్న ఇసుక ర్యాంపులో రాత్రి సమయంలో జెసిబి సహాయంతో రోజుకు సుమారు 50 ట్రాక్టర్లతో కొన్ని లారీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని పరిసర ప్రాంత ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరిని ఆముదాలవలస పోలీసులు పిలిచి విచారించి విడిచిపెట్టారని భోగట్టా. మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వీరిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ఈ అక్రమ ఇసుక దందాపై దృష్టి పెట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం : ఏపీఎం

ఆముదాలవలస, జూలై 8 ప్రభాతవార్త



గ్రామాల్లో నివశిస్తున్న కుటుంబాలు ఐకమత్యంతో తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే గ్రామీణ ప్రజల ఆరోగ్యం సక్రమంగా ఉంటుందని వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. బుధవారం స్థానిక కొర్లకోట గ్రామంలో శానిటేషన్ స్పెషల్ ఆఫీసర్‌గా వచ్చి వీధివీధిన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్యం నిర్వహణ తదితర ఆరోగ్యకరమైన విషయాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాగర్, మహిళా పోలీస్ పి.భవాని, గ్రామ సర్వేయర్ హేమలత, వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ, హెల్త్ డిపార్ట్‌మెంట్ నుంచి భగవాన్ దాస్,కుమారి, ఆశావర్కర్ గోవిందమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పశుగ్రాసాలు వలనే పాల దిగుబడి పెరుగుతుంది

### పశువైద్య సహాయ సంచాలకులు లోకనాధం

కోటబొమ్మాళి, జూలై 10 ప్రభాతవార్త




నాణ్యమైన పశుగ్రాసాలు పండించి శాస్త్రీయ పద్ధతులలో పశువులకు మేపినట్లయితే అధిక పాల ఉత్పత్తి పెరుగుతుందని కోటబొమ్మాళి పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.లోకనాధం అన్నారు. బుధవారం పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మండలంలో గల చౌదరి కొత్తూరు, పొన్నాడపేట గ్రామాల్లో పశువైద్య అధికారి డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్‌తో కలిసిపాడి రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. శాస్త్రీయ పద్ధతులలో పశువులకు పశుగ్రాసాలు పండించి మేపినట్లయితే పశువులకు సులభంగా జీర్ణం అవుతుందని, కాల్షియం, భాస్వరం వంటి ఖనిజ లవణాలు వంటి విటమిన్లు మెండుగా ఉంటాయని అలాగే మాంసకృత్తులు, పిండి పదార్ధాలు, కొవ్వు పదార్ధాలు అధికంగా లభ్యం అవుతాయని ఆయన తెలిపారు. అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలు సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కూటికుప్పల ముకుందరావు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

పాతపట్నం, జూలై 10 ప్రభాతవార్త



పాతపట్నం మండలం శోభ పంచాయతీ పరిధిలో గల కరడాసింగిగూడ గ్రామంలో ఆదివాసీ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు కొత్తూరు వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడమైంది. ఈ శిక్షణ కార్యక్రమం వెలుగు అసోసియేషన్ సిబ్బంది ఏరియా కోఆర్డినేటర్ ఎ.నాగరాజు, రిసోర్సు సభ్యులు ఏ.చిరంజీవి, శ్రీను, సీసీగా జి.జగన్, మొబలైజర్ ఎస్.కామేశ్వరరావు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం అందరం చేస్తే మన నేల ఆరోగ్యంగా ఉంటుంది. నీటి సంరక్షణ, జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, నీటి, వాయు కాలుష్యం తగ్గించడం తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థలను పునరుత్పత్తి చేయడం మొదలైన ప్రక్రియల ద్వారా మన భవిష్యత్తు తరాలకు ప్రయోజనాలను కాపాడుతుంది. ప్రకృతి వ్యవసాయంతో ఖర్చు తక్కువ, ఫలితం ఎక్కువ, ఆరోగ్యకరమైన పంటలు అందరికీ అందుబాటులోకి తెచ్చిన వారమవుతామని, రసాయనిక ఎరువులు క్రమేపీ తగ్గించి ఘన జీవామృతం, ద్రవాజీవామృతం తయారు చేయడం, వాటిని తయారు చేయడం విధానం, వాడే విధానం ప్రాక్టికల్‌గా తయారుచేసి చూపించడం జరిగింది. క్రిమికీటకాలు రక్షణ, గట్లుపై రక్షణ పంటలైన బంతి, కంది కూరగాయలు వేయడం, పక్షి స్థావరాలు గూర్చి వివరించారు. ఈ శిక్షణకు కారడాసింగిగూడ, రెంగూడ, గులిమిసింగిగూడ, బెన్నాడ్‌గూడ, బర్జగూడ, లక్ష్మిగూడ మరియు కొమ్మలగూడ గ్రామాల నుంచి 40 మంది మహిళా, పురుష రైతులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓలు



కొత్తూరు, జూలై 10 ప్రభాతవార్త

కొత్తూరు మండలం గులివిందలపేటకు చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠవాలను మండల విద్యాశాఖాధికారులు సిహెచ్ గోవింద మరియు ఎస్.శ్రీనివాసరావులు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు విద్యార్థుల డిక్టేషన్ పుస్తకాలు స్లోలెర్నర్స్‌ను పరిశీలించారు. వీటితో పాటు మధ్యాహ్న భోజన అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల బోధన పట్ల పలు రకాల సలహాలు, సూచనలు అందించారు. ప్రతి ఏటా 5వ తరగతి ఉత్తీర్ణత చెందిన విద్యార్థులను దగ్గరలో ఉన్న ఇరపాడు మండల ప్రాథమికోన్నత పాఠశాలలో చేరేలా విద్యార్థుల తల్లిదండ్రులకు అవసరమైన కౌన్సిలింగ్ ఇప్పించాలని పాఠశాల ప్రాధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సంయుక్తంగా ఆదేశించారు.

శ్రీకాకుళం వార్త

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వీరఘట్టం, జూలై 10 ప్రభాతవార్త



కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎన్.సింహాచలం మద్దతు పలికి కార్మికుల పక్షాన నిరసన తెలిపారు. అనంతరం డిటి కుమారస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాణిజ్యపన్నుల శాఖ ఆధ్వర్యంలో జిఎస్‌టి ఫెసిలిటేషన్ డ్రైవ్

శ్రీకాకుళం, జూలై 8 ప్రభాతవార్త



వాణిజ్యపన్నుల శాఖ శ్రీకాకుళం సర్కిల్‌లో అసిస్టెంట్ కమిషనర్ జి.వాణి మోహన్ వివిధ వర్తక సంఘాలు, అకౌంటెంట్ సభ్యులతో బుధవారం సమావేశమై వారికి జిఎస్‌టి ఫెసిలిటేషన్ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం గురించి వివరించారు. చిన్న వ్యాపారులకు సహాయ సహకారాలు అందించడం, ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా రిజిస్ట్రేషన్ పరిధి దాటి వ్యాపారం చేయువారికి అవగాహన కల్పించారు. కాంపోజిషన్ టాక్స్ పరిధిలో ఉన్న వారు నార్మల్ టాక్స్ పరిధికి ఎందుకు మారవలెను వివరించారు. వ్యాపారం చేయుచు రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసుకున్న వ్యాపారాలను బయటకు వెలికి తీయడం, వర్తకుల యొక్క ఈతిబాధలను తెలుసుకోవడం, వాటిపై అవగాహన కల్పించడం తదితర విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ డి.ప్రతిభాదేవి, జిఎస్‌టి ఆఫీసర్స్ జి.హైమావతి, బివిటి రమణారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వివిధ వర్తక సంఘం నాయకులైన బంగారు వర్తకులు సాంబమూర్తి, హోటల్స్‌కు సంబంధించి మెట్ట నాగరాజు, శ్రీను, ఆనంద్, బట్టల వ్యాపారం సంఘం తరపున సతీష్, చంద్రశేఖర్, కిరాణా తరపున హరిగోపాల్, శేఖర్, బేకరీ తరపున సతీష్, డ్రగ్స్ అండ్ మెడిసిన్ జగన్, ఆడిటర్స్ తరపున శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఎఫ్ ఫోన్ ఇతర ఉత్పత్తులు విడుదల చేసిన నథింగ్

గార, జూలై 10 ప్రభాతవార్త

లండన్‌కు చెందిన టెక్నాలజీ కంపెనీ నథింగ్ యొక్క ఉప బ్రాండ్ సీఎంఎఫ్ మూడు కొత్త ఉత్పత్తులు సీఎంఎఫ్ ఫోన్ 1, సీఎంఎఫ్ వాచ్‌ప్రో 2 మరియు సిఎంఎఫ్ బడ్స్ ప్రో 2లను బుధవారం ప్రకటించింది. సీఎంఎఫ్ ఫోన్ 1 భారతదేశపు మొదటి మీడియా టెక్ డైమెన్సిటీ 7300 5జీ ప్రాసెసర్‌తో వేగవంతమైన నమ్మకమైన మరియు సమర్ధవంతమైన శక్తి కోసం శ్రేణిలో గొప్ప సామర్థ్యాన్ని అందిస్తోంది. సిఎంఎఫ్ వాచ్ ప్రో 2 మార్చదగిన బీజెల్ డిజైన్‌తో విలక్షణమైన స్టైలిష్ స్మార్ట్ వాచ్ 1.32 ఇంచ్ ఆయో ఎల్ఈడీతో వస్తుంది. సిఎంఎఫ్ బడ్స్ ప్రో 2 డ్యూయెల్ డ్రైవర్స్ ఎల్ డాక్ టెక్నాలజీ, హురేస్ ఆడియో వైర్‌లెస్ ధృవీకరణ, 50 డిబి స్మార్ట్ ఎఎన్‌సీ, కస్టమైజబుల్ స్మార్ట్ డయల్‌తో మెరుగైన ఆడియో అనుభవం కోసం డిజైన్ చేయబడింది.

## జ్యోతిష్యశాస్త్రసాన్ని నేటి తరాలకు తెలియజెప్పాలి

శ్రీకాకుళం, జూలై 10 ప్రభాతవార్త




భారతీయ సంస్కృతిలో భాగమైన జ్యోతిష్య శాస్త్రాన్ని నేటి తరాలకు అందజేయాలని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని అరసవిల్లిలోని ఇంద్రపుష్కరిణి ఆవరనలో వైజయంతి ఉత్సవ వేదిక వద్ద శ్రీసుమిత్ర కళా సమితి ఆధ్వర్యంలో అవధాన సరస్వతి డాక్టర్ బులుసు అపర్ణతో ద్విశతావధాన కళా విలాసం అపర్ణ ప్రతిభా కిరణ ద్యోతకం కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సూర శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయనను దుశ్శాలువతో వేద పండితులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ శతావధానం అంటే వంద అంశాలపై ఏకాగ్రతను నిలపడం అని అటువంటి ద్విశతావధానం అంటే 200 అంశాలపై ఏకాగ్రత నిలపడమని ఇది చాలా కష్టంతో కూడుకున్నదని ఈ కార్యక్రమం ఐదు రోజులు పాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసిన శ్రీ సుమిత్రా కళా సమితి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. 216 మంది కవి పండిత ప్రకాండులతో కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పేరి రవికుమార్, ప్రముఖ సాహితీవేత్త పంతులు తపస్వి, ప్రముఖ సాహితివేత్త దండిబొట్ల దత్తాత్రేయశర్మ, అచ్చ తెలుగు శతావధాని బ్రహ్మశ్రీ పాలపర్తి శ్యామలనంద ప్రసాద్ పాల్గొన్నారు. వీరితో పాటు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఆలయ ఈఓ ఎస్.చంద్రశేఖర్, మాజీ రిజిస్ట్రార్ గుంట తులసీరావు, జీవి స్వామినాయుడు, కొంక్యాన మురళీధర్, డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, నృత్య దర్శకురాలు నీరజా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైపుణ్యం అవసరం

ఇచ్ఛాపురం, జూలై 10 ప్రభాతవార్త




విద్యార్థులకు నైపుణ్యం అవసరమని సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు అన్నారు. స్థానిక జ్ఞానభారతి సిబిఎస్ఈ సీనియర్ సెకండరీ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో డైరీ అవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ హైబ్రీడ్ లెర్నింగ్ సెంటర్ ఏర్పాటుతో జ్ఞానభారతి మరో మైలురాయి దాటుతుందని విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరమని అన్నారు. అనంతరం సీఐ మరియు టౌన్ ఎస్సై సత్యన్నారాయణలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ట్రాన్స్‌ఫోర్ట్ మేనేజర్ అలీంఖాన్, పీఈటీలు కైలాష్ పండా, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న బహిరంగ వేలంపాట

కోటబొమ్మాళి, జూలై 10 ప్రభాతవార్త

శ్రీకొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు ఈ ఏడాది జూలై 15 నుంచి 2026 జూలై 14వ తేదీ వరకు రెండు సంవత్సరాలు పాటు భక్తులకు అమ్మవారి ఫోటోలు, రక్షలు, త్రాళ్ల విక్రయించుటకు బహిరంగ వేలం పాట అలాగే అదే రోజు 11 గంటలకు అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు, జాకెట్ ముక్కలు, కొబ్బరి చెక్కలు ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 2026 ఆగస్టు 31 వరకు వసూళ్లు చేసుకునేందు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆసక్తిగల భక్తులు పాల్గొనాలని ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపెద్దలు సమక్షంలో ఈ బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు.

11-7pg10.qxd:11-7pg10.qxd 1/1/02 5:54 AM Page 1



## మంధాన, బుమ్రాలకు
# ఐసిసి అవార్డులు

**ఢిల్లీ:** టీమిండియా మహిళా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, భారత్ పురుషుల జట్టు స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రమాలకుఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అవార్డులు లభించాయి. ప్లేయర్ ఆఫ్ దిమంత్ పురస్కారాలను ఈఇద్దరూ దక్కించు




కున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన మహి ళల వన్డే సిరీస్‌లో 343 పరుగులు చేయడం మంధానకు కలిసొచ్చింది. ఇందులో 2సెంచరీలు ఉన్నాయి. దీంతో ప్లేయర్‌ఆఫ్ ది మంత్ పురష్కారాన్ని ప్రకటించింది. ఇక టీ20 వరల్డ్ కప్‌లో విశేషంగా రాణించిన బుమ్రమా 15 వికెట్లతో టాప్‌లో నిలిచాడు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ, ఆఫ్గనిస్థాన్ ప్లేయర్ రెహమానుల్లా గుర్బాజ్ నుండి పోటీ ఎదురైనా బుమ్రాను ఈ అవార్డు వరించింది.

# రచిన్‌కు బంపరాఫర్
### కివీస్ బోర్డు సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చోటు

**ఢిల్లీ:** న్యూజిలాండ్ యంగ్ క్రికెటర్ రచిన్ రవీంద్రకు బంపర్ ఆఫర్ దక్కింది. కివీస్ బోర్డు సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్టులో తొలిసారి అతడు చోటు దక్కించుకున్నాడు. గత ఏడాది కాలంగా న్యూజిలాండ్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న రచిన్‌కు బోర్డు ఈ మేరకు సముచిత స్థానం కల్పించింది. 2024-25 ఏడాదికి గాను సెంట్రల్ కాంట్రాక్ట్ ప్రతిపాదిత జాబితాలోని 20 మంది ఆటగాళ్లలో 24 ఏళ్ల రచిన్‌కు చోటు ఇచ్చింది. భారత్‌లోని బెంగుళూరు



మూలాలు ఉన్న రచిన రవీంద్ర స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్. గత ఏడాది కివీస్ తరపున అతడు 578 పరుగులు సాధించాడు. వన్డే వరల్డ్ కప్-2023లో అద్భుత ఆట తీరుతో ఐసీసీ ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఈ ఏడాది మార్చిలో ప్రతిష్టాత్మక సర్ రిచర్డ్ హాడ్లీ మెడల్ అందుకున్నాడు. తద్వారా ఈ మెడల్‌ను గెలిచిన అత్యంత పిన్న వయస్కుడిగా చరిత్రకెక్కాడు. మూడు ఫార్మాట్లలోనూ నిలకడగా ఆడుతూ తాజాగా సెంట్రల్ కాంట్రాక్టు దక్కించుకున్నాడు.




# విశ్వక్రీడలకు కౌంట్‌డౌన్
### కోవిడ్ తర్వాత ఇదే తొలిసారి
### 32 క్రీడలు, 184 దేశాలు, 10,500 అథ్లెట్లు
### 26 నుండి అగస్టు 11తో ముగింపు
### ప్రపంచాన్ని చుట్టేస్తున్న క్రీడా మేనియా
### పారిస్ ఒలింపిక్స్‌కు ఎదురు చూపులు

**ఢిల్లీ:** పారిస్‌లో జరగనున్న విశ్వ క్రీడలకు కౌండౌన్ ప్రారంభమైంది. ఒలిపింక్స్ సమీపిస్తున్న కొద్దీ ప్రపంచం మొత్తాన్ని క్రీడా మేనియా చుట్టేస్తోంది. కోవిడ్ తర్వాత తొలిసారిగా పారిస్ ఒలింపిక్స్ జరుగుతుండటంతో వీటికి ప్రాధాన్యతన ఏర్పడింది. కరోనా మహమ్మారి కారణంగా 2020లో టోక్యో ఒలింపిక్స్‌ను ప్రేక్షకులు లేకుండా నిర్వహించారు. అయితే ఈసారి లక్షలాది మంది క్రీడాభిమానుల మధ్య ఈ విశ్వ క్రీడలను నిర్వహిస్తున్నారు. మరో రెండు వారాల్లో మొదలు కానున్న ఒలింపిక్స్ కోసం ప్రపంచ దేశాలు ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయి. పసిడి పతకాల వేటకై సమర్థులైన అథ్లెట్లను బరిలోకి వదులు తున్నాయి. దీనికి తగినట్లుగా పోడియంపై తమ దేశాల క్రీడాకారులను చూసేందుకు ఆయా దేశాల క్రీడాభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పారిస్ ఒలింపిక్స్-2024 ఈ నెల 26 శుక్రవారం నాడు ఆరంభ వేడుకలతో ఘనంగా ప్రారంభమై, అగస్టు 11వ తేదీతో ముగియనున్నాయి. అయితే అంతకు రెండు రోజుల ముందే అంటే జూలై 24వ తేదీ నుండి సాకర్, రగ్బీ సెవెన్స్, ఆర్చరీ, హ్యాండ్ బాల్ పోటీలు మొదలుకానున్నాయి. ఈ ప్రారంభ వేడుకలు పారిస్‌లోని డి అస్టర్‌లిట్జ్, పాంట్ డి ఐనాలోన జరుగుతాయి. అయితే ఈసారి ఒలింపిక్స్ చరిత్రలో మొదటిసారిగా ప్రారంభ వేడుకలు స్టేడియంలో నిర్వహించకపోవడం విశేషం. ఈ విశ్వ వ్యాప్త పోటీలకు 32 క్రీడలకు సంబంధించి 45 విభాగాల్లో 329 ఈ వెంట్లను నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 184 దేశాల నుండి 10,000 మంది అథ్లెట్లు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. ఈ 184 దేశాల నుండే కాకుండా రష్యా, వెలారస్ నుండి 45 మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు. ఈ రెండు దేశాలను అంతర్జాయతీ ఒలిపింక్ కమిటీ సస్పెండ్ చేయడంతో వారు తటస్థ అథ్లెట్లుగా పోటీ పడతారు. ఈ ఒలింపిక్స్‌లో మొత్తం 329 బంగారు పతకాల కోసం అథ్లెట్లు తమ శక్తి, యుక్తులను ధారపోస్తున్నారు. ఈ క్రీలకు అత్యధికంగా అమెరికా ఈ ఒలింపిక్స్‌కు 588 మంది అథ్లెట్లను పంపుతోంది. భారత్ 15 విభాగాల్లో పాల్గొంటుండగా, దేశం నుండి దాదాపు 100 మంది అథ్లెట్లు పతకాల కోసం ప్రపంచ దేశాల అథ్లెట్లతో తలపడనున్నారు. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పారిస్ ఒలింపిక్స్ కోసం 28 మంది సభ్యులతో కూడిన భారతీయ ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందాన్ని ఇప్పటికే ఎంపిక చేసింది. భారత్ బృందానికి జూవెలిన్ త్రోయర్, టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా నాయకత్వం వహించనున్నాడు. ఇక ఈసారి ఒలింపిక్స్‌లో బ్రేక్ డ్యాన్స్‌ను మొదటిసారిగా ప్రవేశపెట్టడం విశేషం. స్కేట్‌బోర్డింగ్, స్పోర్ట్ క్లైంబింగ్, సర్ఫింగ్ రెండోసారి కూడా ఒలింపిక్స్‌లో భాగమయ్యాయి. పారిస్ ఒలింపిక్స్‌కు మొత్తం 35 వేదికలను ఉపయోగించనున్నారు. ఇవన్నీ చాలా వరకూ పారిస్ పరిసరాల్లోనే ఉన్నాయి.

# జింబాబ్వేపై టీమిండియా విజయం
### 23 పరుగుల తేడాతో అతిథ్య దేశం ఓటమి
### టి 20లో 2-1తో ముందంజలో భారత్

**ఢిల్లీ:** స్వంత గడ్డ మీద టీమిండియా చేతిలో జింబాబ్వేకు రెండో ఘోర పరాభం ఎదురైంది. జింబాబ్వే పర్యటనలో ఉన్న టీమిండియా ఈ సిరీస్‌లో 2-1తో ముందంజలో ఉంది. టీ 20 మూడో మ్యాచ్‌లో పర్యాటక జట్టును నిర్ణీత 20 ఓవర్లలో 23 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 183 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జింబాబ్వే 9 వికెట్ల నష్టానికి 159 పరుగుల వద్దే బ్రేక్ పడింది. ఈ భారీ ఛేదనలో జింబాబ్వేకు రెండో ఓవర్లలోనే షాక్ తగిలింది. అవేశ్ ఖాన్ వేసిన అ ఓవర్లో



ఓపెనర్ వెస్లీ మద్వెరె ఒక పరుగుకే అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చాడు. మరువని 13 పరుగులతో ఉండగా, ఖలీల్ అహమద్ 3వ ఓవర్లో పెవిలియన్‌కు పంపాడు. ప్రమాదకర బ్రియాన్ బెన్నెట్ 4 పరుగులు చేసేటప్పటికే అవేశ్ ఖాన్ ఔట్ చేయగా, కెప్టెన్ సికిందర్ రజా 15 పరుగులతో మరోసారి విఫలమయ్యాడు. జోనాథన్ క్యాంప్‌బెల్ కూడా ఒక పరుగతో విఫలం చెందాడు. ఈ రెండు వికెట్లూ సుందర్ ఖాతాలోకే వెళ్లాయి. భారత్ బౌలర్ల ధాటికి జింబాబ్వే 7 ఓవర్లలకే 5 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. 39 పరుగులకే 5 వికెట్లు నష్టపోయిన జింబాబ్వేను మైయర్స్, క్లైవ్ అదుకున్నారు. ఈ ఇద్దరూ భారత్ బౌలర్లను సమర్థవంతంగా అడ్డుకున్నారు. వేగంగా అడక పోయినా వికెట్లను కాపాడుకున్నారు. ఐదో వికెట్‌కు 77 పరుగులు జోడించి ఈ జోడీని ఎట్టకేలకు సుందర్ విడదీశాడు. దీంతో డియోన్ మైయర్స్ 49 బంతుల్లో 65 పరుగులు, 7 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గాను, క్లైవ్ మదండె 26 బంతుల్లో 37 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లు చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఇక జింబాబ్వేతో జరుగుతున్న మూడో టీ 20 టోర్నీలో భారత్ భారీ స్కోరు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ వీవిహారం చేయగా, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అర్థ సెంచరీతో పర్యాటక జట్టు ముందు టీమిండియా భారీ స్కోరు చేసింది. హరారే వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకునన గిల్ సేన తుది జట్టులో నాలుగు మార్పులతో బరిలోకి దిగింది. వరల్డ్ కప్ గెలిచిన జట్టులో ఉన్న జైస్వాల్, శాంసన్, దూబె జింబాబ్వేతో తలపడే టీమిండియా జట్టులో తాజాగా జాయిన్ అయ్యారు. ఫేస్ బౌలర్లల ముకేశ్‌కు రెస్ట్ ఇచ్చిన టీమ్ మేనేజ్‌మెంట్ ఖలీల్ అహ్మద్‌ను ఫైనల్ లెవన్‌కు తీసుకుంది. ధ్రువ్ జూరెల్ స్థానంలో శాంసన్‌కు వికెట్ కీపింగ్ బాధ్యతలను అప్పగించింది. గిల్‌తో ఓపెనరల్‌గా వచ్చిన జైస్వాల్ తొలి ఓవర్లోనే రెండు ఫోర్లు, సిక్సర్‌తో తన ఉద్దేశాన్ని చాటాడు. రెండో ఓవర్లో గిల్ సైతం 4, 6, 4 తో భారత్ స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. ఈ ఇద్దరూ దూకుడుగా అడటంతో 8 ఓవర్లు ముగిసే సరికి భారత్ వికెట్ నష్టపోకుండా 67 పరుగులు చేసింది. తొమ్మిదో ఓవర్లో రజా వేసిన బంతిని స్వీప్ చేయబోయిన జైస్వాల్, బెన్నెట్‌కుక్యాచ్ ఇచ్చివెనుదిరగడంతో భారత్ తొలి వికెట్ కోల్పోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన అభిషేక్ ఈ మ్యాచ్‌లో తేలిపోయాడు. కానీ రుతురాజ్ అండతో గిల్ రెచ్చిపోయాడు. శుభ్‌మన్ గిల్ 49 బంతుల్లో 66 పరుగులు, 7 ఫోర్లు, 3 సిక్సులు, రుతురాజ్ గైక్వాడ్ 28 బతుల్లో 49 పరుగులు, 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో రాణించారు. యశస్వీ జైస్వాల్ 27 బంతుల్లో 36 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స‌లతో అకట్టుకున్నాడు. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన అభిషేక్ శర్మ ఈ మ్యాచ్‌లో 10 పరుగులతో సరిపెట్టాడు. సంజు శాంసన్ 7 బంతుల్లో 12 పరుగులు, రింకూ సింగ్ ఒక పరుగుతో నాటౌట్‌గా నిలిచారు. దీంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది.

# పాక్ క్రికెట్ బోర్డు ప్రక్షాళన
### చీఫ్ సెలక్టర్, సెలక్టర్, కెప్టెన్‌పై వేటు

**ఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్-2024, షెడ్యూల్ 9 టోర్నీలో ఘోరంగా వైఫ ల్యం చెందడంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీవ్రంగా పరిగణిస్తోంది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ప్రక్షాళన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా తొలుత చీఫ్ సెలక్టర్ వహాబ్ రియాజ్‌పై వేటు వేసింది. అదే విధంగా సెలక్టర్ పదవి నుండి కూడా అబ్దుల్ రజాక్‌ను తప్పించింది. ఇక పాక్ క్రికెట్ జట్టు కెప్టెన్ బాబర్ అజంను కూడా సారథ్య బాధ్యతల నుండి తప్పిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో పాక్ టీం హెడ్ కోచ్ గ్యారీ కిర్‌స్టన్ నిర్ణయానికే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది. అయితే సెలక్షన్ కమిటీ విషయంలో మాత్రం ఈ మేరకు తామే నిర్ణయం తీసుకున్నట్లు చెబుతోంది.వహాబ్ రియాజ్, అబ్దుల్ రజాక్‌లను తప్పించాలని పాక్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఆదేశించడం విశేషం. వీరిద్దరినీ మినహాయిస్తే సెలక్షన్ కమిటీలో ఇంకో ఐదుగురు మిగులుతారు. హెడ్ కోచ్, కెప్టెన్ (సంబంధిత ఫార్మాట్), మహ్మద్ యాసఫ్, అసద్ షఫిక్, బిలాల్ అఫ్జల్, డేటా అనలిస్టు ఉంటారు. ఇక రియాస్, రజాక్ స్థానాలను ఇప్పట్లో భర్తీ చేసేందుకు పాక్ క్రికెట్ బోర్డు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రజాక్‌కు డబుల్ షాకి చ్చింది. మహిళా సెలక్షన్ కమిటీ విధుల నుండి కూడా అతడిని తప్పించింది. ఇక పరిమిత ఓవర్ల క్రికెట్ ప్రక్షాళనలో భాగంగా వన్డే, టీ 20 జట్ల కెప్టెన్‌గా వ్యవహరించిన బాబర్ అజంపై వేటు వేసేందుకు సిద్ధమవుతోంది. సారధి అతడిని తప్పించేందుకు బోర్డు మొగ్గు చూపుతోంది. వన్డే వరల్డ్ కప్-2023లో పాకిస్థాన్ కనీసం సెమీస్‌కు కూడా చేకుండా నిష్క్రమించిన నేపథ్యంలో బాబర్ అజం మూడు ఫార్మాట్ల కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పాడు. ఈ క్రమంలో టెస్టు పగ్గాలను షాన్ మసూద్‌కు, టీ 20కి షాహిన్ అఫ్రిదిని నియమించింది. అయితే షాహిన్ కెప్టెన్‌గా విఫలం కావడంతో టీ 20 ప్రపంచ కప్-2024 ఆంభానికి ముందే బాబర్ అజంకు మళ్లీ కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది.

# రూ.7 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

## వాణిజ్యం

**ముంబై, జూలై 10:** వరుస లాభాలతో దూసుకెళుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఏ రోజుకారోజు సరికొత్త గరిష్టాలు నెలకొల్పుతున్న సూచీలకు గట్టి షాక్ తగిలింది. బుధవారం ఉదయం కూడా ఎప్పటిలానే రికార్డు స్థాయిల వద్ద ఆరంభమైన సూచీలు, ఒక్కసారిగా యూటర్న్ తీసుకునానయి. సెన్సెక్స్ ఓ దశలో 900 పాయింట్లు మేర నష్టపోయింది. నిఫ్టీ కూడా దాదాపు 300 పాయింట్లు నష్టాన్ని చవిచూసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం. ముఖ్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు సూచీల పతనాన్ని శాసించాయి. సెన్సెక్స్ ఉదయం 80,481.36 పాయింట్ల రికార్డు గరిష్టాల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. దీంతో ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్లు హారించుకుపోయింది. ఇంట్రాడేలో 915.88 పాయింట్ల నష్టంతో 79,435.76 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. తర్వాత కోలుకుంది. చివరికి 426.87 పాయింట్లు నష్టపోయి 79,924.77పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 116.20 పాయింట్లు నష్టపోయి 24,317 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.56గా ఉంది. మహీంద్రాఅండ్ మహీంద్రా అత్యధికంగా 6.69 శాతం మేర నష్టపోయింది. ఎక్స్‌యువి 700 వేరియంట్‌పై రూ.2 లక్షల వరకు డిస్కౌంట్ ప్రకటించడం ఇందుకుకారణం. టాటా మోటార్స్ షేర్లపైనా ప్రతికూల ప్రభావం పడింది. సెన్సెక్స్ 30లోమహీంద్రాతో పాటు టాటా స్టీల్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టపోయాయి. ఏసియన్ పెయింట్స్,పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 84.83డాలర్లు, బంగారం ఔన్సు ధర 2379 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.



## షెల్‌తో జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్స్ జత

**ముంబై, జూలై 10:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో దానికి అనుగుణంగా చార్జింగ్ సదుపాయాలను అందించడంపై కంపెనీలు ప్రముఖంగా దృష్టిసారించాయి. ఇప్పుడు ఇదే బాటలో జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్స్ ఇండియా విభాగం దేశవ్యాప్తంగా ఈవీల కోసం పబ్లిక్ చార్జింగ్ మౌలిక సదుపాయాలను మెరుగు పరచడానికి షెల్ ఇండియాతో జత కట్టింది. ఈ విషయాన్ని అధికారులు బుధవారం తెలిపారు. రెండు సంస్థల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం, జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్స్ ఇండియా కస్టమర్లు తమ వాహనాలను ఛార్జింగ్ చేసుకోవడానికి ఇకపై షెల్ కంపెనీకి చెందిన ఛార్జింగ్ స్టేషన్ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకోవచ్చు. షెల్ ఇండియా భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో 50కెడబ్ల్యూ, 60కెడబ్ల్యూ సిడి ఫాస్ట్ ఛార్జర్‌లను అందిస్తుంది. ఒప్పందం ప్రకారం, ఈ సదుపాయాలను జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ వినియోగదారులు వాడుకోవచ్చు. జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా ఒక ప్రకటనలో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఈవీ స్వీకరణను వేగవంతం చేయడంలో ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుంది. మౌలిక సదుపాయాల విస్తరణ ఈవీ




ఫాస్ట్ ఛార్జింగ్‌ను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తెస్తుంది. ఈవీ కస్టమర్‌లు అవాంతరాలు లేని సుదూర ప్రయాణాలను ప్లాన్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. షెల్ ఇండియా మార్కెట్స్ డైరెక్టర్ సంజయ్ వర్కీ మాట్లాడుతూ, దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృతం చేయడమే ఈ భాగస్వామ్య లక్ష్యం అని తెలిపారు.

## అసౌకర్యంగా ఉండేందుకు లగ్జరీ కార్లు కొనరు: సుప్రీం

**న్యూఢిల్లీ, జూలై 10:** వినియోగదారులు తమ అసౌకర్యం కోసం విలాసవంతమైన కార్లను కొనుగోలు చేయరని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ ఉత్పత్తుల్లో తలెత్తిన సమస్యల పరిష్కారంపై దాఖలైన పిటిషన్‌ను కోర్టు సమర్థించింది. జస్టిస్ బేలా ఎమ్ త్రివేది, జస్టిస్ పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం రెండు వేర్వేరు కేసుల అప్పీళ్లను పరిష్కరించింది. సంస్థ డైరెక్టర్ల కోసం కొనుగోలు చేసిన బెంజ్ కార్ల విషయంలో సమస్యలను ఎదుర్కొన్న రెండు కంపెనీలు వేర్వేరుగా జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను (ఎన్‌సిడిఆర్‌సి)ను ఆశ్రయించాయి. మొదటి కేసులో కంట్రోల్స్ అండ్ స్విచ్ గేర్ కంపెనీ లిమిటెడ్ దాని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల కోసం రెండు మెర్సిడెస్ కార్లను కొనుగోలు చేసింది. బెంజ్ అనేకసార్లు మరమ్మతులు చేసినప్పటికీ కార్లలోని హీటింగ్ సమస్యను తగ్గించలేకపోయింది. దాంతో కంపెనీ ఎన్‌సిడిఆర్‌సిని సంప్రదించింది. వినియోగదారులకు అనుకూలంగా తీర్పు రావడంతో దాన్ని సవాలు చేస్తూ బెంజ్ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కారును వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించినట్లు కోర్టులో వాదించింది. కానీ అందుకు సరైన ఆధారాలు సమర్పించలేకపోయింది. దాంతో పూర్తి వివరాలు పరిశీలించిన కోర్టు ఎన్‌సిడిఆర్‌సి తీర్పును సమర్థించింది. కస్టమర్ మెర్సిడెస్ కారుకు బదులుగా వేరే కొత్త కారు ఇవ్వాలని లేదా బెంజ్ కారు కొనుగోలుకు అయిన రూ.1.15 కోట్లలో సగం తిరిగి చెల్లించాలని ఆదేశించింది. రెండో కేసులో సిజి పవర్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ తన మేనేజింగ్ డైరెక్టర్ కోసం మెర్సిడెస్ ఈ-క్లాస్ కారును 2006లో కొనుగోలు చేసింది. ప్రమాదవశాత్తు ఈ కారు వేరే వాహనంతో ఢీకొట్టింది. అయితే సరైన రీతిలో ఎయిర్‌బ్యాగ్‌లు అమర్చకపోవడం వల్ల డైరెక్టర్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయంపై బెంజ్ కంపెనీను సంప్రదిస్తే డ్రైవర్ స్థానంలో ఉన్న వారికి సీట్ బెల్ట్ ఉండడంతో ప్రమాద తీవ్రత అంతగా ఉండదని చెప్పింది. ఈ ప్రమాదంలో ఎయిర్‌బ్యాగ్‌ని అమర్చడం అవసరం లేదని బెంజ్ వాదించింది. ఎయిర్‌బ్యాగ్‌లను అమర్చకపోవడం వల్ల సర్వీస్‌లో లోపం ఉన్నందుకు ఎన్‌సిడిఆర్‌సి రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలని బెంజ్‌ను ఆదేశించింది. దీన్ని సవాలు చేస్తూ మెర్సిడెస్ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. ఈ కేసులోనూ వినియోగదారుకు అనుకూలంగా ఎన్‌సిడిఆర్‌సి ఇచ్చిన తీర్పును కోర్టు సమర్థించింది. ఈ కేసులు విచారించిన ధర్మాసనం తీర్పు వెలువరిస్తూ 'ఏదైనా ఉత్పత్తులు కొనేప్పుడు వినియోగదారులు కంపెనీలు ప్రచురించిన బ్రోచర్లు చూసి ఆకర్షితులవుతారు. సంస్థలు వాటిపై ఉన్న ప్రతి సౌకర్యాలను వినియోగదారులకు అందించాల్సిందే. దానిపై నమ్మకంతోనే కంపెనీ వస్తువులను కొనుగోలు చేస్తారు అని స్పష్టం చేసింది.



## ఎస్‌యువిలపై టాటా, మహీంద్రా డిస్కౌంట్!

**న్యూఢిల్లీ, జూలై 10:** దేశీయ ఆటో మొబైల్ కంపెనీలు తమ ఎస్‌యువిల ధరలను తగ్గిస్తున్నాయి. ప్రముఖ కంపెనీలైన టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా ఇప్పటికే వివిధ మోడళ్లపై డిస్కౌంట్ ప్రకటించాయి. డిమాండ్‌ను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా తన ఎక్స్‌యువి 700ను తీసుకొచ్చి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఏ7 శ్రేణి వాహన ధరలను రూ.2 లక్షల వరకు తగ్గించింది. ఈ మోడల్ ధరలు ఇకపై రూ.19.49 లక్షల నుంచి ప్రారంభం కానున్నాయి. నాలుగు నెలల పాటు తగ్గించిన ధరలు అందుబాటులో ఉంటాయని మహీంద్రా వెల్లడించింది. మార్కెట్లో ఈ మోడల్ ఇప్పటికే విక్రయాల పరంగా 2 లక్షల మైలురాయిని అందుకుంది. మరో ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ కూడా తన ఫ్లాగ్‌షిప్ ఎంపిక చేసిన మోడళ్లపై రూ.70వేల వరకు తగ్గింపును అందిస్తోంది. దీంతో పాటు రూ.1.4 లక్షల విలువైన ప్రయోజనాలనూ అందిస్తోంది.




## బన్సల్ వైర్ లిస్టింగ్ భేష్


**ముంబై, జూలై 10:** దేశీయ స్టాక్ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చిన బన్సల్ వైర్ కంపెనీ ఐపిఒ 39.06శాతం ప్రీమియంతో ఒక్కో షేరు మార్కెట్లో రూ.356 రేటుకు ఎన్‌ఎస్‌ఇలో లిస్టింగ్ అయ్యాయి. దీంతో స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లలో సందడి నెలకొంది. ఇదే క్రమంలో కంపెనీ షేర్లు బిఎస్‌ఇలో ఒక్కోటి రూ.352.05 రేటుకు జాబితా అయ్యాయి. వాస్తవానికి ఐపిఒ ఇష్యూ సమయంలో కంపెనీ ఒక్కో షేరును రూ.256 గరిష్ఠ ధరకు విక్రయించిన విషయం విదితమే. అంటే లిస్టింగ్ సమయంలో ఒక్కో షేరుపై ఇన్వెస్టర్లు ఏకంగా రూ.100 చొప్పున లాభాన్ని ఆర్జించారు. అయితే మార్కెట్లు ప్రతికూలంగా ఉండడంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. ఎందుకంటే ప్రీమియం లిస్టింగ్ తర్వాత కొద్ది సేపటికే ధర పడిపోయింది. దీంతో ఎన్‌ఎస్‌ఇలో షేర్లు 4 శాతానికిపైగా క్షీణతకు గురై రూ.340.20కి చేరుకున్నాయి. అలాగే బిఎస్‌ఇలో బన్సల్ వైర్ షేర్లు 3.41శాతం క్షీణతతో రూ.340.05 వద్ద ట్రేడయ్యాయి. వాస్తవానికి రిటైల్ ఇన్వెస్టర్ల కోసం జూలై 3 నుంచి జూలై 5 వరకు తెరిచి ఉంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ ఏకంగా రూ.745 కోట్లను విజయవంతంగా సమీకరించింది. బన్సల్ వైర్ ఐపిఒ మొత్తం 62.76 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 14.37 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 54.21 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ కొనుగోలుదారుల విభాగం 153.86 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో లాట్ పరిమాణాన్ని కంపెనీ 58 షేర్లుగా నిర్ణయించింది. దీంతో రిటైల్ ఇన్వెస్టర్లు పెట్టుబడి పెట్టడానికి కనీసం రూ.14,848 వెచ్చించాల్సి వచ్చింది. బన్సల్ వైర్




ఇండస్ట్రీస్ 1985లో స్థాపించబడింది. కంపెనీ స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్ తయారీ వ్యాపారంలో ఉంది. కంపెనీ ప్రస్తుతం హై కార్బన్ స్టీల్ వైర్‌లో, లో కార్బన్ స్టీల్ వైర్, స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్ అనే మూడు ప్రధాన విభాగాల్లో పనిచేస్తోంది. కంపెనీ ప్రస్తుతం మొత్తంగా 3వేల కంటే ఎక్కువ వివిధ రకాల స్టీల్ వైర్ ఉత్పత్తులను తయారు చేస్తోంది.

## జియోకు బిఎస్‌ఎన్‌ఎల్ గట్టి పోటీ!

**ముంబై, జూలై 10:** ఇటీవల భారతీయ టెలికంరంగంలో దిగ్గజంగా కొనసాగుతున్న రిలయన్స్ జియో తన టారిఫ్ రేట్ల పెంపును ప్రకటించింది. దీని తర్వాత ఇతర సంస్థలైన ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు ఇదే దారిలో పెంపులు ప్రకటించిన విషయం విదితమే. దీంతో సెల్‌ఫోన్ వినియోగదారులపై భారం అధికమైంది. ఈ పెంపులకు నిరసనగా అనేక మంది వినియోగదారులు తమ ఆగ్రహాన్ని సోషల్ మీడియా వేదికగా బయట పెట్టారు. రేట్లను అకస్మాత్తుగా పెంచడంపై జియో యూజర్లు అసహనం వ్యక్తం చేశారు. దీంతో వారు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేసేందుకు జియోబైకాట్ అంటూ 40వేల మంది ట్విట్టర్లో పోస్టులు చేశారు. దీంతో బాయ్‌కాట్ జియో అనేక ట్యాగ్ ట్రెండ్ అయింది. ఈ క్రమంలో దేశంలోని మూడు అతిపెద్ద ప్రైవేట్ టెలికం కంపెనీలు తమ టారిఫ్ రేట్లను పెంచడంతో చాలా మంది ప్రభుత్వ యాజమాన్యంలోని బిఎస్‌ఎన్‌ఎల్‌కు పోర్ట్ అవ్వాలని చూస్తున్నారు. వాస్తవానికి బిఎస్‌ఎన్‌ఎల్ మార్కెట్లోని




ఇతర టెలికం కంపెనీల కంటే తక్కువధరలకే మెరుగైన రీఛార్జ్ ప్లాన్లను అందిస్తుందని వినియోగదారులు చెబుతున్నారు. ఈరేట్ల పెంపు క్రమంలో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ సంస్థలు ప్రస్తుతం తక్కువ ధర ప్లాన్లపై అందిస్తున్న అన్‌లిమిటెడ్ 5జి సదుపాయాన్ని వినియోగదారులకు దూరం చేశాయి. వినియోగదారులకు కొంత ఉపశమనం అందించేందుకు జియో కొత్త 5జి బూస్టర్ ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మరోపక్క ఇదేక్రమంలో నెటిజన్లు 'బిఎస్‌ఎన్‌ఎల్‌కి ఘర్ వాపస్' అనే హ్యాట్ ట్యాగ్ ట్రెండ్‌చేశారు. దీనిని ఉపయోగించి దాదాపు 45వేలపోస్టులు సామాజిక మాధ్యమంలో ట్రెండ్‌అయ్యాయి. చాలామంది మధ్యతర గతి భారతీయులు టెలికం కంపెనీలు పెంచిన టారిఫ్ భారాన్ని మోయలేమంటూ తిరిగి బిఎస్‌ఎన్‌ఎల్‌కి మారాలని సోషల్ మీడియాలో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.